ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ: ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు · సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 146, పేజీలు : 12 వెల : 6.50

బెలారస్ రాయబారంతో తప్పిన తిరుగుబాటు ముప్పు

బెంగాల్‌లో రెండు రైళ్లు ఢీ: పట్టాలు తప్పిన 12 వ్యాగన్లు

9లో

# సంక్షేమ హాస్టళ్లకు కొత్తరూపు

## ● సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ శాఖల 4472 హాస్టళ్ల అభివృద్ధి ● అన్ని హాస్టళ్లలో ఆధునిక సదుపాయాలు ● పిల్లలకు మంచి పౌష్టికాహారం, పుస్తకాలు ● పక్కా ప్రణాళికతో సంస్కరణలు: సిఎం జగన్



**విజయవాడ, జూన్25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలను నాడు,నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే ఈ పనుల్లో పురోగతిని ప్రభుత్వం సాధించింది. హస్టళ్లలన్నింటి లోను ఆధునిక సదుపాయాలను కల్పిస్తోంది. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు అన్ని మౌలిక సదుపాయాలను అందుకోవాలన్నది సిఎం జగన్ సంకల్పం. నాడు,నేడు కింద వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్ప మని అధికారులకు ఇచ్చిన ఆదేశాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అక్కడ విద్యా ర్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటివాతావరణం ఉండాలన్నారు.సంక్షేమ హస్టళ్ల విషయంలో అధి కార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు. ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికా రులు కలిగి ఉండాలన్నారు.నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు.

అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అంద జేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం,అవగాహన ఉండాలన్నారు.తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హస్టళ్లకు పంపిస్తున్నారన్నారు.వారి బాధ్యత మనదేనన్నారు.అక్కడ మంచి వాతావరణం, మంచి నీటి వసతి,టాయిలెట్స్, మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పని సరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలి. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబం ధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు తెలిపారు. దాదాపు 4వేలహాస్టళ్లకు స్వంతభవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు చేస్తామని సిఎం జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో నవరత్నాలను ప్రణాళికలో అమలు చేస్తామని ప్రకటించా మన్నారు.అన్నట్లుగానే నిబద్ధతతో ప్రజలకు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చా మన్నారు. ఎన్నికల ప్రణా ళికలోని ఒక్కమాట పొల్లుపోకుండా అన్ని వాగ్దా ≫2



ఆదివారం కైరోలో ప్రధాని మోడీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'ను ప్రదానం చేస్తున్న అధ్యక్షుడు ఎల్‌సిసి

## ప్రధాని మోడీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారం

2లో

'ఆర్డర్ ఆఫ్ ది నైల్'ను ప్రదానం చేసిన అధ్యక్షుడు ఎల్‌సిసి

# రాష్ట్రంలో పెరిగిన క్రైమ్ రేట్

## పేదల నడ్డి విరుస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వం

## ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారు: లోకేష్



ఆదివారం నాయుడుపేట బహిరంగసభలో మాట్లాడుతున్న లోకేష్

**నాయుడుపేట, జూన్ 25 ప్రభాతవార్త:** ఎన్నో హామీలిచ్చి ఒక్క అవకాశం ఇవ్వాలని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను గాలికొదిలేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాయుడుపేట మండలం మేనకూరు నుంచి యువగళం పాదయాత్రను ఆయన నిర్వహించారు. పాదయాత్రలో లోకేష్‌ను కలిసేందుకు ప్రజలు ఎగబడ్డారు. దారి పొడవునా ఘనస్వాగతం పలికారు. చిన్నారులను ముద్దాడుతూ, ప్రజలను షేక్ హ్యాండ్ ఇస్తూ, ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ లోకేష్ హుషారుగా పాదయాత్ర చేపట్టారు.

అనంతరం నాయుడుపేటలోని గాంధీ మందిరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రజలు జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చి బాధపడుతున్నారని అన్నారు. గత 137 రోజులుగా తాను యువగళం పేరుతో పాదయాత్ర చేస్తుంటే జగన్ కొత్త కొత్త పథకాలకు రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు. సురక్ష, మా నమ్మకం నువ్వే, జగనన్నకు చెబుదామంటూ జనాల్లోకి వెళుతుంటే జనాలు తరిమికొడుతున్నారని ఎద్దేవా చేశారు.

జగన్‌కు బీసీలంటే ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నించారు. తన అక్కను వేధిస్తున్న వెంకటేశ్వరరెడ్డిని ప్రశ్నించిన యువకుడిని పెట్రోల్ పోసి తగుల బెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించలేని జగన్ సినిమా తీస్తున్న రామ్‌గోపాల్ వర్మతో మాట్లాడేందుకు మాత్రం సమయం కేటాయి స్తున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిసిల కోసం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని ధరలను పెంచేసి పేదల నడ్డివిరిచారన్నారు.

విద్యుత్, పెట్రోల్, డీజిల్, పప్పు, వంటనూనె, ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచి ప్రజలు కోలుకోలేని విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. బల్లపై ఉండే పచ్చ బటన్ నొక్కి డబ్బులిస్తున్న జగన్ బల్ల కింద ఉండే రెడ్ బటన్ నొక్కి ప్రజల నుంచి డబ్బులు లాగేసుకుంటున్నారంటూ విమర్శించారు. సంపూర్ణ మద్య నిషేధమని చెప్పిన జగన్ నేడు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి ఏడాది ఉద్యోగాలకు క్యాలెండర్ ప్రకటిస్తామన్న జగన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. కల్తీ మందులు, కల్తీ విత్తనాలతో రైతుల ఆత్మహత్యలతో రాష్ట్రం మూడో స్థానంలో ఉందని విమర్శించారు. అలాగే మైనారిటీలకు రావాల్సిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం విస్మరించిందన్నారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న వైఎస్సార్సీ నేతల ఆగడాలను ≫2

# కోడుమూరులో ఘోర ప్రమాదం

## ముగ్గురు మృతి, 11 మందికి గాయాలు

**కోడుమూరు,జులై 25 , ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి చెందగా మరో 11 మందికి గాయాలకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్లితే.. కర్నూలు జిల్లా ఆలూరు తాలుకా హోలగుంద మండలం కొత్తపేట, ఎబ్బటం,తాండ గ్రామాలకు చెందిన 14 మంది గత రాత్రి ఇంటి నుంచి హైదరాబాద్‌కు వలస వెళ్లేందుకు అదే గ్రామానికి చెందిన బొలేరో వాహనం ఎ.పి 39 టిఎక్స్ 246 అనే వాహనంపై ఒకే సామాజిక వర్గం అయిన బోయ వారంతా బయల్దేరారు. హైదరాబాద్‌లో ఒప్పుకొన్న పనిని ముగించుకొని త్వరలో తిరిగి స్వంత ఊరికి వస్తామని తోటి బంధువులకు చెప్పి పయనం అయ్యారు. అయితే వారందరిని ఆ ఊరి నుంచే మృత్యువు వెంటాడింది. బొలేరో వాహనం కోడుమూరు పట్టణం దాటి సమీ పంలో ఉన్న పెట్రోల్ బంకు దగ్గర కర్నూలు నుంచి అతి వేగంగా వస్తున్న ఐచర్ వాహనం ఎపి 39 యుడి 9525 నెంబర్ గల వాహనం బొలేరో వాహనంను ఢీ కొట్టింది. బొలేరో వాహనంలో ప్రయాణం చేస్తున్న బోయ మత్తయ్య (33) (కొత్తపేట),బోయ బలదూర్ మల్లయ్య (34) (ఎబ్బటం), ≫2



ఆదివారం ఒంగోలులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజు

# కాంగ్రెస్ నియంతృత్వం దేశానికి శాపం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**ఒంగోలు టౌన్, జూన్ 25, ప్రభాతవార్త:** ఎమర్జెన్సీ విధించిన జూన్25ను మర్చిపోలేమని,దేశ చరిత్రలో చీకటి రోజు అని, కాంగ్రెస్ నియంతృత్వం దేశానికి శాపం అయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుఅన్నారు. స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఎమర్జెన్సీ డే సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఇందిరా గాంధీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం 1975లో ఎమర్జెన్సీ విధించారని, రెండేళ్ల పాటు కాంగ్రెస్ నియంతృత్వానికి జనం బలైపోయారన్నారు.

ఎమర్జెన్సీ విధింపును నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ఉద్యమాలు జరిగాయని, 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీని ఓడించడంతో పాటు కాంగ్రెస్‌ను తరిమి కొట్టారన్నారు. అయినాబుద్ధితెచ్చుకోకుండా కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసిందని, కాంగ్రెస్ విముక్త భారత్ కోసం బిజెపి ≫2

# గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## వారి సమస్యల పరిష్కారం ధ్యేయంగా 'గడపగడపకు' కార్యక్రమం: మంత్రి ఆదిమూలపు

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** యర్రగొండపాలెం నియోజకవర్గంలోని నల్లమల అటవీప్రాంతంలోని పాలుట్ల గిరిజనగూడెంలో రెండవ రోజు ఆదివారం రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఘనంగా స్వాగతం పలికారు.గూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి గడపకు వెల్లి 4 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలోచేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్ధిగురించి ఆయన వివరించారు. గూడెంలో అభివృద్ధి పనులకు ≫2



ఆదివారం గడపగడపకు కార్యక్రమంలో మంత్రి మదిమూపు సురేష్

# రాజోలు జనసైనికులే రాష్ట్రానికి స్ఫూర్తి

## జనసేన అధినేత పవన్

## జనసంద్రంగా మారిన మలికిపురం బహిరంగ సభ

## ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా పవన్ కటౌట్

**అమలాపురం, జూన్ 25, ప్రభాతవార్త:** రాజోలు నియోజకవర్గంలో జనసేనపార్టీ నుండి గెలుపొందిన శాసనసభ్యుడు ఓటు అనే బోటు మీద తీరం దాటేసారని,కానీ జనసైనికులు మొక్కవోని ధైర్యంతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ నాయకులతో దిండి రిసార్ట్స్‌లో ఆదివారం జరిగిన సమీక్షా సమావేశంలో పవన్ మాట్లాడుతూ రాజకీయం ముఖ్యంకాదని, నిజం ముఖ్యమన్నారు.మన ఓట్లతో రాపాక నెగ్గారని,ఆయనలా చేసిన వారిని రీకాల్ చేయాలన్నారు. వైఎస్సార్సీ విముక్తాంధ్రప్రదేశ్‌గా చేయాల్సిన బాధ్యత జనసేనపై ఉందన్నారు.రాజోలు ప్రజలు ఇచ్చిన దివిటీతో రాష్ట్రానికి వెలుగులు నింపే ప్రయత్నం జనసేన చేస్తుందన్నారు.అనంతరం రాజోలు నియోజకవర్గం మలికిపురంలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ విజయానికి కష్టపడి పని చేయాలన్నారు.జనసేన పార్టీ నాయకులు గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యత నివ్వకుండా పార్టీ బలోపేతానికి ప్రాధా ≫2



మలికిపురం బహిరంగ సభలో పవన్‌కల్యాణ్



గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు "వైఎస్సార్ లా నేస్తం" ఆర్థికసాయాన్ని 26 జూన్, 2023 నాడు ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి అర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం కైరో శివారులోని అతిపెద్ద గిజా పిరమిడ్‌ను ప్రధాని మోదీ సందర్శించిన దృశ్యం

## ప్రధాని మోడీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారం

**కైరో,జూన్ 25:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ఈజిప్టు ప్రభుత్వం అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్' ప్రధానంచేసింది. దేశ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్‌సిసి స్వయంగా ప్రధానికి ఈ పురస్కారాన్ని అందించారు. 1915నుండి ఈజిప్టులో ఇస్తున్న ఈ అత్యున్నత పురస్కారం ప్రభుత్వ అధినేతలు, రాజ్యాల రాజులు, ఉపాధ్యక్షుల వంటిప్రముఖులకు ప్రధానం చేస్తున్నారు. ఈజిప్టుకు అందించిన సహకారం మానవతా విలువలకు నిదర్శనంగా విశేష అధినేతలకు ఈపురస్కారాన్ని అందచేస్తున్నారు. రెండురోజుల పర్యటనకు ఈజిప్టుకు వచ్చిన ప్రధాని నరేంద్రమోడీకి ఆదేశ విశేషంగా స్వాగతం పలికింది. ఆర్డర్ ఆఫ్ ది నైల్ పురస్కారం ప్రధానిమోడీకి లభించిన 13వ అత్యున్నత పురస్కారంగా భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. పూర్తి స్వచ్ఛమైన బంగారంతో రూపొందించిన ఈ త్రిభుజాకారంలోని ఈజిప్టు సాంప్రదాయ స్వర్ణ చిహ్నాలు ఉంటాయి. విలువైన రత్నమాణిక్యాలను వీటిలో పొదిగారు. మెడలో దండలా వేసే ఈ పురస్కారం ఈజిప్టులో అత్యున్నత పురస్కారంగా భావిస్తారు. గడచిన తొమ్మిదేళ్లలో ప్రధాని పపువాన్యూగినియాలో అత్యున్నతపురస్కారం ఆర్డర్ ఆఫ్ లోగోహు, పలావుకు చెందిన ఎబాకల్ అవార్డు, భూటాన్‌లోని డ్రక్ గ్యాల్పో,ఫిజి అత్యున్నత పురస్కారాలను పొందారు. అమెరికా ప్రభుత్వం లెజియన్ ఆఫ్ మెరిట్ అందించింది. బెహ్రెయిన్‌రాజు ఆర్డర్ ఆఫ్ రినైస్సెన్స్, మాల్దీవులకు చెందిన రూల్‌ఆఫ్ నిషాన్ ఇజుద్దీన్, రష్యాలో సెయింట్ ఆండ్రూ అవార్డును పొందారు.

## రాష్ట్రానికి స్ఫూర్తి

≫ స్వత నివ్వాలన్నారు. వర్గాల పోరులో పడి పార్టీని క్రిందకు లాగవద్దని హితవు పలికారు.జనసేన పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతీ నాయకుడిని తాను గుర్తిస్తానన్నారు.రాష్ట్రంలో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనపార్టీ మార్పు తీసుకొస్తుందన్నారు.ఈ సందర్భంగా మలికిపురం జన సంద్రంగా మారింది. ఎటుచూసినా ఇసుకవేస్తే రాలనంత జనం,వీర మహిళలు,అభిమానులు హాజరయ్యారు.వారాహి విజయ యాత్ర వెనుక రెండు కిలో మీటర్ల మేర బైక్ ర్యాలీ నిలిచిపోయింది.పవన్ కటౌట్‌తో పాటు మహేష్ బాబు,జూనియర్ ఎన్టీఆర్,ప్రభాస్,రామ్‌చరణ్ ఫోటోలు దర్శనమిచ్చాయి.అంతకుముందు మలికిపురం సభకు విచ్చేసిన పవన్‌కు రాపాక రమేష్‌బాబు ఘన స్వాగతం పలికారు.

## సంక్షేమ హాస్టళ్లకు కొత్తరూపు

≫ నాలు అమలు చేసామన్నారు.ఆడబిడ్డల ఇక్కట్లు గమనించామన్నారు,వారికిచ్చిన మాట ప్రకారం మద్యనిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తున్నామన్నారు.ఈ దిశలో ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మహిళల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.విద్యార్థులకు అనేక విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. విద్యావ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గోరుముద్ద,కంటివెలుగు,లిరువప్పు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు. గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అంది స్తున్నామన్నారు.ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చా మన్నారు.ప్రతి జిల్లా,పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత, నేత, మత్స్య కార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. బలహీన వర్గాల కోసం దేవోడు కార్యక్రమాన్ని తీసుకుని వచ్చామన్నారు.ప్రజల మధ్యకు వెళ్లి,వారి సమస్యలను నేరుగా గమనించినందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యకలాపాలు అమలులోకి వచ్చాయన్నారు.సుమారు 66లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్లు అందించగలుగుతున్నామన్నారు.పార్టీ కార్యకర్తలు ప్రజల్లోనే ఉండి గమనిస్తే వారి సమస్యలు అనేకంగా గుర్తించగలుగుతామన్నారు.వాటిని పరిష్కరించడానికి వీలు కుదురుతుందన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు,విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కార్య కర్తలు పార్టీ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళ్లాలన్నారు.వారిత్వకంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు.వీటిపై కొందరు సృష్టించే అపోహలను ప్రజలనుంచి తొలగించాలన్నారు.ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంతత,సంపూర్ణతను ఆశిస్తుందన్నారు.ప్రభుత్వం గుండెల నిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు.మనం సంక్షేమంపై సంతకం చేస్తున్నామంటే ప్రతి కార్యక్రమం అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన 129 హామీల్లో 95శాతం వాగ్దానాలను కార్యచరణలో ప్రభుత్వం అమలు లోకి తెచ్చిందన్నారు. వీటి ప్రయోజనం ప్రజలకు పూర్తి స్థాయిలో అందాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు క్షేత్రస్థాయి నుంచి అధికారులు సహక రించాలన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రయోజనాలను ప్రజలు గుర్తించరన్నారు.ఈ దిశలో ఆ వ్యవస్థలో ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు,పథకాల్లో సేవలకు నిర్విఘ్నంగా ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు,వాటి ఫలితాలు,లబ్ధి తదితరఅంశాలపై సీఎం జగన్ అధికారులనుంచి సమగ్రంగా సమాచారాన్ని తెలుసుకున్నారు.ఆయా విభాగాల వారిగా వారికి ప్రత్యేకంగా మార్గదర్శకాలను నిర్దేశించారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.ఏదాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంచలనాత్మక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిటింగ్ ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తు_న్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెల ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షన్ కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు..81వేల మంది ,నేతన్న కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.82లక్షలమంది విద్యార్థులకు చేయూతగా 43లక్షల మంది తల్లులకు అమ్మఒడి పథకం ద్వారా బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్లు మొత్తాన్ని ఫీజు రీఎంబర్స్‌మెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా,పింఛను కానుక,సున్నావడ్డీ, లా నేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా, వసతి దీవెన, విద్యాదీవెన,చేదోడు,కాపు నేస్తం, గోరుముద్ద, 30లక్షల పట్టాలు,కంటివెలుగు,,పాఠశాలలు,అంగన్‌వాడీలు,ఆస్పత్రుల్లో"ను "నాడు,నేడు" ఏ ప్రభుత్వ పథకాన్ని తీసు కున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,ఎస్సీ,ఎస్టీలకు విడివిడిగా కమీషన్లు ఏర్పాటు,మాల,మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.14నెలల్లో అమలు చేసినవి ఎన్ని అమలు కోసం క్యాలెండరు ఇచ్చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పథకాలు ఎన్ని అనేవి నిజాయితీగా లెక్క వేస్తే మొత్తం ఇచ్చిన హామీలు 129అన్నారు.వాటిలో83 అమలు చేసామన్నారు.ప్రారంభాలకు తేదీలు ఖరారు చేసినవి 30 ఉన్నాయన్నారు.



ఆదివారం గురుగ్రామ్‌లో కురిసిన భారీవర్షాలకు చెరువుల్లా మారిన రోడ్లు

## ప్రభుత్వ లక్ష్యం

≫ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో ప్రత్యేక వాహనాల ద్వారా అధికారులను వెంట తీసుకోని గిరిజనుల సమస్యలను తెలుసుకొని గడపగడప కార్యక్రమంలో పరిష్కరించేందుకు తాము వచ్చినట్లు వివరించారు. ఆదివారం ఉదయం నుంచి గిరిజనులతో మమేకమై సమస్యలను తెలుసుకున్నామన్నారు.అనంతరం 25 మంది చెంచులకు ఐటిడిఎ ద్వారా గొర్రెలు మేకల పెంపకం కోసం 2.75 లక్షల రూపాయల చెక్కును పంపిణి చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఉపాధిహామి పథకంలో పనులు చేసుకునేందుకు 150 రోజులు పాటు పనులు కల్పిస్తూ కొందరికి జాబ్‌కార్డులు పంపిణీ చేశామన్నారు.పాలుట్లలో గిరిజన గూడెంకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెంచుగిరిజనులకు హామీ ఇవ్వడం జరిగింది.గూడెంలో ఎక్కువ మంది ఇళ్లనిర్మాణ కోసం విన్నవించుకోగా అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు.తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.గిరిజనుల సమస్యలనున పరిష్కారం కోసమే ప్రత్యకంగా రెండు రోజులు పాటు అధికారులతో మీకోసం గడిపేందుకు వచ్చామని,గిరిజన అభ్రివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పలుకార్యక్రమాలను మంత్రి వారికి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవన్, ఐటిడిఎ పీవో రవీంద్రారెడ్డి, తహశీల్దార్ రవీంద్రరెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, యంపిపి దొంత కిరణ్ గౌడ్, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి,రెంటపల్లె సుబ్బారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రైమ్ రేట్

≫ ప్రస్తావించారు.

**టిడిపి అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తాం**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే తల్లికి వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చదువుకునే ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్‌లో ఏడాదికి రూ.15 వేలు జమ చేస్తామని, ఎంతమంది పిల్లలు అంతమందికీ డబ్బులిస్తామన్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 రూపాయలు ఇస్తామని, ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామని మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. లోకేష్ వెంట కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరసా వెంకటరత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, కొండేపాటి గంగాప్రసాద్, శ్రీరామ్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## దేశానికి శాపం

≫ ప్రయత్నాలు ఫలించాయని, అటల్‌జీ అనంతరం మోడీజీ మంచిపాలన దేశాన్ని అగ్రగామిగా నిలిపిందన్నారు. మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ లౌకికవాద ముసుగులో కాంగ్రెస్ కపట రాజకీయాలు చేస్తున్నదని, కాంగ్రెస్ మోసాలను జనం నమ్మే పరిస్థితి లేదని, 2024లో బిజెపి గెలుపు ఖాయం అన్నారు. సభకు బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా ఇన్‌ఛార్జి సురేందర్, మాజీ శాసన సభ్యుడు దారా సాంబయ్య, రాష్ట్ర నాయకులు నిడమానూరు సూర్యకళ్యాణ్ చక్రవర్తి, లంకా దినకర్, పివి కృష్ణారెడ్డి, సెగ్గం శ్రీనివాస రావు, ప్రజాస్వామికవా దులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:25/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 766622
2nd Prize Rs.7000/- 44631
3rd Prize Rs.3500/-
07102 14707 21545 34729 44789
46339 53571 64348 80141 80830
4th Prize Rs.200/-
0021 2336 2384 3086 3338 4889 6393
7174 7614 8087
5th Prize Rs.100/-
1246 1501 2212 3452 3805 4676 5657
5962 7859 9466
6th Prize Rs.50/-
0074 1520 3557 4476 5470 7160 9059
0086 1824 3583 4619 5761 7586 9090
0132 1903 3657 4684 5819 7672 9139
0186 2428 3733 4720 5966 7677 9293
0249 2594 3762 4741 6267 7732 9392
0310 2689 3973 4753 6348 7899 9421
0470 2699 4002 4784 6374 7931 9463
0505 2723 4024 4790 6424 7951 9624
0595 2771 4034 4847 6585 8082 9636
0756 2898 4071 4915 6619 8106 9869
0955 2951 4147 5166 6663 8320
1186 2967 4152 5255 6715 8545
1276 3031 4168 5375 6748 8681
1448 3413 4239 5403 6787 8776
1473 3421 4436 5464 7061 8847

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 835689
2nd Prize Rs.7000/- 18010
3rd Prize Rs.3500/-
09666 15107 20354 23340 39875
48405 72355 74915 80729 95328
4th Prize Rs.200/-
0006 0898 2187 2253 2397 6746 8073
9175 9286 9343
5th Prize Rs.100/-
0030 2763 2911 5431 6089 6311 6933
7352 7603 8833
6th Prize Rs.50/-
0019 2188 3685 5087 6142 7169 8502
0049 2207 3821 5247 6253 7229 8549
0080 2214 3905 5364 6417 7366 8557
0088 2233 4090 5370 6444 7379 8623
0184 2514 4140 5373 6507 7495 8940
0324 2585 4206 5392 6747 7690 9276
0537 2611 4337 5521 6761 7751 9294
0552 2941 4372 5534 6792 7916 9407
0738 2984 4460 5560 6822 7928 9648
0819 3055 4568 5600 6865 8055 9814
1071 3070 4634 5720 6907 8061
1269 3277 4655 5763 6921 8257
1562 3408 4852 5832 6939 8259
1977 3644 5032 5870 6969 8416
2040 3650 5037 5963 6973 8429

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:25/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 349826
2nd Prize Rs.7000/- 77689
3rd Prize Rs.3500/-
06861 12318 12739 36786 37932
37974 44085 69391 72749 99202
4th Prize Rs.200/-
0480 0675 0845 0940 1301 2193 6210
6729 9754 9910
5th Prize Rs.100/-
0570 0891 1854 3064 3136 3535 4158
6665 8235 9144
6th Prize Rs.50/-
0173 1455 2790 5029 6526 7942 9290
0340 1493 2891 5077 6539 8163 9307
0469 1508 3027 5208 6577 8239 9331
0583 1546 3100 5211 6696 8373 9360
0648 1691 3213 5341 6761 8729 9407
0752 1705 3325 5610 6869 8785 9515
0832 2049 3377 5641 7017 8790 9748
0859 2260 3737 5732 7199 8869 9871
0877 2344 3747 5756 7329 8899 9888
0922 2435 3919 5887 7401 8926 9940
1015 2489 4338 5893 7425 8953
1108 2576 4419 5911 7529 8979
1170 2588 4496 5997 7609 8996
1290 2590 4618 6174 7839 9083
1432 2662 5007 6403 7890 9172

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 764138
2nd Prize Rs.7000/- 28009
3rd Prize Rs.3500/-
12571 59419 61976 65945 76408
79674 80937 84123 86727 97764
4th Prize Rs.200/-
1612 1798 1899 2449 3768 4889 4940
5829 8438 9466
5th Prize Rs.100/-
0407 1674 1729 4045 4174 5488 7401
8874 9384 9912
6th Prize Rs.50/-
0091 1412 2872 4042 5715 6642 7910
0159 1454 2913 4266 5723 6668 8228
0216 1501 3050 4304 5738 6733 8269
0448 1536 3142 4405 5759 6737 8272
0491 1588 3315 4409 5865 6767 8293
0533 1594 3323 4433 5910 6797 8341
0546 1775 3429 4484 5931 7060 8918
0734 2043 3434 4676 5966 7087 9191
0783 2117 3490 4692 6060 7152 9788
0852 2125 3504 4993 6260 7581 9990
0855 2191 3618 5025 6456 7589
0979 2245 3776 5244 6471 7597
1179 2291 3778 5465 6497 7610
1237 2486 3818 5533 6551 7798
1287 2626 3819 5604 6552 7883

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:25/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 228597
2nd Prize Rs.7000/- 49847
3rd Prize Rs.3500/-
02931 04888 12104 13793 36793
60972 69149 83473 91972 93687
4th Prize Rs.200/-
0616 3583 4667 5066 5141 5771 8132
8182 8340 9252
5th Prize Rs.100/-
0643 1197 2433 4887 5094 6211 7230
7873 9815 9830
6th Prize Rs.50/-
0022 2169 4585 5898 7375 8321 9335
0377 2467 4611 5913 7490 8387 9536
0437 2981 4779 5961 7562 8494 9538
0559 3009 4874 6047 7616 8714 9627
0805 3021 4904 6175 7630 8738 9702
0951 3169 4954 6342 7640 8760 9774
1074 3233 5084 6406 7912 8785 9802
1202 3291 5303 6431 7979 8871 9817
1517 3434 5415 6710 8048 8986 9864
1730 3790 5472 7013 8058 9021 9924
1919 3946 5503 7060 8060 9026
1922 4244 5687 7208 8096 9139
1942 4332 5698 7217 8162 9185
2107 4408 5748 7310 8190 9223
2164 4476 5883 7363 8303 9303

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 173245
2nd Prize Rs.7000/- 86567
3rd Prize Rs.3500/-
04244 18068 22042 28338 29931
37255 40357 43856 55595 98202
4th Prize Rs.200/-
0010 2925 3128 4373 4579 5763 6030
6762 7717 9320
5th Prize Rs.100/-
1306 1339 1541 2327 3260 3825 4050
4067 5888 6106
6th Prize Rs.50/-
0026 1758 3058 5356 6754 8499 9367
0060 1824 3141 5373 6863 8533 9389
0138 1882 3234 5599 6989 8573 9419
0201 1967 3357 5692 7005 8617 9468
0413 1989 3480 5786 7303 8628 9489
0484 2084 3505 5801 7478 8640 9568
0555 2262 3774 5816 7709 8739 9590
0602 2359 3932 5827 7770 8877 9662
0985 2391 4398 5887 7860 8894 9681
1078 2483 4411 5962 7916 9004 9876
1103 2563 4444 6057 7936 9115
1396 2634 4967 6327 7991 9173
1438 2759 5095 6404 8110 9240
1524 2867 5240 6503 8145 9316
1581 2910 5327 6607 8478 9358

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:25/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 563309
2nd Prize Rs.7000/- 64622
3rd Prize Rs.3500/-
01196 06161 13817 26782 45745
47841 50851 54601 64433 74662
4th Prize Rs.200/-
1933 2458 3170 3354 3823 4686 5235
6833 7155 7279
5th Prize Rs.100/-
1982 3246 3995 4823 5711 6958 7115
7294 8800 9041
6th Prize Rs.50/-
0000 1431 2976 3868 5431 7453 9053
0003 1676 3023 3875 5504 7566 9415
0004 1784 3138 4123 5550 7761 9532
0102 1817 3150 4288 5632 7771 9643
0184 1859 3176 4353 5766 7983 9655
0217 1871 3240 4478 5790 8350 9689
0390 1941 3242 4624 5923 8365 9745
0545 2100 3360 4658 6140 8379 9803
0572 2253 3424 4878 6251 8518 9856
0658 2260 3535 5049 6331 8595 9967
0666 2522 3567 5103 6643 8681
0869 2635 3607 5196 6817 8718
1025 2810 3674 5260 6822 8725
1222 2861 3737 5262 7120 8782
1256 2876 3866 5372 7133 9036

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 396746
2nd Prize Rs.7000/- 38063
3rd Prize Rs.3500/-
03844 17158 21522 42315 62795
83158 83573 86520 90678 93352
4th Prize Rs.200/-
1367 2558 3234 3244 4317 5492 6179
6344 7146 8536
5th Prize Rs.100/-
0082 1967 2717 3333 3774 4938 6245
8266 8436 9772
6th Prize Rs.50/-
0065 1443 2367 4777 6153 8043 9288
0190 1581 2427 4812 6263 8097 9381
0368 1607 2503 4816 6633 8212 9435
0385 1703 2713 4897 6979 8228 9440
0595 1716 2760 4939 7249 8390 9571
0656 1834 2844 5010 7338 8427 9599
0679 1979 2872 5123 7405 8484 9668
0827 2023 2939 5146 7410 8687 9787
0973 2071 2948 5242 7500 8696 9844
1036 2174 3181 5355 7706 8834 9990
1196 2221 3512 5597 7716 8890
1236 2273 3674 5640 7813 8910
1341 2294 3936 5652 7835 9170
1369 2316 4103 5833 7917 9196
1416 2341 4267 5918 7934 9254

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:25/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 763635
2nd Prize Rs.7000/- 57824
3rd Prize Rs.3500/-
26763 30328 32786 33484 46891
53832 69288 81757 88366 91342
4th Prize Rs.200/-
0262 0964 1635 2309 3454 5728 5898
6387 8950 9698
5th Prize Rs.100/-
0427 0568 2682 2911 4035 4420 4779
7383 8012 8062
6th Prize Rs.50/-
0088 1849 3190 5072 6031 7664 9322
0227 1993 3267 5112 6114 7690 9333
0332 2003 3455 5113 6146 7905 9451
0403 2135 3557 5232 6209 7916 9467
0713 2198 3739 5249 6241 8045 9637
0785 2270 3826 5260 6279 8135 9679
0792 2452 4037 5310 6370 8226 9728
0861 2503 4041 5479 6425 8593 9788
0889 2611 4132 5569 6786 8647 9813
1280 2708 4705 5587 6842 8686 9932
1320 2851 4714 5710 6908 9031
1400 2941 4774 5786 7029 9109
1482 3101 4785 5830 7087 9129
1611 3132 4809 5980 7553 9178
1748 3151 4820 5995 7614 9294

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 135333
2nd Prize Rs.7000/- 72501
3rd Prize Rs.3500/-
26513 28890 36784 50408 50507
76984 84727 94367 94959 95826
4th Prize Rs.200/-
0018 0509 1952 2228 2257 4314 5219
6613 7299 8413
5th Prize Rs.100/-
0390 1205 1287 7533 8363 8639 9087
9283 9678 9930
6th Prize Rs.50/-
0048 2644 3634 5302 6636 7902 9258
0251 2669 3728 5334 7032 7906 9340
0563 2756 3839 5335 7241 7923 9372
0574 2757 4155 5427 7355 8165 9431
0577 2792 4329 5625 7399 8189 9481
0684 2809 4476 5701 7432 8258 9498
0792 2841 4487 5744 7498 8637 9584
0901 2853 4521 5857 7611 8656 9737
0960 2982 4683 5886 7637 8717 9955
0981 3110 4789 5970 7660 8808 9966
1314 3375 4815 5995 7809 8858
1344 3467 5030 6029 7832 9063
1448 3485 5041 6099 7833 9156
1499 3526 5234 6392 7859 9178
2125 3543 5292 6565 7882 9181

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:25/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 262541
2nd Prize Rs.7000/- 84321
3rd Prize Rs.3500/-
16815 27314 38662 49413 49940
51733 62212 73161 84802 95366
4th Prize Rs.200/-
1773 3130 3162 3224 3428 3898 6055
9011 9616 9898
5th Prize Rs.100/-
1468 2408 3575 3677 4455 5479 6257
7671 8272 9623
6th Prize Rs.50/-
0054 1416 3026 4778 6608 7685 9226
0177 1435 3123 4846 6610 7694 9262
0212 1517 3142 4913 6638 7781 9269
0378 1542 3265 4930 6659 8130 9322
0530 1567 3267 4958 6717 8157 9480
0558 1734 3302 5054 6728 8183 9547
0585 1849 3361 5230 6851 8263 9663
0690 1916 3463 5308 7107 8429 9824
0823 1928 4049 5620 7129 8491 9871
0833 1979 4199 5866 7139 8638 9941
0941 2226 4272 5923 7192 8839
0960 2375 4487 6140 7290 8878
1103 2380 4620 6270 7372 9004
1332 2721 4643 6452 7505 9121
1333 2799 4665 6515 7563 9167

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 948977
2nd Prize Rs.7000/- 83217
3rd Prize Rs.3500/-
15278 26822 37612 48223 59312
59992 61805 72597 83738 94705
4th Prize Rs.200/-
1514 2468 3752 4718 5344 5601 5913
5956 7274 8549
5th Prize Rs.100/-
0289 0827 1163 3167 3820 5743 8194
8469 9121 9573
6th Prize Rs.50/-
0217 1599 3238 4894 6610 7633 8875
0362 1862 3328 4922 6733 7705 9061
0471 1956 3551 4927 6752 7822 9305
0500 2301 3661 4998 6789 7831 9394
0642 2469 3851 5102 6965 7957 9656
0707 2571 3873 5232 7044 7959 9806
0734 2625 3883 5681 7100 8147 9881
0967 2630 3982 5800 7187 8165 9892
0969 2672 4149 5834 7371 8234 9967
1069 2677 4264 5863 7383 8324 9993
1275 2704 4282 5926 7400 8391
1349 2714 4348 6063 7484 8612
1389 2844 4498 6335 7485 8683
1433 2976 4516 6405 7529 8698
1452 3091 4824 6429 7623 8744




సమావేశంలో మాట్లాడుతున్న జల్‌శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీర్ రాజేంద్రకుమార్ నేగి

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

### జల్ శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి

**శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టాలని జల్‌శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి పేర్కొన్నారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయనతో పాటు శాస్త్రవేత్త రాఖి,జాతీయ ఉపాధి హామీ పథకం జాయింట్ కమీషనర్ శివప్రసాద్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జల్‌శక్తిఅభియాన్ నోడల్ ఆఫసీర్ రాజేంద్రకుమార్ నేగి మాట్లాడుతూ, జిల్లాలో జల్‌శక్తి అభియాన్ క్రింద చేపట్టిన పనులపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు మిగిలిన పనులను కూడా పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద వివిధ రకాల పండ్ల తోటల సాగుకు కృషి చేయాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం సంయుక్త కమీషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో జల్‌శక్తి అభియాన్ క్రింద అమలు చేస్తున్న పనులు, ప్రగతిని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ, జిల్లాలో నీటి సంరక్షణ, వర్షపునీటి నిల్వ, సాంప్రదాయ నీటి వనరులు, ట్యాంకుల పునరుద్ధరణ,రీ యూజ్, రీచార్జ్ స్ట్రక్చర్స్, వాటర్ షెడ్‌ల అభివృద్ధి, ఇంటెన్సివ్ అఫారెస్టేషన్ పనులు చేపడుతున్నామన్నారు. మార్చి 29, 2022 నుండి ఇప్పటి వరకు 6,138 పనులను చేపట్టగా, అందులో 3,295 పనులను పూర్తీ చేయడం జరిగిందని, మరో 2,843 పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ప్రొఫైల్, వర్షపాతం వివరాలు, జల్‌శక్తి అభియాన్ అమలుతీరు, ఉపాధి హామీ క్రింద చేపట్టిన హార్టికల్చర్, ప్లాంటేషన్, మైక్రో ఇరిగేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ పూర్తీ స్థాయిలో వివరించారు. అనంతరం డ్వామా, వ్యవసాయ, ఉద్యానవ, అటవీ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు వారి వారి శాఖల పరిధిలో జల్‌శక్తి అభియాన్ క్రింద చేపట్టిన పనుల పురోగతిని వివరించారు. అనంతరం కలెక్టర్ పి.రున్‌బాబు, నోడల్ ఆఫీర్ రాజేంద్రకుమార్ నేగి, శాస్త్ర వేత్త రాఖీలను శాలువ కప్పి, సత్యసాయి బాబా ప్రతిమను అందించి సత్కరించారు. అనంతరం జిల్లా కేంద్రం సమీపంలో కొత్తచెరువు మండలంలో జలశక్తి అభియాన్ క్రింద అమలు చేస్తు న్న పనులను వారు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి రామాంజినేయులు, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి రాజశేఖర్ రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘోర ప్రమాదం

≫ బోయ వీరేష్ (41) (ఆలూరు మండలం కురుకుంద గ్రామం)లు అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే వాహనంలో ప్రయాణం చేస్తున్న మరో 11 మందికి గాయాలకు గురయ్యారు. నీలకంఠ నాయక్ (నెరినిక్‌తాండ),బోయ అంపయ్య (కొత్తపేట),బోయ రంగయ్య (కొత్తపేట),బోయ ఈరన్న (కొత్తపేట),బోయ రాముడు (కొత్తపేట),బోయ వీరేష్ (హరికెర),బోయ బుడ్డప్ప (కొత్తపేట),బోయ మహేష్ (కురుకుంద),ఎ.వీరేష్ (కురుకుంద),గాది లింగన్న (కొత్తపేట) గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మరో మూడు గంటల్లో తెలంగాణకు చేరుకుంటామని అనుకున్న వారి జీవితాలు తెల్లవారే సమయానికి వారందరిని మృత్యు రూపంలో వచ్చిన ఐచర్ వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు తిరిగి రాని లోకానికి తీసుకెళ్లింది. రెండు రెండు వాహనాలు ప్రమాదానికి గురి కావడంతో రోడ్డు మార్గాన వెళ్లే ఇతర వాహనాలకు దాదాపు రెండు గంటల పాటు రాక పోకలు నిల్చి పోయాయి.

ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు ఎస్.ఐ శ్రీనివాసులుతో పాటు సిబ్బంది హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం క్షత గాత్రులను వెంటనే 108 వాహనాలలో చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టు మార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు,గాయాలకు గురి అయిన వారి బంధువులంతా ఆదివారం ఉదయం కోడుమూరు ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన వారి దగ్గర కన్నీరు మున్నీరు అయ్యారు. పొట్టకూటి కోసం వెళ్లి తమ వారంతా ప్రమాదానికి గురయ్యారని వారి రోదనలు ఆసుపత్రి ప్రాంగణం అంతా మారు మ్రోగాయి.

## వారం - వర్జ్యం

**26-6-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
అష్టమి రా.09-32; ఉత్తర ఉ.09-27
వర్జ్యం సా.06-24 ల 08-06
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధన ప్రాప్తి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** మనస్పర్థలకు ఆస్కారం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు లాభదాయకం.కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** ప్రయాణం లాభిస్తుంది. ఉద్యోగులకు పనిఒత్తిడి ఉంటుంది.

**కన్య:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్యం కుదుట పడుతుంది. శ్రమ అధికం.

**తుల:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు.

**మకరం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. అధిక రుణాలు చేస్తారు.

**కుంభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** రుణాలు లభిస్తాయి. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కాలినడక భక్తుల భద్రతకు పటిష్ట సెక్యూరిటీ!

## దారి పొడవునా అదనపు సిసి కెమెరాలతో నిఘా

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల**

కాలినడకన ఏడుకొండలు ఎక్కి తిరుమలకు చేరుకొనే భక్తులకు మరింత భద్రత కల్పించేదిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంది. ఇప్పటికే నడకమార్గంలో అక్కడక్కడ ఉన్న భద్రత సిబ్బందిని ఇకపై అవసరమైన ప్రతిచోటా





ఏర్పాటుచేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ రూపొందించి అమలుచేసేలా చూశారు. ఆ దిశగా చర్యలు తీసుకోవడంతో అలిపిరి కాలినడకమార్గంలో భక్తులు నిరంతరాయంగా పూర్తి భద్రత నడుమ నడకసాగించే అవకాశం కలిగింది. ఇష్టదైవమ్...వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశంలోని నలుమూలల నుండి ప్రతిరోజూ 90వేలమందిపై గానే భక్తులు తిరుమలకు వస్తుండగా వీరిలో కాలినడక మార్గాల్లోనే సాధారణరోజుల్లో 15వేలమందిపైగా వస్తుండగా వారాంతంలో 25వేలమంది వరకు చేరుకుంటున్నారనేది అంచనా. మరో 30వేలమంది వరకు భక్తులు సాధారణ సర్వదర్శనంలో కంపార్టుమెంట్లలోకి చేరుకుని దేవదేవుడ్ని దర్శించుకుంటున్నారు. మరో 40వేలమంది వరకు భక్తులు ఆన్‌లైన్, ప్రత్యేక ప్రవేశాలు, ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు తదితరాలు వున్నారనేది టిటిడి వర్గాల కథనం. దేశవిదేశాల్లోని హిందూ భక్తులు తమకు ఏదేని కష్టం వచ్చినా వెంటనే ఏడుకొండలవాడికి మొక్కుకుని ముడుపుకట్టి కష్టాలు తీరగానే ఆ మొక్కులు చెల్లించుకునేందుకు తరలివస్తున్నారు. ఇలా వస్తున్న భక్తుల్లో 30శాతంమంది వరకు కాలినడక మార్గాల్లోనే కొండకు చేరుకుంటున్నారు. నడచివచ్చే భక్తులకు ప్రత్యేకంగా దివ్యదర్శనమ్ పేరుతో రోజుకు 15వేల టోకెన్లు జారీచేస్తున్నారు. ప్రతిరోజూ ఈ టోకెన్లు పూర్తిగా భక్తులు అందుకుని కాలినడకన శ్రీవారి దర్శనం చేసుకుంటున్నారు. వారాంతంలో 25వేల టోకెన్లు టిటిడి జారీ చేస్తోంది. ఇవన్నీ కూడా కులదైవమ్ గోవిందునిపై భక్తివిశ్వాసాలతోనే భక్తులు అందుకుని తరలివస్తున్నారు. ఇలా కాలినడకన వస్తున్న భక్తుల భద్రతపై ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం మరింత దృష్టి సారించింది.

**అలిపిరి నడకమార్గంలో కొంతవరకే చిరుతల సంచారం:** తిరుపతి అలిపిరి నడకమార్గం దాదాపు 8కిలోమీటర్లు ,3,800పైగా మెట్లు ఉన్నాయి. ఈ మార్గంలో గాలిగోపురం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు భక్తులకు కొంతవరకు భద్రత కోసం చర్యలు తీసుకున్నా అటవీప్రాంతానికి ఆనుకునే ఉండటంతో ఎటువైపు నుంచి చిరుతలు, ఏనుగులు సంచారం ఉంటుందో పసిగట్టలేని పరిస్థితి. ఇందుకు నిదర్శనంగా మూడురోజుల క్రిందట అలిపిరి నడకమార్గంలో కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన కొండయ్య, శిరీష దంపతులు, కుటుంబసభ్యులతో ఇద్దరు పిల్లలతో కలసి తిరుమలకు చేరుకుంటుండగా 7వమైలు సమీపంలోని మెట్లమార్గంలో ఏకంగా చిరుతపులి దాడిచేసి మూడేళ్ళ బాబును నోటకరుచుకెళ్ళడం, స్థానికులు, పోలీసులు వెంబడించడంతో బాబును గాయాలతో రక్షించుకోగలిగారు. అదే మరికొంత ముందు జరిగి ఉన్నా ఎవరికైనా ప్రాణాపాయమే ఉండేది. ఇక లక్ష్మీనరసింహస్వామి ఆలయం ముందు నుంచి మోకాళ్ళపర్వతం వరకు మొదటిఘాట్‌రోడ్డు మార్గం ఉన్నా అటవీప్రాంతంలోనుంచి చీకటిపడితే చిరుతలు రోడ్డుపైకి వచ్చిన సందర్భాలు గతంలో ఉన్నాయి. రెండేళ్ళ క్రిందట మోకాళ్ళపర్వతం ముందుభాగాన ఇక్కడ పిట్టగోడపై కూర్చుని చిరుత ఉండటాన్ని కాలినడక భక్తులు గమనించి పరుగులు తీశారు. శబ్దాలు చేయడంతో చిరుతఅడవిలోకి పరారైంది. లింకురోడ్డుపైన ప్రత్యక్షమైంది. ఈ సమయంలో కాలినడక మార్గంలో 150వరకు అదనంగా సిసి కెమెరాలు ఏర్పాటుతోబాటు ప్రైవేట్ సెక్యూరిటీని రాత్రివేళ మరింతమందిని అదనంగా నియమించి భక్తుల భద్రతకు చర్యలు తీసుకునేందుకు నిమగ్నమయ్యారు. బాబుపై దాడిచేసిన పిల్లచిరుతను బంధించినా తల్లి చిరుత కోసం అటవీశాఖవర్గాలు సెర్చింగ్ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.



# దేశంలోనే తొలిసారిగా పిండమార్పిడితో సాహివాల్ దూడ జననం

## పద్మావతిగా నామకరణం

**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి పూర్తిగా దేశవాళీయ గోవుల నుంచి సేకరించిన పాలు, నవనీతం, నెయ్యిని కైంకర్యాలకు వినియోగించేలా అవసరమైన దేశవాళీయ గోవులను తిరుమలతిరుపతి దేవస్థానం సమకూర్చుకుంది. దాతల సహకారంతో పలు రాష్ట్రాలనుంచి దేశవాళీయ గోవులను తిరుపతి, తిరుమలలోని ఎస్వీగోశాలలకు తీసుకువచ్చారు. ఇప్పుడు తాజాగా దేశంలోనే తొలిసారిగా పిండమార్పిడి(సరోగసి) పద్ధతిలో ఒంగోలు ఆవుకు సాహివాల్(పద్మావతి") దూడ జన్మించింది. మేలురకమైన దేశవాళీ గోజాతులను అభివృద్ధిచేయాలని నిర్ణయించి, ఎస్వీ గోసంరక్షణశాలలోని మేలుజాతి ఆవుల నుండి అండం సేకరించి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయంలోని ఐవిఎఫ్ ల్యాబ్‌లో కృత్రిమంగా పిండాలను అభివృద్ధిచేశారు. వీటిని టిటిడి గోశాలలోని ఆవులలో ప్రవేశపెట్టి దేశంలోనే తొలిసారిగా విజయం సాధించారు. ఈ ప్రక్రియలో శనివారంరాత్రి ఒంగోలుఆవుకు జన్మించిన సాహివాల్ దూడకు పద్మావతిగా నామకరణం చేశారు. ఆదివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోసంరక్షణశాలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, గోసంరక్షణట్రస్టుసభ్యుడు రామ్‌సునీల్‌రెడ్డి, గోసంరక్షణశాల డైరెక్టర్ హరనాథరెడ్డి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, పశువైద్యవిశ్వ విద్యాలయం డీన్ వీరబ్రహ్మయ్య, వెంకట్ నాయుడుతో కలసి సాహివాల్ దూడను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సూచనలతో టిటిడి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం సంయుక్తంగా దేశవాళీగోవులను అభివృద్ధిచేయాలని నిర్ణయించామన్నారు. తిరుమల గోవిందుని ఆలయంలో అవసరమైన ధూపదీప నైవేద్యాలకు, నిత్యకైంకర్యాలకు పాలు, పెరుగు, వెన్న, నెయ్యిని దేశవాళీ ఆవుపాల నుండి ఉత్పత్తిచేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ఇప్పటికే 200 దేశీయగోవులను దాతలు సమకూర్చారని, మరో 300గోవులను సమకూర్చేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఆవుల ఆరోగ్యపరంగా, అధికపాల దిగుబడి దిశగా నాణ్యత కలిగిన దాణా తయారీకి ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. రోజుకు సుమారు 3వేలనుంచి 4వేల లీటర్ల ఆవుపాలను ఉత్పత్తిచేయనున్నామన్నారు. రోజుకు 60కిలోల స్వచ్ఛమైన నెయ్యిని సాంప్రదాయ పద్ధతిలో తయారుచేసి స్వామివారి నిత్యకైంకర్యం, నైవేద్యాలకు వాడేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గోవులకు సహజసిద్ధమైన వాతావరణాన్ని కల్పించామన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో 324మేలు రకమైన సాహివాల్ గోజాతి దూడలను ఉత్పత్తి చేయడం జరుగుతుం దన్నారు. ఆవులలో ఇప్పటివరకు 11గోవులు గర్భం దాల్చాయని, రానున్న రోజుల్లో మరో 10 సాహివాల్ దూడలు జన్మించనున్నాయని చెప్పారు .ఇదికాకుండా లింగనిర్ధారిత వీర్యాన్ని ఎస్వీగోశాలలో ఉన్న సాహివాల్, గిర్‌గోవులలో కృత్రిమ గర్భధారణ ద్వారా ప్రవేశపెడతామన్నారు. సరోగసి చెందే ఆవు లక్షణాలు దూడకు రావని చెప్పారు.

# కాలం చెల్లిన నేత చంద్రబాబు

### మెచ్యూరిటీ లేని సెల్ఫిష్, సెల్ఫీ పొలిటీషియన్ నారా లోకేష్

### క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ



**విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:** స్థానిక మద్దిలపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ కాలం చెల్లిన రాజకీయ నాయకుడు చంద్రబాబు నాయుడు, మెచ్యూరిటీలేని, సెల్ఫిష్, సెల్ఫీ పొలిటీషియన్ నారా లోకేష్ మాటల్ని వింటుంటే క్రైస్తవ సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చింది. అని మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని చెప్పారు. మా భవిష్యత్తు జగనన్న మా నమ్మకం జగనన్న అని ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరల 2024 అధికారం చేపట్టబోతోందని ఒక భయంతో మతిభ్రమించి సహనం కోల్పోయి అబద్ధాలు మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు మరియు లోకేష్ లకు జాన్ వెస్లీ సవాలు విసిరారు. 2014-19 సంవత్సరాలలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం 97 కోట్ల 7లక్షల ఎనిమిది వేల రూపాయలను క్రైస్తవులు సంక్షేమం కోసం 9111 మంది లబ్ధిదా రులకు ఖర్చు చేసింది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలులోనే 282 కోట్ల 18 లక్షల 79 వేల రూపాయలను క్రైస్తవుల సం క్షేమం కోసం 1లక్ష 41వేల 216 మంది లబ్ధిదా రులకు ఖర్చు చేయడం జరిగింది. ఇది తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చుపెట్టిన దానికన్నా మూడు రెట్లు అధికంగా ఈ నాలుదు సంవత్సరాలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చుపెట్టింది అని ఈ విషయాన్ని గణాంకాలతో సహా రుజువు చేస్తామని ఛాలెంజ్ విసిరారు ఈ ఛాలెంజ్ను మీరు స్వీకరిస్తే మీరు చెప్పిన చోట మీరు చెప్పిన సమయానికి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ తరపున బహిరంగ చర్చకు వస్తానని తెలియజేశారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా క్రైస్తవులకు గౌరవ వేతనంగా ఏపీ ప్రభుత్వమేనని తెలియజేశారు. ఈ విషయంలో చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు అందజేస్తున్న గౌరవ వేతనం రాజ్యాంగ విరుద్ధమని చట్ట విరుద్ధమని తన మనుషుల ద్వారా కోర్టులో కేసు వేసి ఇప్పటికీ అడ్డు కోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా 'క్రైస్తవుల క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన జెరూసలేం వెళ్లే యాత్రికులకు తెలుగుదేశం హయాంలో దారిద్య రేఖకు దిగున ఉన్నవారికి 40వేలు దారిద్రరేఖకు ఎగువను ఉన్నవారికి 20వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ఈ సబ్సిడీని దారిద్యరేఖకు దిగువన ఉన్నవారికి 60 వేల రూపాయలు ఎగువన ఉన్న వారికి 30వేల రూపాయలను పెంచడం జరిగిందని తెలియజేశారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా క్రైస్తవులకు ప్రత్యేకంగా క్రిస్టియన్ మైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్ ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే ఉన్నదని ఏపీలోనే క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనని తెలియజేశారు.

# కన్నుల పండువగా కాలభైరవస్వామి ఆలయ కుంభాభిషేకం

## వీరభద్రస్వామికి కొత్త ఆలయం

**శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల జీర్ణోద్ధారణకు ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను పరుగులు తీయించి మరమ్మత్తులు చేయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో పలు దేవాలయాలు కైలాసగిరి పర్వత పంక్తుల్లోనూ పట్టణ పొలిమేరల్లో, గ్రామాల్లో వెలసి ఉన్నాయి. అన్ని పురాతన కాలంలో రాజులు నిర్మించిన ఆలయాలే అన్ని శిధిలావస్థకు చేరుకున్నాయి. చారిత్రక, పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయాలు శిధిలమౌతుండం గమనించిన చైర్మెన్ తాను బాధ్యతలు చేపట్టిన తరువాత పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు కంకణ బద్దులయ్యారు.

**కాలభైరవునికి కొత్త ఆలయం:** శ్రీకాళహస్తి పట్టణానికి ఆలయానికి దక్షిణాన సుమారు 8కిలోమీటర్ల దూరంలో దక్షిణ కాళిమాత ఆలయానికి తూర్పున కైలాసగిరి పర్వత పంక్తుల్లో కాలభైరవ స్వామి ఆలయం ఉంది. ఇది అతి పురాతనమైనది. ఈ ఆలయాన్ని అభివృద్ధి పరచుటకు గతంలో శాంతా రాంజెపవార్ చైర్మెన్‌గా ఉన్నపుడు ప్రయత్నాలు జరిగాయి. తరువాత ఇక్కడ ఎఇఒగా పని చేసిన ధనపాల్ చొరవతో ఇంజనీరింగ్ అధికారులు ఇఒల సూచనలతో ఇక్కడకు రోడ్డు సదుపాయానికి చర్యలు తీసుకున్నారు. ఇక్కడకు ప్రతి సోమవారం రాత్రి భక్తులు వచ్చి అర్ధరాత్రి పూజలు జరుపుకుంటుంటారు. ఈ ఆలయ ప్రాశస్త్యంను గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాన్ని నూతనంగా కనబడేందుకు చర్యలు తీసుకున్నారు. జీర్ణోద్ధారణ గావించిన కాలభైరవ ఆలయ కుంభాభిషేకం కార్యక్రమాలను రెండు రోజుల పాటు నిర్వహించారు. ఆలయం వద్ద కలశ స్థాపన, హోమాలు నిర్వహించారు. రెండు రోజుల పాటు పూజలు,



కుంభాభిషేకంలో పాల్గొన్న ఆలయ చైర్మెన్ శ్రీనివాసులు, పాలకమండలి సభ్యులు, అర్చకులు

హోమాలు జరిపినపూజారులు ఆదివారం ఉదయం స్థానిక సంప్రదాయం మేరకు, కలశోద్వాసనకార్యక్రమాలు నిర్వహించారు. పూజల తో పునీతమైన నీటి కలశాల జలంతో ఆలయం పైభాగంలో ఏర్పాటు చేసిన కలశానికి అభిషేకిం చారు. దాంతో ప్రస్తుతం ఆలయం కొత్తదిగా కనబడుతుంది.

**వీరభద్రస్వామికి కుంభాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే ప్రతి సాధారణ భక్తుడు బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే కుడివైపు అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయం ఎదురుగా మర్రిచెట్టు కిందే వీరభద్రస్వామి ఆలయం'. అయితే ఆలయానికి భక్తులు కోట్లు ఆదాయాలు అందిస్తున్నా వీరభద్ర స్వామి ఆలయాన్ని పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఈ నేపథ్యంలో గోశాల పక్కనే ఉన్న ఈ ఆలయ దుస్థితిని గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జీర్ణోద్ధారణ గావించారు. ప్రత్యేక దర్శన భాగ్యంను కల్గించారు. జీర్ణోద్ధారణ గావించిన వీరభద్రస్వామి ఆలయానికి ఆదివారం శాస్త్రోక్తంగా కుంబాభిషేకం జరిపించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షిస్తుండగా పౌరోహితులు అర్ధగిరి స్వామి హోమాలు, కలశ స్థాపన గావించారు. తరువాత ఆదివారం కలశోద్వాసన, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. పునీతమైనజలాలతో ఆలయ శిఖర భాగాన ఏర్పాటు చేసిన కలశంపై అభిషేకించారు. ఏర్పాట్లను డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ శ్రీహరితో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# పురవీధుల్లో బకాసురుని భిక్షాటనం

## అలరిస్తున్న ధర్మరాజులస్వామి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం బకాసురుని బిక్షాటన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పట్టణంలోని నాలుగు ప్రాంతాల్లో ముగ్గురు బకాసుర వేషధారులు ఎద్దుల బండ్లపై ఎక్కి బిక్షాటన చేశారు. భారతంలో బకాసుర సంఘటనను కన్నుల కట్టినట్లు ఏర్పాటు చేశారు.

చేతిలో గద పట్టుకొని బండిమీద కూర్చొని వస్తుంటే పాతకాలం నాటి వారు 'బండికూడు బకాసురుడు' వస్తున్నాడంటూ ఇళ్ళలోంచి అన్నం కూరల్ని తెచ్చి సమర్పించారు. చిన్న పిల్లలు ఈ బకాసురుడు ఎవరు? ఎందుకు ఆయనకు మనం అన్నం పెట్టాలని ప్రశ్నించటం కనబడింది. అంటే మమ్మీ డాడీ చదువుల మాయలో ఈ తరం పిల్లలకు భారత, భాగవత, రామాయణ, ఇతిహాసాలకు సంబంధించి పూర్తిగా అవగాహన లేకుండా పోయిందని ఈ సంఘట నలతో చెప్పవచ్చు. దాంతో తల్లి దండ్రులు భారతం గురించి అందులో పాత్రలు యుద్ధాలు గురించి వివరించారు. ఉదయం ధర్మరాజుల ఆలయం వద్ద గల అలంకార మండపంలో ఆలయ అలంకార గురుకుల్ రాజేష్ అర్జునుడు, శ్రీకృష్ణుడు, ద్రౌపదీ దేవిల విగ్రహాల్ని చక్కగా ముస్తాబు చేశారు. సప్పరంలో ప్రతిషింపజేసి పట్టణంలో ఊరేగింపు జరిపారు. భారత పఠనంలో హిడింబాసుర, బకాసుర వధ వచ్చింది. ఈ మేరకు నాట్యరూపంలో



శ్రీకాళహస్తిలో భీముడు బిక్షాటన చేస్తున్న దృశ్యం, పాల్గొన్న ఆలయ ఉద్యోగులు

ప్రదర్శన ఇచ్చారు. రంగస్థల కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. బకాసుర వధ అనంతరం పట్టణంలో భీముని ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణం మొత్తం తిరగాలి కాబట్టి ముగ్గురు భీములను సృష్టించారు. రంగస్థల కళాకారులు భీముని వేషాలు ధరించి తేరువీధి, నాలుగుమాడావీధుల్లో ఒకరు, బహాదూరుపేటలో ఒకరు, ముత్యాలమ్మగుడివీధి తదితర ప్రాంతాల్లో మరొకరు బిక్షాటన గావించారు. కాగా సాయంత్రం హిడింబాసుర, బకాసుర వధ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. రంగస్థల కళాకారులు పాల్గొన్నారు. మేళతాళాలు, పంబజోళ్ళ మోతతో ఊరేగింపుసాగింది. ఉత్సవాల ఇన్‌చార్జి వెంకటస్వామి, దుర్గా ప్రసాద్ తదితరులు వెంటరాగా ఉభయదారులు జూలుగంటి భీమరాజులశెట్టి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, చిన్న ఆలయాల ఆలయ హెడ్ కుక్ గోపాల్ ఉత్సవాల్ని సకాలంలో నిర్వహిం చుటకు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంంజూరు శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజూ ఉదయం సాయంత్రం ఊరేగింపులు పట్టణంలో జరుగుతున్నాయి.





# బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

## తిరుమలలో బాలకార్మికుల గుర్తింపు

### బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు

**తిరుమల,జూన్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి వారిని పాఠశాలలో చేర్పించే దిశగా విద్యాశాఖ అధికారులు అడుగులు వేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ఆదేశించారు. బడిలో ఉండాల్సిన పిల్లలు వీధుల్లో, పలు దుకాణాలు, సంస్థలలో బాలకార్మికులుగా ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారసంస్థలు, కర్మాగారాలు బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ,కేసులు నమోదు చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం తిరుమలలోని ఆలయం ముందు, మాఢవీధుల్లో పలువురు బాలలు యాచకులుగా ఉండటం, బొమ్మలు, ఆటవస్తువులు చేతపట్టుకుని అమ్ముతుండటాన్ని ఆయన గమనించారు. తక్షణమే వీరిని పట్టుకునితల్లిదండ్రులతో మాట్లాడి బడిలో చేర్చాలని విజిలెన్స్, పోలీసులకు సూచనలు చేశారు.

తిరుమలలో ఎక్కడా కూడా బాలకార్మికులు ఉండకూడదని ,కనిపించకుండాచూడాలని కోరారు. ఆదివారం ఉదయం తిరు మలకు వచ్చిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంక టేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ఆయనకు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సీమాంధ్రలో రైల్వే అభివృద్ధి పనులతో రైళ్ల రాకపోకలకు అంతరాయం

**అనంతపురం రైల్వే, జూన్ 25 ప్రభాతవార్త:** సీమాంధ్ర లోని, దక్షిణమధ్య రైల్వేజోన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న మౌలిక సదుపాయాలకల్పన, నిర్వహణకు సంబంధించిన పనులకారణంగా ఈ మార్గాలలో తిరిగేరైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తిరుపతి- కాట్పాడి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07581/07660 రైళ్లను ఈ నెల 26 నుంచి జులై 02 వరకు రైల్వే శాఖ రద్దు చేసింది. వీటితోపాటు.. విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 16854/53 విల్లుపురం ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 29న కోయంబత్తూరు-తిరుపతి-కోయంబత్తూరులో మధ్య తిరిగే నెంబర్ 22616/15 సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షజకంగా రద్దు చేశారు. చెన్నై సెంట్రల్‌ల మధ తిరిగే నెంబర్ 16057 సప్తగిరి ఎక్స్‌ప్రెస్, 16054 ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను, అర్కోణం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 06753 మెమో ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి నుంచిచెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 06728 మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 29, 30 జులై 01, 02 తేదీల్లో రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దుచేశారు. అలాగే గుంతకల్లు-విజయవాడ ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా.. హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 డైలీఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 26 నుంచి జులై 4వరకు విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లేనెంబర్ 17330 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు లను ఈ నెల27నుంచి జులై5 వరకు నంద్యాల- విజయవాడ-నంద్యాల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# సామాన్యభక్తులకు శివయ్య దర్శనం ప్రశ్నార్థకం

**శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని తీర్మానించారు. తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26వేల మంది భక్తులుస్వామి అమ్మవార్లను దర్శిం చుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ, నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. గత రెండు వారాలుగా ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకునే మండపాల్లో తట్టలకు స్వస్తి చెప్పారు. ఎవరైనా భక్తుల నుంచి నగదు తీసుకుంటే సిసి కెమెరాల సాక్షిగా సస్పెన్షన్ అవుతున్నారు మరో వైపు ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి. అయితే దళారులు అడ్డదారుల్లో తీసుకెళ్ళె వారికి ఇబ్బందికరంగా మారింది. అయితే ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, మరో వైపుఇవికెసాగర్‌బాబులు పర్యవేక్షిస్తున్నారు.

**తగ్గని జనం :** రూ.200దర్శన టిక్కెట్లు 2450 రూ.50ల టిక్కెట్లు 983 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. చైర్మెన్ అంజూరు తారక శ్రీవాసులు దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలుచేసి వెళ్ళటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్టవేసి పర్యవేక్షించారు. **గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీ శ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. శనివారం మధ్యాహ్నం



వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2990 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1221, రూ.1500ల టిక్కెట్లుతో 278మంది., రూ.2500ల టిక్కెట్లు 331, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 78 మంది పూజలు జరిపించుకున్నట్లు ఆలయాధి కారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 90 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 26. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహిం చే రాహుకేతు దోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిటకిటలాడింది.

**శివయ్య సేవలో అతిథి :** ఆదివారం తమిళ నాడు చీఫ్ సెక్రటరీ రాజేష్ లక్ష్మీ, కర్నాటక హైకోర్టు జస్టిస్ కె.నటరాజన్‌లు కుటుంబసభ్యులతో దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం చెప్పారు. ఆలయంలో పూజలు జరుపుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు ఏర్పాటు చేసారు. వారికి శేష వస్త్రాలనుస్వామి అమ్మవార్ల చిత్రపటాలను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అందించారు.

వార్త

మరణం కన్నా,
మరణించబోతున్నామన్న భావన
భయంకరమైనది.
-హెన్రీ ఫీల్డింగ్

## తప్పిన ముప్పు!

ఉక్రెయిన్‌పై ఏడాదిన్నరగా దండయాత్ర కొనసాగిస్తున్న రష్యా అధ్యక్షుడికి ఇపుడు స్వదేశంలోనే తిరుగుబాటు ఎదురయింది. ఇంతకాలం తనకు విధేయుడుగా ఉంటూ వచ్చిన ప్రైవేటు సైన్యం అధిపతే ఇపుడు కొరకరాని కొయ్యగా మారాడు. హఠాత్తుగా రష్యా మిలిటరీపై తిరుగుబాటు ప్రకటించిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ రష్యా మిలిటరీ కేంద్ర స్థావరాలున్న రోస్తోవ్ నగరంలోకి ప్రవేశించడంతోపాటు మొత్తం మిలిటరీ స్థావరాలు తమ అదుపులో ఉన్నాయని ప్రకటించారు. వెంటనే రక్షణమంత్రి సెర్గేయిషోయిగు, మిలిటరీ చీఫ్ వలేరి గెరాసి మోవ్‌లు వెంటనే తమ వద్దకు రావాలని లేనిపక్షంలో తాము మాస్కో నగరాన్ని కూడా స్వాధీనంచేసుకుంటా మన్న హెచ్చరికలు జారీచేసాడు. పుతిన్ చెఫ్‌గా పేరు పొందిన ఒకనాటి రష్యా అధ్యక్షుడి విధేయుడు ఇపుడు రష్యాకు కొరకరాని కొయ్యగా మారిపోయాడు. ఉక్రెయిన్ పై దండయాత్రల కాలంనుంచి కూడా రష్యా రక్షణ శాఖకు, వాగ్నార్ చీఫ్‌కు వైషమ్యాలు పెరిగిపోయాయి. తమకు సరిపడా ఆయుధాలు అందించడంలేదని, నిధులు ఆహారం, సామగ్రి అందకపోవడంతో తాము తమ దళా లను ఉపసంహరించుకుంటామని ప్రకటించారు కూడా. అవే అంతరాలు ఇప్పటికీ కొనసాగుతూ చివరకు వాగ్నార్ చీఫ్ ప్రిగోజిన్ ఆకస్మిక తిరుగుబాటుకు దారితీసింది. దాదాపు 24 గంటలకుపైగా సాగిన ఈ తిరుగుబాటు ప్రక్రియ బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో మధ్యవర్తిత్వంతో ముగిసింది. ఇరువైపులా చర్చలుజరిపి రష్యాలో పొంచి ఉన్న అంతర్యుద్ధం ముప్పును తొల గించారు. అయితే ఈ తిరుగుబాటు ఎందుకు జరిగింది. అత్యంత విధేయుడైన ప్రిగోజిన్ ఎందుకిలా చేసారు? నాటో కూటమి ప్రలోభాలు ఉన్నాయా? అమెరికా నిఘా వేగులు వాగ్నార్ చీఫ్‌ను తమవైపు తిప్పుకుని తిరుగు బాటుకు రెచ్చగొట్టారా అన్నది ఇపుడు పుతిన్‌ను వేధి స్తున్న ప్రశ్నలు. చర్చల్లో భాగంగా వాగ్నార్ చీఫ్, ఇతర సేనలపై పెట్టిన కేసులన్నింటినీ ఉపసంహరించుకోవడంతోపాటు, రష్యావైపు కదిలిరాని సేనలకు అమెరికా రక్షణ కాంట్రాక్టుల్లో పాలుపంచుకునేందుకు అవకాశం కల్పిస్తారన్న ప్రతిపాదనలతో వాగ్నార్‌చీఫ్ కొంత మెత్తబడ్డారు. తమ సాయుధ తిరుగుబాటును ఉపసంహరించుకుంటు న్నట్లు ప్రకటించి మాస్కోవైపు వెళుతున్న తమ సేనల న్నింటినీ మళ్లీ ఉక్రెయిన్‌వైపు నడిపిస్తున్నట్లు స్పష్టం చేయడంతో ప్రస్తుతానికి రష్యాకు ఎదురయిన ముప్పు తొలగినట్లే ఉంది. ఆపత్సమయంలో పుతిన్ ఆప్త మిత్రుడి జోక్యం ఫలించడంతో రష్యాప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. వాస్తవానికి ఈనెల మధ్యస్తం నుంచే వాగ్నార్ తిరుగుబా టుకు ప్రణాళికలు వేసినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం అమెరికా సిఐఎ ముందే పసిగట్టి పెంటగాన్‌కు నివేదికలు కూడా అందించింది. అణ్వాయుధ నిల్వలు దండిగా ఉన్న రష్యాకు ఈ తిరుగుబాటు మరింత ముప్పు తెస్తుందని సిఐఎ నివేదించింది. అటు రష్యా అధ్యక్షుడు, ఇటు వాగ్నార్ చీఫ్ ఇపుడు ఎక్కడ ఉన్నారన్న సమాచారం కూడా ఎవ్వరికీ తెలియడంలేదు. స్వాధీనం చేసుకున్న రోస్తోవ్, ఒరెనెజ్ నగరాలను వీడి వెళ్లినా ఈ బెలారస్ ప్రతిపాదనలపై రష్యా అధ్యక్షుడిపరంగా ఎలాంటిప్రకటన రాలేదు. బెలారస్ అధ్యక్షభవనం నుంచి వెలువడిన ప్రకటనను చూస్తే రష్యాలో రక్తపాతం నివారించేందుకు రష్యా సార్వభౌమత్వం పరిరక్షణకు ప్రిగోజిన్ కట్టుబడి ఉన్నా రని, అందువల్లనే తిరుగుబాటు ప్రక్రియ విరమించేందుకు అంగీకరించారని ఆ ప్రకటన సారాంశం. అయితే అధికా రికంగా రష్యావైపునుంచి రావాల్సిన ఈ ప్రకటన అటుగా రాకపోవడంతో ఇపుడు మళ్లీ మరోముప్పు ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా నిలిచిన వాగ్నార్‌లో ఎక్కువ మంది జైళ్లలో ఉన్న ఖైదీలే. యుద్ధతంత్రంలో నైపుణ్యం ఉన్న రష్యా రక్షణరంగ మాజీలు కూడా వాగ్నార్‌లో చేరారు. లొంగిపోవాలని, దేశద్రోహులను క్షమించ బోమని, కఠినాతి కఠినంగా శిక్షిస్తామని పుతిన్ టివిలో ప్రసంగిస్తూ హెచ్చరికలు జారీచేసినా తాము లొంగిపోయే పరిస్థితి రాదని, రష్యాకు కొత్త అధ్యక్షుడు వస్తారని చెపుతూ తమ దాడులు మాస్కోవైపు ఉంటాయని స్పష్టంచేసిన వాగ్నార్‌చీఫ్ హెచ్చరికలు ఇపుడు పుతిన్‌కు అంతర్గత సంక్షోభాన్ని తెచ్చిపెట్టాయి. ఉక్రెయిన్ నగరాలపై బాంబులు కురిపించిన రష్యా ఇపుడు సొంత నగరాలపైనా దాడులుచేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వాగ్నార్‌సేనలను కట్టడిచేసేందుకు వొరొనెజ్‌లోని ఆయిల్ రిఫైనరీ, డిపోపై బాంబు దాడులుచేయాల్సివచ్చింది. ఉక్రెయిన్ సరిహద్దు నగరాలనుంచి రష్యావైపు దూసు కువచ్చిన వాగ్నార్‌సేనలు ఏకంగా రాజధాని మాస్కోవైపే ఫోకస్ పెంచాయి. ఇది సైనిక తిరుగుబాటు కాదని, న్యాయంకోసం చేస్తున్న మార్చ్ అని పేర్కొంటూ ప్రిగోజిన్ పుతిన్‌పై తన లక్ష్యాలను సాధించే దిశగా దూసుకు వచ్చాడు. ఇక రష్యాను కట్టడిచేయడానికి విధేయులనే ప్రయోగించాలన్న వ్యూహం ఎవరిది? అగ్రరాజ్యాలు, అభి వృద్ధి చెందిన దేశాల హస్తం ఉందా? నాటో పరోక్ష మద్దతు ఉందా? అన్నదే ఇపుడు తేలాల్సి ఉంది. రెండు దశాబ్దాలనుంచి పుతిన్‌కు వీరవిధేయుడిగా ఉన్న వాగ్నార్ చీఫ్ ఇపుడు హఠాత్తుగా రష్యా అధ్యక్షుడిపైనే తిరుగు బాటు ప్రకటించారంటే పుతిన్‌పై నెలకొన్న అసమ్మతి ప్రభావమా లేక ఉక్రెయిన్‌లో తమ సేనలపై రష్యా మిలి టరీ ప్రయోగించిన క్షిపణిదాడులకు ప్రతీకారమా అన్నది తేలాల్సి ఉంది. అమెరికా ఆంక్షలు కూడా ఉన్న ప్రిగోజిన్ కు ఇవేమీ అసలుపట్టవు. అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌కు అనుకూలంగా ప్రచారంచేయించింది కూడా ప్రిగోజిన్ అన్న ప్రచారం ఉంది. అమెరికా ఉక్రెయిన్ పై రష్యా ప్రకటించిన యుద్ధంలో పాల్గొన్న వాగ్నార్‌సేనలకు యుద్ధసామగ్రి ఇవ్వకపోవడం వల్లనే తమ సైనికులు చనిపోతున్నారని ధ్వజమెత్తారు. రష్యా రక్షణశాఖ తమ సైన్యంపైనే క్షిపణి దాడులుచేస్తోందని ప్రతీకారం తప్పదని చేసిన హెచ్చరికలే ఇపుడు తిరుగుబాటు రూపంలో కార్యరూపంలోకి వచ్చాయి. ఇదే ఇపుడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు తన వీరవిధేయుడినుంచే ముప్పు తెచ్చిపెట్టింది. ఎట్టకేలకు బెలారస్ జోక్యంతో రష్యా ఇపుడు అతిపెద్ద సాయుధ తిరుగుబాటు ముప్పును అధిగమించినట్లయింది.

పావురం కోసం డేగ పొంచివున్నట్లు
మృత్యువు మనకోసం పొంచి ఉంది.
కనుక ఇప్పుడు, ఈ క్షణంలో
చేయవలసిన మంచిపని చెయ్యి.
వాయిదా వేయకు.



కబీర్

కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి
చేసుకున్న ఖర్మమేమి? మధురభాష
వల్లనే మర్యాద వస్తుంది.



కరుణశ్రీ

## ప్రజావాక్కు

### ప్రబలుతున్న వ్యాధులు!

రాష్ట్రవ్యాప్తంగా అతిసార, జ్వరం, జలుబు, దగ్గు, ఊపిరితిత్తుల వ్యాధులతో ప్రజలు ఆస్పత్రులకు పోటెత్తుతున్నారు. పారిశుధ్యలోపంతో పరిస్థితి రోజురోజుకి తీవ్రమవుతోంది. డ్రైన్లు, మురికినీటి కాలువలు వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయాయి. వర్షాలు పడుతుండటంతో ఎక్కడినీరు అక్కడేనిలిచి దుర్గంధం వెదజల్లుతున్నాయి. మరోవైపు నాసిరకం మద్యం సేవించి దినసరికూలీలు, రెక్కాడితేకానీ డొక్కాడని అభాగ్యులు కాలేయ జబ్బులతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగినంతమంది వైద్యులు, మందులు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వంయుద్ధప్రాతిపదికన ఆస్పత్రుల్లో లోపాలను గుర్తించి పేద ప్రజలకు అవసరమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సంపూర్ణ సంక్షేమ దీక్ష- జగనన్న సురక్ష

నేడు ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించిన రాష్ట్రవ్యాప్త కార్యక్రమం జగనన్నసురక్ష రూపుదాల్చిన ఒకఉత్తమమైన ఆలోచన. ప్రజలకు సంక్షేమం అందించడంలో నెలకొల్పిన కొత్త ఒరవడి. సంక్షేమఫలాలు అర్హులందరికీ అందేలా చూడడం గొప్ప ప్రయత్నం. అనర్హులకు పథకాలు అందినా పర్వాలేదు. కానీ ఒక్కఅర్హుడికి కూడా ఏపథకమూ దూరం కారాదన్నది మానవీయ ఆలోచన. అనర్హులకు పథకాలు చేరితే డబ్బు నష్టమే కానీ అర్హుడికి పథకందూరమైతే ఆ పథకానికిఅర్థం లేకుండాపోతుంది. సాధారణంగా ఏపథకాలైనా ఒక డెబ్బైశాతం విజయవంతం అయితే పూర్తి విజయంగా లెక్కలు వేస్తారు. మిగతా ముప్పైశాతం వైఫల్యాన్ని కప్పి పుచ్చేస్తారు. దానివల్ల పేరుగొప్ప పథకాలు కూడా వాస్తవానికి పూర్తిగా న్యాయం చేయకుండాపోతాయి. జగన్ ఈ విషయంలో లబ్ధిదారులవైపు నుంచి ఆలోచించబట్టే ఇంత మంచి కార్యక్రమం వాస్తవ రూపం దాల్చబోతోంది. జగన్ ఈ విషయంలో లబ్ధిదారులవైపునుంచి ఆలోచించబట్టేఇంత మంచి కార్యక్రమం వాస్తవ రూపం దాల్చబోతోంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు సత్వరమే ప్రవేశపెట్టాలి. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ అత్యంత అవశ్యకత. రాష్ట్రపతిగా ఉన్నతస్థానంలో ద్రౌపది ముర్ము ఉంది. కేంద్రప్రభుత్వం ఈ బిల్లును ఉభయ సభల్లో ప్రవేశపెట్టి రాష్ట్రపతితో ఆమోదముద్ర వేయించడం మంచిది. అన్ని రాజకీయ పార్టీలు దీనికి సహకరించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### కౌన్సెలింగ్ తేదీ ప్రకటించాలి

ఈఎపిసెట్ ఫలితాలు జూన్14న విడుదలైనప్పటికీ కౌన్సెలింగ్ తేదీపై స్పష్టత రాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. కౌన్సెలింగ్‌లో మంచి కళాశాల రాదేమో అనే ఉద్దేశంతో కొంతమంది ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తీసుకున్నారు. అక్కడ జులైనెలలో తరగతులు ప్రారంభం కానున్నాయి. తరగతులు ప్రారంభం అయ్యేలోపు కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిస్తే బాగుంటుంది. గత యేడాదికంటే 28 రోజులు ముందే ఫలితాలు వచ్చాయి. కొవిడ్ మూలంగా గత మూడేళ్లుగా విద్యాసంవత్సరం ఆలస్యంగా నడుస్తోంది. ఈ సారైనా సకాలంలో పూర్తి చేయాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి అన్ని రాష్ట్రాలకు సూచించింది. కానీ మన రాష్ట్ర ఎంసెట్ విషయంలో మాత్రం అధికారులు నిర్లిప్తంగా ఉండటం విద్యార్థులు, తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది.

-మణిదీప్ పద్మనాభుని, ఊటుకూరు

### సుమోటోగా స్వీకరించాలి

సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అక్రమాలు, ప్రజాధనం వృధాలు, వివక్షత, సామాజిక నష్టం, హింస, మోసపూరితం, నమ్మకద్రోహం, ఆధిపత్యం వంటి అంశాలలో సంబంధిత బాధితులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోని సందర్భంలో న్యాయస్థానాలు సుమోటో కేసుగా తమ దృష్టికి వచ్చిన అంశాలు పరిగణించి బాధితులకు బాసటగా నిలవాలని పేద ప్రజలు కోరుకుంటున్నారు. కొన్నిసార్లు బాధితులు ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తున్నది. కనుక బాధితులకు న్యాయం జరిగేలా ఫిర్యాదు అందిన వెంటనే ఆ కేసును సుమోటోగా స్వీకరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ప్రజలు గుణపాఠం చెప్పేనా!

తండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బుల కోసం, ఆస్తుల కోసం పిల్లలు ఎగబడతారు. నావంటె నావని కొట్టుకు చస్తారు. ఈ పిల్లల కన్నా తెలంగాణలో బిఆర్‌ఎస్, బిజెపిల తీరు చాలా కష్టంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ సంపాదించి ఇచ్చిన తెలంగాణ మాదంటే మావని ఆ రెండు పార్టీలు తన్నుకు చస్తున్నాయి. అధికారం నిలుపుకొనడం కోసం ఒకరు అధికారం పొందడం కోసం మరొకరు. అయితే బిజెపికి తెలంగాణలో అధికారం పొందే అర్హత ఏమాత్రం లేదు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాదకద్రవ్యాల రుగ్మతను అరికట్టలేమా?

జాతీయ కార్యాచరణ ప్రణాళిక, ఎన్.ఎపిడిడిఆర్ పథకం కింద యువత, మహిళల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగ సమస్యను అరికట్టడానికి నిరంతర సమన్వయ చర్యలు తీసుకుంటుంది. మాదకద్రవ్యాల బాధితులకు చికిత్స అందించడమే కాకుండా, నివారణ కొరకు అవగాహన పెంపొందించడం, వ్యసనం నుండి బయటపడేందుకు పునరావాస కేంద్రాలు, డి అడిక్షన్ కేంద్రాలు నెలకొల్పింది. అలాగే యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో నషాముక్త్ భారత్ అభియాన్‌ని 272 జిల్లాల్లో ప్రారంభించింది. అంతేకాకుండా మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్న వారిని ఉక్కుపాదంతో అణచి వేస్తుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత అవశ్యకం. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ మాదక ద్రవ్యాలు తీసుకొనే అలవాటు నుండి తప్పించలేవు. బాధ్యతగల పౌరులుగా ప్రజలందరూ సహకరించాలి.

డి.జె.మోహనరావు

ముంబై కోట్ల విలువైన 3.32 కిలోల బ్లాక్ కొకైన్ అహ్మదాబాద్ విమానాశ్రయంలో స్వాధీనం, మేఘాలయలో 15 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత, కొకైన్‌తో సినీ నిర్మాత అరెస్ట్, హిందూ మహాసముద్రంలో 25వేల కోట్ల విలువైన భారీ డ్రగ్స్ స్వాధీనం, ఇటువంటి వార్తలు ఈమధ్యన తరుచుగా వింటున్నాం. అంటే వీటి విలువ ఎంత ఉంటుందో ఇట్టే ఊహించుకోవచ్చు. ఇవ్వన్నీ అక్రమ మార్గాలలో తరలిస్తున్న మాదకద్రవ్యాలే. గంజాయి, నల్లమందు, కొకైన్, మార్ఫిన్, హెరాయిన్, ఎల్ఎస్‌డి (లైసెర్జిక్ యాసిడ్ డైఈథాలమైడ్), బ్రౌన్‌షుగర్, ఎండిఎంఏ (మిథైల్ ఎనడయాక్సీ-మెథాంఫెటామైన్) వంటి వాటిని మాదకద్రవ్యాలు అంటారు. ఇవి సేవించడం వలన ఆరోగ్యపరంగా ఎన్నో అనర్థాలు, ఉండడం వలన ప్రపంచవ్యాప్తంగా నిషేధించారు. వీటిలో కొన్నింటిని వాసన చూడడం ద్వారా, మాత్రల రూపంలో కొన్ని, ఇంజెక్షన్ మార్గంలో మరికొన్ని తీసుకుంటారు. ఎక్కువ శాతం సంపన్నవర్గాల యువత వీటిని తీసుకుంటారు. ఎందుకంటే ఇవి అత్యంత ఖరీదైనవి. పేర్లు ఏవైనా ఇవన్నీ మెదడుపైన, కేంద్రనాడీ వ్యవస్థపైన ఉద్దీపన కలిగించి తక్షణ ప్రభావం చూపించి కొద్దిసేపు మత్తులో తెలియాడిస్తాయి. ఈ మత్తులో వీరు ఏమి చేస్తారోవారికే తెలియదు. ఇవి సేవించి వాహనాలు నడిపితే ప్రమాదానికి గురవుతారు. వారితోపాటుగా ఎదురుగా వస్తున్న వాహనాలకు కానీ లేదా పాదచారులకు కూడా ప్రమాదం కలిగించవచ్చు. మత్తులో అత్యాచారాలు చేయడానికి కూడా వెనుకాడరు. మొదట్లో సరదాగా తీసుకున్నవారు కొంత మందైతే కుటుంబ సంబంధ సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఒంటరితనం వల్ల తీసుకుంటారు. కొంత మంది జన్యుపరమైన సమస్యల వలనకూడా వీటికి అలవాటుపడతారు. కొన్ని రోజుల తరువాత ఇవి లేకపోతే జీవించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆత్మహత్యలు చేసుకొంటారు. ఇంకో కోణంలో విశ్లేషిస్తే ఇవి చాలా ఖరీదు. కొనడానికి తగినంత సొమ్ము లేకపోవడం వలన ఇంట్లో దొంగతనానికి పాల్పడతారు. లేదా ఇతర అరాచక పనులు చేసే వీలుంది. రౌడీలుగా, గూండాలుగా మారే అవకాశం ఉంది. ఈ మత్తుపదార్థాలు తీసుకునేవారిలో విపరీతమైన ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ఊపిరితిత్తులు, కాలేయం,గుండె, మెదడు, పనితీరులో మార్పువస్తుంది. జ్ఞాపకశక్తి కోల్పోతాడు. చేసే పని మీద ఏకాగ్రత కోల్పోయే ప్రమాదం ఉంది. ఐక్యరాజ్యసమితి విభాగం ఈ మధ్యన వరల్డ్ డ్రగ్‌రిపోర్ట్ (ప్రపంచ మాదకద్రవ్యాల నివేదిక) 2022ని విడుదల చేసింది. దీనిలో నివేదించిన వివరాల ప్రకారం పెద్దల కంటే యువకులే ఎక్కువ వాడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వీటిని వినియోగించే యువకుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. స్త్రీల కంటే పురుషులే ఎక్కువ తీసుకుంటున్నా కొన్ని రకాల మాదకద్రవ్యాల వినియోగంలో స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉండడం గమనార్హం. ఓపియాయిడ్స్, కొకైన్, గంజాయి



తీసుకుంటున్న వారిలో పురుషుల వాటా వరుసగా 85 శాతం, 73 శాతం, 70శాతం ఉండగా మిగిలిన వాటా స్త్రీలు తీసుకుంటున్నారు. 2020లో ప్రపంచవ్యాప్తంగా 15-64 ఏళ్ల వయస్సుగల 284 మిలియన్ల మంది డ్రగ్స్‌ను ఉపయోగించారు. ఇది గత దశాబ్దంలో 26శాతం పెరిగింది. యువత ఎక్కువగా డ్రగ్స్ వాడుతున్నారు. చాలా దేశాల్లో మునుపటి తరాలతో పోలిస్తే వినియోగ స్థాయి ఎక్కువగా ఉంది. అంతర్జాతీయ గణాంకాలు సాధారణంగా నాలుగు రకాల అక్రమ మాదకద్రవ్యాల సమూహాలపై దృష్టిపెడతాయి. 2020 సంవత్సరం మొత్తం జనాభాలో నాలుగు శాతం (209 మిలియన్లు) మంది గంజాయిని, 1.2శాతం (61 మిలియన్లు) ఓపియాయిడ్లను, 0.4 శాతం (21.5 మిలియన్లు) కొకైన్‌ని, 0.7 శాతం (34 మిలియన్లు) ఎ.టి.యస్ డ్రగ్‌ని తీసుకున్నట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికలో మనదేశంలో ఎంత మంది వీటికి లోనవుతున్నారో పొందుపరచకపోయినప్పటికీ 2020 సంవత్సరంలో 5.2టన్నుల ఓపియం, 0.7 టన్నుల మార్ఫిన్‌ని మన దేశానికి అక్రమంగా తరలిస్తున్నవారి నుండి అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఇంకా 3.8 టన్నుల హెరాయిన్‌ని సీజ్ చేసినట్లు పేర్కొంది. భారతదేశం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా తీవ్రమైన సవాలును ఎదుర్కొంటోంది. ఇది మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు, భద్రతను ప్రభావితం చేస్తుంది. దీనికి కారణం భారతదేశం రెండు ప్రధాన మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేసే ప్రాంతాలైన గోల్డెన్ క్రెసెంట్ (ఇరాన్-అఫ్ఘానిస్థాన్-పాకిస్థాన్) గోల్డెన్ ట్రయాంగిల్ (థాయిలాండ్-లావోస్, మయన్మార్) మధ్యఉంది. అయితే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ప్రకారం గత మూడు సంవత్సరాలలో నల్లమందు, గంజాయి సాగు విస్తీర్ణంలో 89వేల ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో నాశనం చేయబడింది. ఇవి అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మణిపూర్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, త్రిపురలో ఉన్నాయి. కోటి రూపాయలకుపైగా విలువైన 6.7లక్షల కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌సిబి తెలిపింది. గడిచిన మూడేళ్లలో స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌లో 3000కోట్ల హెరాయిన్, ఓపియం, గంజాయి, కొకైన్, మెథాంపిటమైన్, ఎండిఎంఏ, కెటామైన్ మొదలైనవి ఉన్నాయి. ఈ మధ్య ఢిల్లీలో జరిగిన మాదకద్రవ్యాల వ్యాప్తి నిరోధానికి రాష్ట్ర, కేంద్రపాలిత స్థాయిలో టాస్క్‌ఫోర్స్ అధిపతుల మొదటి సమావేశంలో అమిత్‌షా గారు 2047 సంవత్సరంనాటికి మాదకద్రవ్యరహిత దేశంగా భారత్ ఉండబోతుందని తెలిపారు. సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వశాఖ యువత,మహిళలో మాదకద్రవ్యాలు దుర్వినియోగాన్ని నిరోధించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తుంది. అందులో భాగంగా జాతీయ కార్యాచరణ ప్రణాళిక, ఎన్.ఎపిడిడిఆర్ పథకం కింద యువత, మహిళల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగ సమస్యను అరికట్టడానికి నిరంతర సమన్వయ చర్యలు తీసుకుంటుంది. మాదకద్రవ్యాల బాధితులకు చికిత్స అందించడమే కాకుండా, నివారణ కొరకు అవగాహన పెంపొందించడం, వ్యసనం నుండి బయటపడేందుకు పునరావాస కేంద్రాలు, డి అడిక్షన్ కేంద్రాలు నెలకొల్పింది. అలాగే యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో నషాముక్త్ భారత్ అభియాన్‌ని 272 జిల్లాల్లో ప్రారంభించింది. అంతేకాకుండా మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్న వారిని ఉక్కుపాదంతో అణచి వేస్తుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత అవశ్యకం. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ మాదక ద్రవ్యాలు తీసుకొనే అలవాటు నుండి తప్పించలేవు. బాధ్యతగల పౌరులుగా ప్రజలందరూ సహకరించాలి. ●

# రాజకీయ క్షేత్రాన్ని ప్రక్షాళన చేయాలి

డాక్టర్ వేదాంతం హరికుమార్

గత దశాబ్దికాలంగా దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులను గమనించినప్పుడు ముఖ్యంగా ఎన్నికల సందర్భంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడాన్ని గమనించవచ్చు. 1990 దశకంలో ఎన్నికల ప్రధానాధికారిగా టిఎన్ శేషన్ పనిచేసిన కాలంలో ఉన్న చట్టాలు అధికారాలతోనే ఎన్నికల నిర్వహణకు జవసత్వాలను నింపి రాజకీయ పార్టీలకు సవాలు విసిరినటువంటి చరిత్ర భారతదేశంలో ఉంది. చదివే విద్యార్థి ప్రతిభను బట్టి ఏ పాఠశాలలో చదివినా మంచి మార్కులు వచ్చినట్లు, ప్రతిభావంతుడైన ఉపాధ్యాయుడు కుగ్రామంలో పని చేసినా తన సేవలు విద్యారంగానికి దోహదపడినట్లు, అధికారంలో కొనసాగిన ఒక అధికారి సమర్థవంతుడైతే విధి నిర్వహణతో పాటు అదనపు సేవలను ప్రజలకు అందించినట్లు ఎన్నికల నిర్వహణ అధికారి సమర్థుడు నిబద్ధత కలవాడు, రాజకీయ పార్టీలకు లొంగనివాడు అవసరమైతే పదవిని తృణప్రాయంగా వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే ఎన్నికల క్షేత్రంలో సంస్కరణలు సాధ్యమవుతాయి. రాజకీయ రంగంలో అవినీతినిఅంతం చేయడానికి ఆస్కారం ఉంటుంది. కానీ దానికి భిన్నంగా గత పది సంవత్సరాలుగా భారతదేశ వ్యాప్తంగా మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఎన్నికలంటే డబ్బు, ఎన్నికలంటే మద్యం, ఎన్నికలంటే కులసమీకరణాలు, ఎన్నికలంటే ఓటర్లకు తాయిలాలు, ప్రలోభాలు వాగ్దానాలు, నగదు బదలీలు, మద్యం పంపిణీలు అనే దుస్సంప్రదాయం బలపడడానికి కారణం నేటి పాలకుల తప్పిదమే అని చెప్పకతప్పదు. రాజకీయ అధికారాన్ని శాశ్వతం చేసుకునే క్రమంలో రాజ్యాంగబద్ధ సంస్థలను బలహీనపరచడం ఎప్పుడైతే ప్రారంభమైందో అప్పటి నుంచి ఆస్థానంలో ఉన్న అధికారులు కూడా ప్రభుత్వాలకు తలవంచే వాళ్లు, లొంగిపోయే వాళ్లు కావడం చివరికి ప్రజలను లంచాలు తీసుకునే అవినీతిపరులుగా ముద్రించడానికి కారణమైనది. తమ గెలుపు కోసం పోటీ ప్రపంచంలో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి, ప్రత్యామ్నాయం లేని పరిస్థితిలో తమ మేనిఫెస్టోలో పని విధానంలో ప్రతిభను చూపకుండా కేవలండబ్బుతో ఓట్లను కొనుగోలు చేయాలనే అత్యాశ నేడు ప్రజలను బిచ్చగాళ్లు, బానిసలుగా మార్చిన విషయం గమనించాల్సిన అవసరం అందరిపైన ఉన్నది. ఓటు హక్కు విషయంలో మాత్రమే అందరికీ సమానం అని ఆర్థిక అంతరాలు అసమానతలు వివక్షత విషయంలో భిన్నత్వం కొనసాగడాన్ని సహించని అంబేద్కర్ అవినీతి, అక్రమాలు, పేదరికం, నిరుద్యోగం, అసమానతలను అదుపు చేయడానికి సామాన్య ప్రజలకు ఓటుహక్కును ఆయుధంగా ఇవ్వడంతోపాటు కొన్ని జాగ్రత్తలు కూడా తెలియచేయడం జరిగింది. ఓటు హక్కు ద్వారా పోరాడి రాజకీయ పార్టీలను ఓడించి నచ్చిన ప్రభుత్వాన్ని తెచ్చుకోవడం ద్వారా శాసనకర్తలుగా, యజమానులుగా ప్రభువులుగా మిగిలిపోవాలి. కానీ ఇచ్చిన ఓటును అమ్ముకొని శాశ్వతంగా బందీలుగా మారి యాచకులు బానిసలుగా మిగిలిపోతే దేశంలో నెలకొన్న అవినీతి కారకులు మీరే అవుతారు అని ప్రజలను హెచ్చరించడం నేటి సమకాలీన పరిస్థితులకు దర్పణం పడుతున్నది. తమ ఓటు హక్కు ద్వారా నచ్చిన పాలకులను ఎన్నుకున్నప్పుడు వారు నిబద్ధతగా, కాపలాదారులుగా, సేవకులుగా మిగిలిపోతారని అది చరిత్రలో నిలిచిపోవలసిన అవసరం అని మనం పై హెచ్చరిక ద్వారా గుర్తించవలసిన అవసరం ఉన్నది. ప్రజాధనాన్ని రోజురోజుకు కర్పూరంలా కరిగిస్తూ అప్పులను పెంచుతూ తలసరి అప్పును పెంచి కట్టబెడుతున్న పాలకుల తీరును ఏనాడైనా విచారించడం జరిగిందా? ఏ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పును ఆ ప్రభుత్వమే తీర్చాలనే వాదన ఇటీవలబలంగా వస్తున్నది. ఆ డిమాండ్‌ను అమలు చేసి తీరాల్సిన బాధ్యత అప్పుచేసిన వాళ్లపైన ఉన్నది అని గ్రహిస్తే మంచిది. అక్రమంగా సంపాదించిన డబ్బును రాజకీయ పార్టీలు ఓట్ల సందర్భంలో ఓటర్లకు ఇచ్చి బలవంతం చేసి నీతిపరులమని చెప్పుకునే విషయం అందరికి తెలుసుకదా! పాలకులపైన ప్రజల నిఘా నిరంతరం అవసరం. ●

# సంక్షేమానికి స్వర్ణ యుగమేనా?

డాక్టర్ తిరునహరి శేషు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 21రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం సంపన్న రాష్ట్రంగా ఎదిగిందని ఇక్కడ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని తెలంగాణ రాష్ట్రం సంక్షేమానికి స్వర్ణయుగమని తెలంగాణ ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుందని పదే పదే చెబుతున్న ప్రభుత్వ పెద్దల మాటలలో నిజం ఎంత వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం అంత అద్భుతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందా? పక్క రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ రాష్ట్రంలోకి రావాలనుకునే అంతగా అద్భుతమైన పథకాలు ఏమీ ఉన్నాయనే సందేహం కలగక మానదు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ సామాజిక భద్రతాపథకాలు ప్రారంభం ఘనంగానే ఉన్నాయి. కానీ ఆయాపథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనపడుతూనే ఉన్నది. 2023-24 బడ్జెట్‌లో సంక్షేమానికి 35వేల కోట్లరూపాయలు కేటాయిస్తే ఇదే ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా 40వేల కోట్ల రూపాయలు ఆర్జించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ప్రభుత్వ ఉద్దేశ్యాలను అర్థం చేసుకోవచ్చు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో నిధులు నీళ్లు నియామకాల విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయం ఉద్యమానికి తోవ చూపింది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలోని పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ ప్రధానమైన అవసరాలుగా మారిపోయాయి. ఉద్యమకాలంలో ఉద్యమనాయకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పేదల ఆత్మగౌరవం నిలబెట్టే విధంగా వారికి ప్రభుత్వమే పూర్తి ఖర్చులతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తామనే హామీ ఇచ్చింది. పేదలు వాళ్ల తిండి వాళ్లు తింటున్నారు. వాళ్ల గుడ్డ వాళ్లు కట్టుకుంటున్నారు. కానీ ఒక్క గూడు విషయంలోనే ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత 28లక్షలమంది ఇళ్లు లేని పేదలు తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కావాలని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకుంటే ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు కేవలం 2,72,763 మాత్రమే వీటిలో ప్రభుత్వ లెక్కల ప్రకారంగా పూర్తి చేసినవి 1,28,920 ఇళ్లు మాత్రమే ఈ పూర్తయిన ఇళ్లు కూడా పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందచేయలేదు. సిద్ధిపేట గజ్వేల్ సిరిసిల్లతోపాటు మంత్రుల నియోజకవర్గాలలో కొద్దిమంది పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల పథకంద్వారా లబ్ధిపొందారు. గత నాలుగు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లలో 48వేల కోట్ల రూపాయలను డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి కేటాయించారు. కానీ ఖర్చు చేయలేదనేది వాస్తవం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం వైఫల్యమైందనే అభిప్రాయం నుండి ప్రభుత్వ బయటపడటానికి పథకంలో మార్పులు చేస్తూ సొంత ఇంటిస్థలం ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షలరూపాయలు ఇస్తామనే ఎన్నికల హామీని విస్మరిస్తూ గృహలక్ష్మి అనే కొత్త పేరుని తీసుకొస్తూ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు మాత్రమే ఇస్తామని 2023-24 బడ్జెట్‌లో 12వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ నియోజకవర్గానికి మూడు వేల ఇళ్ల మంజూరు చేస్తామనే హామీ ఎన్నికల ఎత్తుగడగానే కనిపిస్తుంది. కానీ నిజంగా పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసే విధంగా లేదు. ఒక్కొక్క డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి 7 లక్షల 90వేల రూపాయల ఖర్చవుతుందనేది నిర్మాణరంగ నిపుణులు చెబుతున్న మాట. కానీ ఇప్పుడు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి ప్రతి యూనిట్‌కి మూడులక్షల రూపాయలు మాత్రమే ఇస్తే పేదవాడి సొంత ఇంటి కల ఏవిధంగా సహకారం అవుతుందో ప్రభుత్వమే చెప్పాలి. ఇందుకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకి 32లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులతోపాటు వివిధ వర్గాలకు ఇస్తున్న ఆసరా పెన్షన్ల విషయంలో కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం స్పష్టం అవుతుంది. రాష్ట్రంలో 44లక్షల 82వేల మందికి 2016 రూపాయల పెన్షన్ ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికల నేపథ్యంలో కొత్త పెన్షన్లు కార్డులు ఇస్తామని చెప్పింది. కానీ గత నాలుగు సంవత్సరాలుగా కొత్తరేషన్ కార్డులు గాని కొత్త పెన్షన్లు కానీ ప్రభుత్వం మంజూరు చేయలేదు. పెన్షన్ లబ్ధిదారుల అర్హత వయసును తగ్గిస్తూ 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా పెన్షన్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం పెన్షన్లకు బడ్జెట్లో నిధులు ఎందుకు పెంచలేదు. 14 లక్షల మంది కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా ఎలాంటి సమగ్ర సమాచారం లేకుండా 19 లక్షల ఆహార భద్రత కార్డులను తొలగిస్తే హైకోర్టు జోక్యం చేసుకొని కార్డులు తొలగించడానికి వీలులేదని ఆర్డర్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో అర్హత ఉన్న ప్రతివారికి 2024 జనవరి నుండి 3000 రూపాయల పెన్షన్ ఇవ్వబోతున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పెన్షన్ పెంచకపోగా భార్యకు పెన్షన్ ఇస్తే భర్తకు ఇవ్వరు అలాగే భర్తకి ఇస్తే భార్యకి ఇవ్వరు. ఇటీవల ముఖ్యమంత్రి వికలాంగులకు ఇచ్చే పెన్షన్‌ని వెయ్యి రూపాయలు పెంచారు కానీ వృద్ధులకు ఇచ్చే పెన్షన్ 3000 రూపాయలకు ఎందుకు పెంచలేదు. పేద ప్రజల సామాజిక భద్రతకు ఇచ్చే పెన్షన్లపైన కార్డులపైన ఆంక్షలు పెడతారు కానీ రైతుబంధు పథకం ద్వారా భూస్వాములకు సాగులో లేని భూమికి కూడా లక్షల రూపాయల రైతుబంధును ఎలాంటి ఆంక్షలులేకుండా ఇస్తారు. పేదలకు ఇస్తున్న పెన్షన్ కూడా సకాలంలో అందించరు. సూర్యాపేట జిల్లాకు చెందిన ఓ పేదవాడు తన పెన్షన్ పొందడానికి మూడు కిలోమీటర్లదూరం నడిచి వెళ్లి వడదెబ్బ కొట్టి మరణించిన సంఘటన ఇటీవలనే జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 52శాతం బల హీనవర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా వారికోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాలకు కూడా సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. 2023-24లో 2,90,396 కోట్ల రూపాయల బడ్జెట్‌లో బిసి సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించింది. కేవలం 6229 కోట్ల రూపాయలు మాత్రమే అంటే మొత్తం బడ్జెట్‌లో 2.1శాతం నిధులను మాత్రమే బిసి సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టిన అన్ని బడ్జెట్‌లలో బిసి సంక్షేమానికి మూడు శాతం కంటే తక్కువ నిధులనే కేటాయించి బిసి సంక్షేమాన్ని విస్మరించారు. బిసి కార్పొరేషన్‌కి ఎంబిసి కార్పొరేషన్‌కి ప్రతి బడ్జెట్లో నిధులను తగ్గించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న 12 కుల ఫెడరేషన్లకి బడ్జెట్‌లో నామమాత్రంగానే నిధులు కేటాయిస్తున్నారు. బిసి వృత్తిదారులకు ఇచ్చే వ్యక్తిగత సబ్సిడీ రుణాలను రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత అటకెక్కించారు. అలాగే బిసి విద్యార్థులకు ఇచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులపై అనేక ఆంక్షలు పెట్టి బిసి విద్యార్థుల ఉన్నత చదువులపై ఆర్థికభారం మోపారు. గతంలో హామీ ఇచ్చిన బిసిసబ్‌ప్లాన్‌నీ కూడా అటకెక్కించడమే కాదు గొల్ల కురుమలను లక్షాధికారులను చేస్తామనే హామీ ఇచ్చి రెండో విడత గొర్రెల పంపిణీకి ప్రభుత్వానికి ఐదు సంవత్సరాల కాలంపట్టింది. అంటే బిసిల సంక్షేమంపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ బిసి కులవృత్తిదారులకు లక్ష రూపాయలు ఇస్తామనే కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 లక్షల 50 వేల దళిత కుటుంబాల సాధికారత కోసం ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల నగదు ఇచ్చే అతిపెద్ద నగదు బదలీ పథకాన్ని ప్రవేశపెట్టామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేకనే ఈ పథకం ప్రవేశపెట్టిన విషయం మర్చిపోకూడదు. ఈ పథకం ప్రవేశపెట్టి రెండు సంవత్సరాలు అయిన ఇప్పటి వరకు ఈ పథకం కింద లబ్ధిపొందింది కేవలం 38వేల దళిత కుటుంబాలు మాత్రమే. ఇదే రీతిగా అమలు చేస్తే రాష్ట్రంలో ఉన్న అన్ని దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరడానికి మరొక మూడు దశాబ్దాలు పడుతుంది. పేద ప్రజల మెరుగైన జీవన లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలు జరిగినప్పుడే తెలంగాణ ఒక అత్యున్నతమైన రాష్ట్రంగా నిలబడుతుంది. ●

విజయవాడ వార్త

# ‘ఉమ్మడి పౌరస్మృతి’ దేశానికి శ్రేయోదాయకం

గుంటూరు కల్చరల్, జూన్ 25, ప్రభాతవార్త : రాజకీయాలకతీతంగా దేశ హితం కోసం ఆలోచించే ప్రజలకు ఉమ్మడి పౌరసత్వం చట్టం ద్వారా అనేక రంగాల్లో పురోభివృద్ధి చెందుతుందని ప్రముఖ న్యాయవాది,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.భారత వికాస్ పరిషత్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో యూనిఫామ్ సివిల్‌కోడ్ అంశంపై స్థానిక సంగడిగుంట,గుంటూరు చలమయ్య,సాధు సుబ్రహ్మణ్యం జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో సదస్సు నిర్వహించారు.భారత వికాస్ పరిషత్ గుంటూరు శాఖ అధ్యక్షులు టిఎన్ రాజశేఖర్ సభకు అధ్యక్షత వహించగా న్యాయవాది జూపూడి రంగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలతో ప్రజల మధ్య అంతరాలు ఏర్పడిన నేపథ్యంలో దివంగత ప్రధాని వాజ్‌పాయ్ ఉమ్మడి పౌరసత్వం పై రాజ్యాంగ సమీక్షకు సంకల్పించారన్నారు.ప్రపంచంలోని అన్ని దేశాలు కామన్ సివిల్‌కోడ్ అమలు చేస్తున్నాయని ఒక్క భారతదేశంలోనే విభజించు పాలించు చట్టాలతో కాంగ్రెస్ పార్టీ కాలక్షేపం




చేసిందని విమర్శించారు.భారత రాజ్యాంగంలో ఎక్కడాలేని సంతుష్టి రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా “సెక్యులర్” పదాన్ని నాటి ప్రధాని ఇందిరాగాంధీ రాజ్యాంగబద్ధం చేసి మెజార్టీ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని దుయ్యబట్టారు.కామన్ సివిల్‌కోడ్ ద్వారా దేశ ప్రజల మౌలిక సామాజిక సమగ్రాభివృద్ధి కోరుకునే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కలుగుతుందని తెలియజేశారు.ప్రముఖ సామాజిక,రాజకీయ విశ్లేషకులు ఎస్‌వీ ఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కరోనా దేశ ప్రజల నిర్భయత్వాన్ని మరింతగా పెంచిందన్నారు.ప్రధాని మోడీ సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం భవిష్యత్తు సవాళ్ళను ముందుగానే గమనిస్తూ అభివృద్ధి పథంలో దూసుకువెళుతున్న వాస్తవాన్ని ప్రపంచ దేశాలు ఇప్పటికే గుర్తించాయని భారత ప్రజలు ఆ దిశగా రాజకీయాలకతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ బైరిశెట్టి మల్లికార్జునరావు మాట్లాడుతూ భారత వికాస్ పరిషత్ గత 6దశాబ్దాలుగా రాజకీయాలకతీతంగా దేశ అభ్యున్నతి కోసం కార్యక్రమాలు రూపొందించుకుని అమలు చేస్తుందని వివరించారు.కార్యక్రమంలో సేవా భారతి శ్రీవల్లి,అంకిత్ కుమార్ జైన్,సిహెచ్ చలమయ్య,రఘువీర్,భారత వికాస్ పరిషత్ సభ్యులు,పలువురు దేశభక్తులు తదితరులు

# శిశు సంరక్షణపై క్యాంపెయిన్

గుంటూరు, జూన్ 25, ప్రభాతవార్త : శిశు సంరక్షణ,శ్రేయస్సు విభాగంలో ప్రసిద్ధిచెందిన హిమాలయ సంస్థ శిశు సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది.విలువైన పితృత్వానికి మద్దతు ఇస్తూ వేడుక చేసుకోవలసిన ప్రాముఖ్యతకు పెద్దపీట వేసే లక్ష్యంతో హృదయాన్ని కదిలించే క్యాంపెయిన్‌ను ప్రారంభించింది.బ్రాండ్ ఆటోగ్రాఫ్ పేరిట ఒక ఆలోచనాత్మక వీడియోను ఈ సందర్భంగా ఆ సంస్థ విడుదల చేసింది.తండ్రి ప్రేమ,త్యాగాలు,పోరాటాలను చూపిస్తూ నాన్నంటే ఏమిటో చెప్పే సారాంశాన్ని అందంగా చిత్రీకరించారని హిమాలయా వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ బిజినెస్ హెడ్ ఎన్.వి.చక్రవర్తి పేర్కొన్నారు.

# దళితులను వేధించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయాలి

గుంటూరు, జూన్ 25, ప్రభాతవార్త : పోలీసు కేసులతో దళిత మహిళలను దారుణంగా వేధించి మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదుచేసి చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలని బాధిత మహిళలకు న్యాయం చేయాలని విసికే పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె.జయసుధ డిమాండ్ చేశారు.తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి చెందిన దళితులైన కొందరు మహిళలను ఒకకేసు విచారణ పేరుతో తీసుకొచ్చి చిత్తూరు జిల్లా పోలీసులు సెక్సువల్ హెరాస్‌మెంట్,వివిధ రకాల వేధింపులకు నిరసనగా చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని సోమవారం జరగనున్నట్లు తెలిపారు.ఈ ధర్నాకి తమిళనాడుకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు పలువురు విసికే పార్టీ అగ్రనేతలు హాజరుకానున్నారని కనుక ఆంధ్రప్రదేశ్‌లోని 26జిల్లాల్లోని విసికే పార్టీ నాయకులు,ప్రజాస్వామ్య వాదులు,ఉద్యమకారులు,ప్రజాసంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని విసికే పార్టీ ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు జయసుధ కోరారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రక్షణనిధి పరామర్శ

ఎ కొండూరు, జూన్ 25, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆదివారం ఎ కొండూరు మండలం కంభంపాడు దారి శివారు అట్లప్రగడ చీమలపాడు గ్రామాల్లో పార్టీశ్రేణులతో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కంభంపాడు గ్రామానికి చెందిన మేడిపల్లి రవీంద్ర, అట్లప్రగడ గ్రామానికి చెందిన పల్లెపోగు అశోక్ అనే యువకులు విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-3పై ఇటీవల రామన్నపాలెం స్టేజీ వద్ద బైక్‌కు కారు ఢీకొనడంతో మృతి చెందారు. అలాగే చీమలపాడు గ్రామానికి చెందిన తుళ్లూరు రామారావు అనే వ్యక్తి వరిపొల్లాల్లో ఇటీవల గేదెలు మేపుతుండగా పిడుగుపాటుకు



గురై మృతి చెందాడు. ఈ కుటుంబాలను ఎమ్మెల్యే రక్షణనిధి పరామర్శించి ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10వేలు చొప్పున తన వ్యక్తిగత సాయం అందచేసి ఓదార్చి, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, సర్పంచ్ కోట పుల్లమ్మ, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, మాజీ సర్పంచ్ దాసరి సతీష్, సర్పంచ్ కోలా శ్రీను, తిరువూరు నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు టి.సురేష్ వైసిపి సీనియర్ నాయకుడు సోలా వెంకట నరసింహారావు, పిఎసిఎస్ చైర్‌పర్సన్ గుర్రాల వెంకటరావు, చీమలపాడు సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో మారుతున్న లైఫ్ స్టైల్స్

గుంటూరు, జూన్ 25, ప్రభాతవార్త : నగరీకరణ నేపథ్యంలో యువత జీవన విధానంలో చోటుచేసుకున్న లైఫ్ స్టైల్స్‌కూడా రోజురోజుకి మారుతున్నాయి.భారతదేశంలో ఎక్కువమంది ఇష్టపడే ఫ్యాషన్ డెస్టినేషన్ లైఫ్ స్టైల్ ,ఫ్యాషన్ ఔత్సాహికులు,ట్రెండ్ సెట్టర్లకు 50శాతం వరకు అద్భుతమైన తగ్గింపుతో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సేల్ ఈవెంట్‌ను ప్రకటించింది.ప్రముఖ జాతీయ,అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్ల నుండి అత్యాధునిక స్టైల్ శ్రేణితో,సాటిలేని ధరలతో ఫ్యాషన్ ప్రేమికులు తమ వార్డురోబ్‌ను మహోన్నతంగా చేసుకోవడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని లైఫ్ స్టైల్ సేజ్ అంగీకరిస్తారుని భావిస్తునారు.

# 28న అవగాహన...లో విద్యుత్ చార్జీలపై చర్చ

గుంటూరు కల్చరల్, జూన్ 25, ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో భారీగా పెరుగుతున్న విద్యుత్ బిల్లులపై చర్చించేందుకు భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకునేందుకు విద్యుత్ వినియోగదారుల విస్తృత సమావేశం జూన్ 28 సాయంత్రం 5.30గంటలకు సంస్థ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారులపై,వివిధ రంగాల వినియోగదారులపై ప్రభుత్వం విపరీతమైన భారం మోపుతుందని కరెంటు బిల్లులు షాక్ కొడుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.యూనిట్లు తక్కువైన బిల్లు ఎందుకు వాచిపోతుందో తెలుసుకోవడానికి ప్రభుత్వానికి నిరసన తెలియజేయడానికి విద్యుత్ వినియోగదారులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని అవగాహన సంస్థ సభ్యులు తెలిపారు.

# తెనాలిలో భారీగా గంజాయి పట్టివేత

గుంటూరు క్రైమ్, జూన్ 25, ప్రభాతవార్త : గంజాయి అమ్ముతున్న నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన సంఘటన ఆదివారం తెనాలి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.ఈ మేరకు గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముద్దాయిలను హాజరు పరిచి ఎస్పీ వివరాలు వెల్లడించారు.గుంటూరు జిల్లా తెనాలికి చెందిన పోతార్లంక కిరణ్,మోపిదేవి

**నలుగురు నిందితుల అరెస్టు**
**-1.250 కిలోల గంజాయి,ద్విచక్ర వాహనం స్వాధీనం**
**- ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ వెల్లడి**

వెంకటసాయి,నీలం లీలా సాయితేజ,గొట్టిపాటి అక్షయ్ అనే నలుగురు ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసై ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయి అమ్మకంతో ఎక్కువగా డబ్బు వస్తుందని దురాలోచనలతో ఏకంగా అమ్మకాలపై ప్రత్యేక దృష్టి కొనసాగించినా పోలీసులు ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్ ఆదేశాల మేరకు,తెనాలి డిఎస్పీ జనార్ధనరావు గంజాయి అక్రమణ రవాణా వినియోగాన్ని



నియంత్రించే చర్యల్లో భాగంగా తెనాలి ఒన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో జూన్ 24వ తేది సాయంత్రం 6గంటల సమయంలో ఆర్టీసిబస్ డిపో దగ్గర గంజాయి అమ్మకాలు కొనసాగుతున్నాయన్నా పక్కా సమాచారంతో పోలీసులు వారిపై మెరుపుదాడి జరిపి వారి వద్ద నుండి 1.250కిలోల గంజాయి,ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు.ఈ గంజాయి ముద్దాయిలను పట్టుకొనుటలో ప్రతిభను కనబరిచిన తెనాలి డిఎస్పీ జనార్ధనరావును,సిబ్బందిని ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్ అభినందించారు.

# జూనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్ ‘కృష్ణా

గుంటూరు స్పోర్ట్స్, జూన్ 25, ప్రభాతవార్త : క్రీడా స్ఫూర్తి ప్రతిఒక్కరిలో ఉండాలని గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా అన్నారు.ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతున్న 1వ అంతర్ జిల్లాల జూనియర్ బాలుర బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తుందని వివిధ స్థాయిల్లో టోర్నమెంట్స్ నిర్వహిస్తుందన్నారు.బి.ఆర్.స్టేడియం అభివృద్ధికి కృషిచేస్తానని,ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు.ఫైనల్స్ విజేతగా నిలిచిన కృష్ణాజిల్లా జట్టుకు ఎమ్మెల్యే ముస్తాఫా ట్రోఫిని అందజేశారు.అనకాపల్లి-కృష్ణాజిల్లా జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో కృష్ణాజిల్లా జట్టు 42-35 స్కోర్ తేడాతో విజయం సాధించి ట్రోఫిని కైవశం చేసుకుంది.ఉదయం జరిగిన సెమీ ఫైనల్స్‌లో



అనకాపల్లి,కృష్ణాజిల్లాల జట్లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించి ఫైనల్స్‌కి చేరుకున్నాయి.తృతీయ స్థానానికి జరిగిన హోరాహోరీ పోటీల్లో నంధ్యాల జట్టు నెల్లూరు జట్టుపై 34-27స్కోర్ తేడాతో విజయం సాధించింది. కార్యక్రమంలో ఆక్టోపస్ ఎస్పీ ఎమ్ నాగేంద్ర,ఇంటర్నేషనల్ ప్లేయర్ ఎం.శ్రీకాంత్‌రెడ్డి,కార్పొరేటర్ రవికుమార్,ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.హరికృష్ణ,జనరల్ సెక్రటరీ కే.రాజేంద్రప్రసాద్,నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి టోర్నమెంట్ నిర్వాహకులు జి.వి.ఎస్.కృష్ణారెడ్డి,యరగాని శ్రీకృష్ణ,ఎమ్.భాగ్యలక్ష్మి,టి.గురునాధం,అమ్మిశెట్టి శంకర్,డిఎస్ఎ కోచ్ చావలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడులో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

ఎ కొండూరు, జూన్ 25, ప్రభాతవార్త :ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో తుఫాన్ వర్షకారణంగా పారిశుధ్యం లోపించడంతో గ్రామ సర్పంచ్ మోర్ల లక్ష్మి, సాంబశివరావు, పారిశుధ్య సిబ్బంది ద్వారా రోడ్లపై మురుగు నీరు, డ్రైన్‌లలో సిల్ట్ తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ గ్రామంలో ముఖ్యంగా నూజివీడు - గంపలగూడెం ఆర్ అండ్ బి రోడ్డుకు సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వరద నీరు కొన్నిచోట్ల ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారికి పక్కన నిల్వ ఉండటం తద్వారా పారిశుధ్యం లోపించి దోమలకు నిలయంగా మారడంతో అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉండటంతో సర్పంచ్ ముందుగా



ఆర్ అండ్ బి రహదారి చీమలపాడు గ్రామలో మెయిన్ జాతీయ రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే రోడ్డు ఇరుపక్కల కొన్ని చోట్ల డ్రైనేజి పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. అలాగే ఎలిమెంటరీ స్కూలు బజారు, అంగన్‌వాడీ స్కూల్ బజారు ఇంకా ఇతర అంతర్గత రహదారుల్లో ఉన్న డ్రైన్‌ల్లో పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. ఈ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పారిశుధ్య చర్యలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు, అలాగే దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ లక్ష్మి, సాంబశివరావు ‘ఆదివారం’ ప్రభాత‘వార్త’కు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎన్‌టిఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు గ్రామంలో ఫాగింగ్, జ్వరాల సర్వే నిర్వహించి మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చి ఆదుకోవాలని ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిఎం అండ్ హెచ్‌వోకు విజ్ఞప్తి చేశారు.

# హిమాలయా బేబికేర్ ఫాదర్స్‌డే

విజయవాడ, జూన్ 25, ప్రభాతవార్త : శిశు సంరక్షణ శ్రేయస్సు విభాగంలో ప్రసిద్ధి పొందిన బ్రాండ్ హిమాలయ బేబికేర్ విలువైన పితృత్వానికి మద్దతు ఇస్తూ వేడుక చేసుకోవలసి ప్రాముఖ్యతకు పెద్ద పీట వేసే లక్ష్యంతో హృదయాన్ని కదిలించే క్యాంపైన్‌ను ప్రారంభించింది. తల్లిదండ్రులందరికి పాదర్స్‌డే శుభాకాంక్షలు తెలుపుతూ బ్రాండ్ ఆటోగ్రాఫ్ పేరిట తండ్రి బిడ్డల మధ్య విడదీయలేని కచ్చితమైన అనుబందాన్ని ఆలోచనాత్మక వీడియోని విడుదల చేసిందని సంస్థ బిజినెస్ హెడ్ ఎన్‌వి చక్రవర్తి పేర్కొన్నారు.

# డ్రైనేజి నాలా పరిశీలించిన రైల్వే అధికారులు

గుంటూరు, జూన్ 25, ప్రభాతవార్త : గుంటూరు రైల్వే స్టేషన్‌లో అరుండల్‌పేట బ్రిడ్జి క్రింద డ్రైనేజి నాలాను పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు.అయితే వర్షాకాలం మొదలు



కావడంతో ట్రాక్ క్రింద నుంచి ప్రవహించే నాలాలు వర్షానికి ఓవర్ ఫ్లో అవ్వడం వల్లన ట్రైన్స్ రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందన్నారు.నాలాలో ఎటువంటి చెత్తాచెదారం పేరుకు పోకుండా చర్యలు తీసుకొని వాటి పూడికలు తీయించాలని సూచించారు.

# ‘పేదలకు సేవ చేయటంలోనే ఆత్మసంతృప్తి’

ఎ కొండూరు, జూన్ 25, ప్రభాతవార్త: పేదలకు సేవ చేయడం ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేశినేని ఫౌండేషన్ ట్రస్టీ చైర్మన్ కేశినేని శివనాథ్ (చిన్ని) మీడియా సమావేశంలో అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం సిఎంఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం ట్రస్ట్ తరపున ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొనడానికి మైలవరం విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావుకు కేశినేని ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ కేశినేని శివనాథ్ (చిన్ని) తదితరులకు తెలుగు



యువత అధ్యక్షుడు లంకా లితీష్ స్థానిక ఎఎంసి మార్కెట్ యార్డు వద్ద ఘన స్వాగతం పలికి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి మెయిన్ సెంటర్‌లో ఉన్న ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉమా మాట్లాడుతూ కేశినేని శివనాథ్ (చిన్ని) తన ట్రస్ట్ ద్వారా పేదలకు అనేక సేవా కార్యక్రమాలు, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం శివనాథ్ (చిన్ని) సేవా భావానికి ఉదార స్వభావానికి దాతృత్వానికి అవధులు లేవని, సేవే పరమావధిగా పనిచేయడం ద్వారా (చిన్ని) పేద ప్రజల మనస్సులో దేవుడిలా గూడుకట్టుకున్న గొప్ప మానవత అని ఉమా చిన్ని సేవలను కొనియాడారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపులు, కిడ్నీ రోగులకు ఆర్థిక సాయం, ఉచితంగా మందులు ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నిని లంకా సతీష్ ట్రస్ట్ ద్వారా ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలను విస్తృతపర్చి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయిన సేవకు చిన్ని అధిక ప్రాధాన్యం ఇవ్వడం నిజంగా చిన్ని పూర్వజన్మ సుకృతమని లంకా లితీష్ అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు జంపాల సీతారామయ్య, మైక్ బాబూరావు,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభమైన భాగవతా పారాయణం

గుంటూరు కల్చరల్, జూన్ 25, ప్రభాతవార్త : శృంగేరి శారదా పీఠాధిపతుల ఆశీస్సులతో అష్టోత్తర శత భాగవత పారాయణ సప్తాహ ప్రవచన జ్ఞానయజ్ఞం సంపత్‌నగర్ శ్రీ శారదా పరమేశ్వరీ దేవస్థానంలో ఆదివారం ప్రారంభమైంది. గురువందనం, విఘ్నే శ్వరపూజ, పుణ్యాహ వాచనం, రక్షాబం ధనం,దీపారాధన వంటి కార్యక్రమాలు జరిగాయి.విష్ణుభట్ల ఆంజనేయ చయనులు నిర్వాహణలో జరిగిన ఈ కార్యక్రమాలను ఆలయ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు పర్యవేక్షించారు.

# సీనియర్ సిటిజన్స్‌లో జోష్ నింపిన ఘంటసాల గానహేళ

**తెనాలి, జూన్ 25, ప్రభాత వార్త :** సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నెలవారి సమావేశాన్ని ఆదివారం స్థానిక కవిరాజా పార్కులోని సినియర్ సిటిజన్స్ సమావేశ మందిరంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మువ్వా సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ నెలలో జన్మదినోత్సవం జరుపుకుంటున్న సీనియర్ సిటిజన్స్ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడంతో పాటుగా మృతి చెందిన సీనియర్ సభ్యులకు నివాళి అర్పించారు. అనంతరం మధుర గాయకుడు వెంపటి సత్యనారాయణ కరోటిక్ ట్రాక్‌పై ఘంటసాల ఆపాతమధుర గేయాల సంగీత కార్యక్రమాన్ని నిర్వహించగా సీనియర్ సిటిజన్స్ సభ్యులు ఘంటసాల గాన హేళలో ఓలలాడారు. సభ్యులు కోరిన ఘంటసాల పాటలను సత్యనారాయణ తమదైన పందాలో ఘంటసాలను గుర్తు చేస్తూ ఆలపించిన తీరు సభికులను అలరించింది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతడాక్టర్ అయినాల మల్లేశ్వరరావు ఘంటసాల పాటల మాధుర్యంతో పాటు పాటల అర్థాన్ని వివరించి తమ ఉనికిని చాటుకున్నారు. అనంతరం గాయకుడు సత్యనారాయణను దుశ్శాలువలతో, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ సిటిజన్స్ సభ్యులు పాల్గొన్నారు.




# ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తాం

## మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

**భట్టిప్రోలు, జూన్ 25, ప్రభాత వార్త :** రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలను తీర్చేందుకు చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామం పెదపాలెంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ళ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ వెలుగులు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డిదేనన్నారు. లబ్ధిదారులు సమస్యలు తీర్చేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5.30కోట్ల మందికి పౌర సేవలు అందుతున్నాయో లేదో తెలుసుకుంటారన్నారు. 1.60కోట్ల కుటుంబాలను అధికారులు, వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు కలిసి సమస్యలు తెలుసుకుంటారన్నారు. వేమూరు నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందడంలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. దీని కోసం ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజు ఐదు మండలాల్లో జరిగే కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొంటానని తెలిపారు. కేవలం సంక్షేమ పథకాలు ప్రకటించి ఊరుకోకుండా వాటి అమలు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని అన్నారు. ఇచ్చిన హామీలన్ని అమలు చేసిన తర్వాత ఓట్లు అడుగుతామని చెప్పిన జగనన్న ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేశారన్నారు. చంద్రబాబులా మాయమాటలు, గ్రాఫిక్స్ కబుర్లు కాకుండా ప్రతి గడపకు సంక్షేమం అందిస్తున్న గొప్ప పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిదన్నారు. అందరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకుని సంక్షేమ లబ్ధి పొందాలని కోరారు. కార్యక్రమంలో పెదపులివర్రు పంచాయితీ ప్రెసిడెంట్ నీలా రమేష్, ఎంపీపీ దావూరి లలితకుమారి, నాగమల్లేశ్వరరావు, జడ్‌పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి, బాలాజీ, కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం, పిచ్చయ్యశాస్త్రి, నీల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# శత వసంతాలు జీవించడం గొప్ప వరం

**తెనాలి, జూన్ 25, ప్రభాత వార్త :** మండలంలోని కొలకలూరు గ్రామానికి చెందిన శతాధిక సంవత్సరాలు జీవించిన వృద్ధురాలు ఆనందమ్మ మృతి చెందిన క్రమంలో ఆమె సంస్మరణ సభ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, తాడికొండ వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్‌లు పాల్గొని శతాధిక సంవత్సరాలు జీవించిన ఆనందమ్మకు నివాళులర్పించారు. 100సంవత్సరాలకు పైగా జీవించడం అనే విషయం సామాన్యమైనది కాదని, అదో గొప్ప వరమని అన్నారు. అనంతరం ఆమె చిత్రపటం చింత పువ్వులుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎపిపిలు సుద్దపల్లి సుకుమార్, పరిశపోగు సునీల్, గుంటూరు, నర్సరావుపేట ఎపిపిలు మురళి, విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ లీగల్ అడ్వైజర్ గుంటూరు కృష్ణ, న్యాయవాది సుద్దపల్లి మురళీధర్, వైసిపి సీనియర్ నాయకులు సుద్దపల్లి నాగరాజు, వ్యవసాయ శాఖ ఎడిలు అమలకుమారి, ప్రవీణ్, జాస్మిన్, విజయవాడ ఆర్టీసి డిప్యూటీ డిజిఎం సుధాకర్, విశ్రాంత తహశీల్దార్ రామారావు, విశ్రాంత పంచాయితీ అధికారి యోహాను, ఉన్నం లక్ష్మయ్య, ఉన్నం రాజ్‌కుమారి, తదితరులు పాల్గొన్నారు.




# తెనాలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు 108సైకిళ్ళు పంపిణీ

**తెనాలి, జూన్ 25, ప్రభాత వార్త :** జిల్లా వ్యాప్తంగా రోటరీ క్లబ్ భాగస్వామ్యంతో చదువుకునే విద్యార్థినులకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన క్రమంలో తెనాలిలో స్థానిక రోటరీ క్లబ్ నిర్వాహకులు ఈదర వెంకట పూర్ణచంద్, జి.వి.నారాయణ పర్యవేక్షణలో 108సైకిళ్ళు ఆదివారం ఎంపిక చేసిన విద్యార్థినులకు పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి ఈదర పూర్ణచంద్ మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ సహకారంతో జిల్లాలో 3,150మంది విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ చేపట్టగా గుంటూరు పట్టణంలో 2,700సైకిళ్ళు ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలలో చదివే విద్యార్థినులకు పంపిణీ చేశారని ఇందులో భాగంగానే తెనాలి రోటరీ క్లబ్ సౌజన్యంతో తెనాలి మున్సిపల్ పరిధిలోని రూరల్ గ్రామాలు కఠెవరం, బుర్రిపాలెం, దుగ్గిరాల మండలం ఈమని గ్రామాలకు చెందిన పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు 108సైకిళ్ళను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇందుకు గాను రూ.6లక్షల48వేలు సైకిళ్ళ కొనుగోలుకు వినియోగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి ప్రసాద్, ఈదర శ్రీనివాస్, నల్లూరి వెంకటేశ్వరరావు, కారుమూరి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# 27న తెనాలిలో ఇస్కాన్ సంప్రదాయ జగన్నాథ రథయాత్ర

**తెనాలి, జూన్ 25, ప్రభాత వార్త :** శతాబ్దాల కాలం నుండి భారతదేశంలో పూరీలో వేంచేసియున్న జగన్నాథుడి రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందనిశ్రీ కృష్ణుడు, బలరాముడు, సుభద్రలతో ఎంతో వైభవంగా నిర్వహించే రథయాత్ర ప్రాధాన్యత క్రమంలో తెనాలిలో కూడా ఇస్కాన్ సంస్థ నిర్వహణలో రథయాత్రను ఈనెల 27న ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకు లు సింహ గౌరదాస్ ఆదివారం మీడియాకు తెలిపారు. విశిష్టతను సంతరించుకున్న జగన్నాథ రథయాత్ర ముఖ్య ఉద్దేశ్యం కృష్ణభగవానుని మన హృదయాల్లోకి ఆహ్వానిస్తూ చేసే ధ్యానమని ఇస్కాన్ సంస్థాపక ఆచార్య ప్రభుపాదుల వారు తెలిపారు. ఆధ్యాత్మిక జీవితం యొక్క నిజమైన ఉద్దేశ్యం ఏమిటి, దేముడు తనను తాను మనకు బహిర్గతం చేయడానికి మన హృదయాన్ని తగిన నివాసంగా మార్చడం మన హృదయాల్లో కామక్రోధ అసూయ అహంకారం, దురాశ వంటి భ్రాంతిని నుండి విముక్తి కల్పించడం భగవత్‌తత్వ లక్షణమన్నారు. ఇస్కాన్ రథయాత్ర పట్టణ పురవీధుల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శివాజీచౌక్‌లో ప్రత్యేక పూజలతో కార్యక్రమం ప్రారంభమవుతుందని సాయంత్రం 8గంటలకు కన్యకాపరమేశ్వరి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయని భక్తులు యావన్మంది ఈ ఉత్సవాలకు ఆహ్వానితులేనన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మంగళగిరి, జూన్ 25, ప్రభాతవార్త :** రాష్ట్ర బిజేపి పిలుపుమేరకు (సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం) కార్యక్రమాన్ని తాడేపల్లి పట్టణంలోని తాడేపల్లి టౌన్ అధ్యక్షులు కాకుమాను భాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి టంకాశాల ఈశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో నులకపేట, ఇండస్ట్రీయల్ కాలనీ, మార్కండేయ నగర్‌లలో 18,52,53బూతుల్లో ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ "9" సంవత్సరాల పరిపాలనలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించిన నిధులు, సేవలు గురించి ఇంటింటికీ వెళ్ళి కరపత్రం ఇస్తూ, స్టిక్కర్లు ప్రతి ఇంటికి అంటించి ప్రధాని నరేంద్ర మోడీ కి ఎందుకు సపోర్ట్‌చేయాలో వివరిస్తూ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ పాల్గొని నరేంద్ర మోడీ కరోనా టైమ్‌లో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 28.5లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా పేదలకు గృహాలు, రైతులకు చేయూత, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, రాష్ట్ర రహదారులు ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమానికి తాడేపల్లి బిజేపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




# విద్యార్థిని షణ్ముఖి కి జాతీయస్థాయి అవార్డు

**తాడేపల్లి, జూన్ 25, ప్రభాతవార్త :** ఈనెల 16నుంచి విజ్ఞాన్ యూనివర్సిటీలో జరుగుతున్న సాంస్కృతిక పోటీల్లో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో బిఎ ఎల్ఎల్‌బి ప్రథమ సంవత్సరం చదువుతున్న జె.షణ్ముఖి జాతీయ స్థాయి అవార్డును సొంతం చేసుకొని రికార్డు సృష్టించిందని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ ఆంధ్రా ఎన్‌సిసి బెటాలియన్‌కు చెందిన జె.షణ్ముఖి గత పది రోజులుగా విజ్ఞాన్ యూనివర్సిటీలో ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ అనే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా జాతీయస్థాయిలో సాంస్కృతిక పోటీలను నిర్వహించారని తెలిపార. ఈ పోటీలకు దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్లు పెద్దఎత్తున పాల్గొని పోటీ పడ్డారని తెలిపారు. అయితే కూచిపూడి నృత్య ప్రదర్శనలో కెఎల్‌యు విద్యార్థిని జె.షణ్ముఖి అత్యంత ప్రతిభ కనబరిచి ఆహుతులను ఆకట్టుకుని ప్రథమస్థానంలో నిలిచింది. దీంతో ఎన్‌సిసి గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్ షణ్ముఖికి అవార్డును ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రొవైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి విభాగాధిపతి సలహాదారులు డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ హాబీబుల్లాఖాన్, హ్యాపీక్లబ్ ఇన్‌చార్జ్ ఆర్ సుభాకర్‌రాజు, 25వ ఆంధ్రా ఎన్‌సిసి బెటాలియన్ కల్నల్ ఎస్.సిద్ధు, సుబేదార్ మేజర్ విజయ్ మోహిత్, సమన్వయకర్త జి.చంద్రశేఖర్ తదితరులు షణ్ముఖిని అభినందించారు.



# త్రీటౌన్ పరిధిలో పేకాట స్థావరంపై దాడి

**తెనాలి, జూన్ 25, ప్రభాత వార్త :** త్రీటౌన్ పరిధిలోని సుల్తానాబాద్ ఏరియాలో పేకాట ఆడుతున్నట్లుగా లభించిన సమాచారం మేరకు ఆదివారం త్రీటౌన్ ఎస్ఐ విజయ్‌కుమార్ తమ సిబ్బందితో కలసి కాళీ గృహంలో పేకాట ఆడుతున్న 10మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.72,050లు నగదును స్వాధీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరేకంగా వ్యసనాలకు బానిసలై పేకాటను ప్రోత్సహించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

# జలగం రామకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన సేవలు

**తెనాలి, జూన్ 25, ప్రభాత వార్త :** కృష్ణాజిల్లా వైఎస్ఆర్ సిపి ట్రేడ్ యూనియన్ కో ఆర్డినేటర్ జలగం రామకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో కుర్రా శ్రీను పర్యవేక్షణలో రైల్వే స్టేషన్ వద్ద వికలాంగులకు, వృద్ధులకు, నిరాశ్రయులుకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ఫాస్టర్స్ డైరెక్టర్ మనోరంజని మాట్లాడుతూ వెలమయువత రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాజిల్లా వైఎస్ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ కో ఆర్డినేటర్ జలగం రామకృష్ణ జన్మదినోత్సవాన్ని నిరాదారుల సేవలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అందిస్తున్న సేవలను రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయల్, బొమ్మి నాగిరెడ్డి, షేక్ మీరావలి, వాసు, పెసర్లంక రమణ, ఎల్‌బిసి చిన్ని తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి కేసులో ముద్దాయిలకు కౌన్సిలింగ్

**తెనాలి, జూన్ 25, ప్రభాత వార్త :** చెడు సహవాసాలు, వ్యసనాల కారణంగా గంజాయి విక్రయాలు వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి సమాజంలో తమ ఉనికిని కోల్పోయే వారు ఎంతో మంది ఉన్నారని పద్ధతి మార్చుకుని మంచి జీవితం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని త్రీటౌన్ సిఐ ఎస్.రమేష్‌బాబు అన్నారు. గంజాయి కేసులో ముద్దాయిలతో ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్‌లో సిఐ రమేష్‌బాబు మాట్లాడుతూ జీవితంలో సత్‌ప్రవర్తన కలిగి ఉండటం ద్వారా లభించే మంచి ఫలితాలు జీవితాన్ని ఉన్నతంగా పెంచుతాయన్నారు. చెడు వ్యసనాలతో గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలైతే భవిష్యత్ అందకారం అవుతుందని, పద్ధతి మార్చుకుని భవిష్యత్‌ను సక్రమంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. అలా కాకుండా వ్యసనాలకు అంకితమైతే కఠిన చర్యలు తప్పవని గంజాయి ముద్దాయిలకు, పాత నేరస్తులను ఉద్దేశించి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.విజయ్‌కుమార్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# బాపూజి వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట, జూన్25, ప్రభాతవార్త:** వైసిపి యువనాయకులు, శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ తనయుడు మర్రి శ్రీనాథ్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని బాపూజి వృద్ధాశ్రమంలో కేక్ కట్‌చేసి అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ముందుగా బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శ్రీనాద్ పేరుమీద ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమాలలో వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి వాసు, గేరా లింకన్, బైరా వెంకటకోటి, చాపలమడుగు గోవర్ధన్, సాతులూరి కోటి, వేజర్ల కోటేశ్వరరావు, ఇమ్మడి జానకీపతి, ఎంవి రత్నారెడ్డి, గ్రంధి ఆంజనేయులు, దశరథరామయ్య, మస్తాన్, అంజిరెడ్డి, వెంకటరామిరెడ్డి, సుభాని, శరత్‌చంద్, దాసు, శ్యాం, జమీర్, హమద్, వెంకట్రావు, మహబుల్లా, పోతరం మస్తాన్, శరత్, ప్రతాప్, జిలాని, నరేంద్ర, సోంబాబు, అప్పాపురం గోపి, బషీర్, సుబ్రహ్మణ్యం, విజయ్, అజారుద్దిన్, రాజేష్ పాల్గొన్నారు.



# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూన్25, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 60మంది బ్రాహ్మణ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ5వేల వంతున మొత్తం రూ3లక్షలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం పట్టణంలోని నారా ఫౌండే షన్ కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డి సాంబశివరావు, వెంకటరామిరెడ్డి, కే సధాశివరావు, జి రామారావు, కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాసరావు, కె శ్రీనివాసరావు, గంజి మోహన్, డి కోటేశ్వరరావు, యం సుధాకరశర్మ, సాంబశివరావు, బి శ్రీనివాసరావు, గాలం కోటేశ్వరరావు, దివ్వెల వెంకటరత్నం, పొన్నం రామాంజనేయులు, షేక్ అబ్దుల్ మజీద్, కె వసంత్, శివశంకర్, ఖాజావలి, సురేష్, పుల్లగూర సునీల్, భక్తవత్సలం, పండు శ్రీను, సురేష్‌కుమార్, రోశయ్య, భార్గవ్, మీరావలి, హరిబాబు, పోపూరి రాఘవయ్య, నాగబైరు శ్రీరామమూర్తి, కల్లూరి శ్రీరాములు, బత్తినేని గణేష్ పాల్గొన్నారు.



# 32వ వార్డులో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

**చిలకలూరిపేట, జూన్25, ప్రభాతవార్త:** ఒక్కఛాన్స్ అనిచెప్పి అధికారంలోకి వచ్చి అబద్ధపు వాగ్దానాలు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఇనగంటి జగదీష్‌బాబు అన్నారు. పట్టణంలోని 32వ వార్డులో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించి అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసిసెల్ అధ్యక్షుడు అవ్వారు బసవయ్య, వార్డు టిడిపి నాయకులు ఇనగంటి బెంజిమెన్, దామర్ల చిరంజీవి, పంచుమర్తి నాగేశ్వరరావు, జి సుబ్బారావు, దామర్ల పోలయ్య, అవ్వారు ఏకాంబరం, కె వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# చరిత్రలో మాయని మచ్చ కాంగ్రెస్‌పార్టీ విధించిన ఎమర్జెన్సీ

**చిలకలూరిపేట, జూన్25, ప్రభాతవార్త:** చరిత్రలో మాయనిమచ్చ కాంగ్రెస్‌పార్టీ విధించిన ఎమర్జెన్సీ అని బిజెపి ఓబిసి కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 1975 జూన్ 25వ తేదిన అప్పుడు ప్రధాన మంత్రిగా ఉన్న ఇందిరాగాంధి ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించి అనేకమంది జర్నలిస్ట్‌లను జైలులో పెట్టించారని, విపక్షాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీ ముఖ్య నాయకులపై అక్రమకేసులు బనాయించి జైలులో నిర బ్బందించారని తెలిపారు. ప్రజలకు నిజాలు తెలియకుండా వారి గొంతు నొక్కివేశారని, ఈ విధంగా తన అధికారం నిలుపుకోవడం కోసం అధికారం దుర్వినియోగం చేసి 1977 మార్చి 21వతేదీవరకు ఎమర్జెన్సీని కొనసాగించారని, ఈ కాలంలో అనేకమంది అమాయకులను దారుణంగా హింసించి చంపారని ఆయన తెలిపారు. చరిత్రలో జరిగిన ఈ సంఘటనను యువత తెలుసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పోతవరం సుభాని, అల్లాభక్షు, గుమ్మా బాలకృష్ణ, జె రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తరహాలో రాష్ట్రంలో ప్రతి రైతుకు ఎకరానికి రూ10వేలు సాగుసాయం అందించాలి

**చిలకలూరిపేట, జూన్25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తరహాలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎకరాకు రూ10వేలు సాగు సాయం అందించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీనుంచి ప్రతి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన రైతు సమ్మేళన కార్యక్రమంలో జరిగిన నిర్ణయాల ఆధారంగా రైతు పోరాటాలకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈసమావేశంలో రైతు సంఘం ఏరియా అధ్యక్షులు చంద్ర కొండలరావు, సంఘనాయకులు పి లక్షాధికారి, జి వెంకట్రాయుడు పాల్గొన్నారు.



# గణపవరం 3వ వార్డులో పర్యటించిన జిల్లా కార్యదర్శి రాజారమేష్


**నాదెండ్ల, జూన్25, ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో గణపవరం 3వ వార్డులో ఆదివారం జనసేన గుంటూరు జిల్లా ఉమ్మడి కార్యదర్శి తోట రాజారమేష్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ప్రజలను అడిగి సమస్యలన్నింటిని తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీలో ఎవరైనా మరణిస్తే దహనస oస్కారాలు చేసుకొనడానికి స్మశానవాటిక లేకపోవడం వలన 5కిలోమీటర్లు వెళ్ళి వేరొకచోట కార్యక్రమాలు చేసుకోవలసి వస్తుందని వార్డు ప్రజలు వాపోయారు. స్థానికంగా ఉన్న కౌన్సిలర్‌కానీ, అదికారపార్టీ నేతలు గానీ, వార్డు వాలంటీర్లు కానీ ఈ సమస్యలను పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. అదేవిధంగా వార్డులో మంచినీటి సమస్యకూడా తీవ్రంగా ఉందని, మంచినీటిని డబ్బులు వెచ్చించి కొనుక్కోవలసిన పరిస్థితి నెలకొన్నదని వారు ఈ సందర్భంగా తెలిపారు. చిలకలూరిపేటను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న మంత్రి గణపవరం3వ వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సుభాని, షేక్ మునీర్ హసన్, ఎం యోబు, సాంబశివరావు, వెంకటస్వామి, సూర్య, వెంకట్, శ్రీను, సాయి, వెంకటేష్, గోపి, వార్డు నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.



# పురాతన గృహాల పరిరక్షణచేస్తే..పర్యాటకులకు కనువిందే

## ..పర్యాటక శాఖ పర్యవేక్షించాలంటున్న పలువురు

**యడ్లపాడు, జూన్ 25, ప్రభాతవార్త :** రాజులు నడయాడిన గడ్డ కొండవీడు..నాడు శ్రీ కృష్ణదేవరాయలు పరిపాలనలో కాలంలో కీర్తి ప్రతిష్టలు మార్మోగిన ప్రాంతము నేడు రాజులు లేక రాజ్యాలు లేక శిథిలావస్తకు చేరిన పురాతన కట్టడాలు..నేలకొరిగిన ప్రసిద్ధి చేందిన దేవాలయాల నమూనాలు..నాటి రాజుల రహస్య మార్గాలు ఒకటేమిటి చెప్పుకుంటూ పోతే కొండవీడు చేంతాడు అన్న సామెతగా పోతూనే గత చరిత్ర ఉంటుంది. అటువంటి చరిత్ర కలిగిన కొండవీడు ప్రాంతములోని కొండవీడు కొండలలో నాటి రాజుల రహస్యమార్గాలను, గుహలను గుర్తించి వాటిని పరిరక్షించితే నేటి తరానికి నాటి రహస్యమార్గాలు చూసే అవకాశం..మరియు పర్యాటకులకు కనువిందు కలిగే మహాభాగ్యం కలుగుతుందని పలువురు అశాభావం వ్యక్తపరుస్తున్నారు. నాటి రహసమార్గాలను నేడు మనం పరిశీలిస్తే అవి దుర్భరమైన రాతి కట్టడాల సముదాయాల మధ్య రాజుల రహస్య మార్గాలు చారిత్రాత్మక ప్రాశస్త్యాన్ని కలిగి ఉన్నాయి. నాడు ఈ సొరంగ మార్గాల ద్వారా రాజులు వారి అంతరంగీకులు నిత్యం రాకపోకలు నిర్వహిస్తూ ఉంటారని, అత్యవసర సమయాలలో వీటిని ఎక్కువ ఉపయోగ కరంగా ఉంటాయని, యుద్ధాల సమయంలో ఈ మార్గాల ద్వారా పయనిస్తూ ఎప్పటికప్పుడు గూడా చారులు తమ సమాచారాన్ని త్వరితగతిన చేరవేస్తూ ఉంటారని పూర్వీకులు తెలుపుతుంటారు. యడ్లపాడు మండల పరిధిలోని కొండవీడు గ్రామ సమీపాన 150మీటర్ల ఎత్తులో ఉన్న గృహాలయం ముందు భాగం ఉన్న మండపం ప్రస్తుతం శిథిలావస్థలో మరియు 10అడుగుల వెడల్పు, 10అడుగుల ఎత్తున లోపలి భాగమంతయూ నునుపుగా, కొంతభాగం మెట్ల దారి, లోపలికి వెళ్ళే కొద్ది చీకటి, సొరంగంలా ఉంది. ఈ మార్గం గుండా రాజప్రసాదంలోకి దగ్గర మార్గమని అంటున్నారు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిని కొండవీడు నేడు కళావిహీనమైనది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఎంతో కళానైపుణ్యంతో రూపుదిద్దుకున్న కట్టడాలు కూలిపోతూ సంపద మట్టి పాలవుతున్నాయి. కొండవీటి రెడ్డి రాజులు ఆనాడు కళలను బాగా పోషిస్తూ ప్రోత్సహించిన కారణంగానే అపురూప కళాఖండాలు, దేవతా విగ్రహాలు, కళాత్మక కట్టడాలు, గృహాలయాలు ఈ ప్రాంతములో అనేకంగా ఉన్నాయి. పర్యాటకులను ఇవి ఎంతగానో అకర్షించుతున్నాయి. వీటి పరిరక్షణ బాధ్యతను పురావస్తు శాఖ మరియు పర్యాటక శాఖ సంయుక్తంగా పరిరక్షణ చేపట్టితే నేటి తరానికి ప్రత్యక్షంగా చూసే అవకాశం లేకపోలేదు.



# మాట ఇచ్చాం...సామాజిక భవనం నిర్మిస్తున్నాం

**- 87 శాతం ప్రజలకు నేరుగా ప్రభుత్వ లబ్ది- రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు**

**- రూ.25 లక్షలతో సామాజిక భవన నిర్మాణం : నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు**

**రాజుపాలెం, జూన్ 25 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో సామాజిక భవనం నిర్మిస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాట నెరవేర్చుకుంటూ ఎంపీ నిధులు రూ.25 లక్షలతో ఇక్కడ సామాజిక భవనం నిర్మాణానికి భూమి పూజ చేశామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం రాజుపాలెం మండలం ఆర్ఆర్ సెంటర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో



నరసరావుపేట పార్లమెంట్‌సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మీరు ఇక్కడ ఇళ్ళు నిర్మించుకోవడం జరిగిందని, ఆయనను గుండెల్లో పెట్టుకున్నారని ఆయన త్వరాత జగన్‌మోహన్‌రెడ్డి చక్కటి పరిపాలన అందిస్తున్నారని ఆయనను గెలిపించే బాధ్యత మీదన్నారు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత మాదని వివరించారు. 87 శాతం మంది ప్రజలు సంతృప్తికరంగా, ప్రభుత్వానికి అండగా ఉన్నారని వివరించారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అదృష్టం మేరకు పని చేస్తుందని ప్రజా ప్రతినిధులను అనునిత్యం ప్రజల మధ్య వచ్చేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారని వివరించారు. సామాజిక భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ సభ్యులు దొంతిరెడ్డి సునీతరెడ్డి, సర్పంచ్ పులిబండ్ల అశోక్, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే శంకరరావు పరామర్శ

**క్రోసూరు, జూన్ 25 ప్రభాతవార్త :** క్రోసూరు గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త షేక్.సుభాని (40) ప్రమాదవశాత్తు చెరువులో పడి ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సుభాని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సుభాని మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.



# బస్సుయాత్రను విజయవంతం చేయాలి

**: నాగోతు శౌరయ్య**

**నకరికల్లు, జూన్ 25 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు నాగోతు శౌరయ్య ఆదివారం విజ్ఞప్తి చేసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పల్నాడు జిల్లాలో జరగనున్న బస్సు యాత్రసోమవారం ప్రారంభమవుతుందన్నారు. యాత్రలో పార్టీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని తెలిపారు. పార్టీ ఆధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో మినీ మేనిఫెస్ట్ అన్ని వర్గాల ప్రజల చెంతకు తీసుకువెళతామని అన్నారు. బస్సు యాత్రలో ప్రజలకు టిడిపి ఇస్తున్న భరోసాను వివరించటంతో పాటు అధికార పార్టీ గడిచిన నాలుగేళ్ల కాలంలో తీసుకున్న ప్రజావ్యతిరేక విధానలు ఎత్తిచూపుతామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతికేతతో ఉన్నారని పేర్కొన్నారు. రాబోమే ఎన్నికలలో ప్రజల అభిమానం పార్టీకి ఓట్ల రూపంలో వచ్చేందుకు పార్టీ శ్రేణులు నిర్వహించే కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా పార్టీ ఉపాధ్యాక్షులు నాగోతు శౌరయ్య విజ్ఞప్తి చేసారు.



# దాతల సహకారంతో తహసీల్దార్ కార్యాలయానికి ఇన్వర్టర్

**మాచర్ల, జూన్ 25 ప్రభాతవార్తః** శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యాన పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయానికి ఇన్వర్టర్‌ను అందజేశారు. సేవా సమిత అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి ఈ ఇన్వర్టర్‌ను తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్‌కు అందించారు. రామాంజిరెడ్డి, రఘురామిరెడ్డిలు ఇందుకు సహకరించినట్లు గోవిందరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో లాలుసాహెబ్, వెంకటేశ్వరరెడ్డి, గాజుల నరసింహారావు, నాసరయ్య పాల్గొన్నారు.



# మాచర్ల రైలుపై సంతకాల సేకరణ

**మాచర్ల, జూన్ 25 ప్రభాతవార్తః**
మాచర్ల నుంచి గతంలో నడిచిన రైలు గానీ, జనరల్ కోచ్ రైలును గానీ ఏర్పాటు చేయాలని ప్రజల




నుంచి ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఎగ్జిబీషన్ గ్రౌండ్ వద్ద మన మాచర్ల - మన రైలు పేరిట ఈ కార్యక్రమం జరిపారు. ప్రస్తుతం నడుస్తున్న రైలులో వసతులు లేకపోవడం, కనీసంగా వాష్‌రూం సదుపాయం లేకపోవడంతో ఈ కార్యక్రమం చేపట్టారు.

# పేదల మనిషి మస్తాన్ కన్నుమూత

**గురజాల, జూన్ 25 ప్రభాతవార్తః** పేదల మనిషిగా పేరొందిన గురజాల పట్టణానికి చెందిన హైనా మస్తాన్ ఆదివారం అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. దశాబ్దాల పాటు ఎన్నో ఉద్యమాల్లో కీలకంగా ఈయన వ్యవహరించారు. ఎన్ఆర్‌సీ వ్యతిరేక ఉద్యమం, గురజాల మెడికల్ కళాశాల ఉద్యమం, పల్నాడు జిల్లా సాధన ఉద్యమంలలో కీలకపాత్ర పోషించారు. మస్తాన్ మృతి బాధాకరమని పలువురు కన్నీటి పర్యంతమవుతూ సంతాపం వ్యక్తం చేశారు. కాగా మస్తాన్ అంత్యక్రియలు నరసరావుపేట సమీపంలోని తురకపాలెంలో నిర్వహించనున్నారు.



# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో బాలభాను విద్యార్థుల ప్రతిభ

**కారంపూడి, జూన్ 25 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కారంపూడి ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశ పరీక్షలో స్థానిక బాలబాను విద్యార్థులు 1, 4, 6 ర్యాంకులు సాధించినట్లు కరస్పాండెంట్ సీహెచ్ శివానందరావు ఆదివారం తెలిపారు. పరీక్షలకు పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు హాజరుకాగా మొదటి ర్యాంకు బత్తుల వినీల్, నాలుగో ర్యాంకు సానియా మీర్జా, ఆరో ర్యాంకు పెళ్లూరి రాధాకృష్ణ సాధించారు. మిగిలిన ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. నాదెండ్లలో ఉన్న నైస్ విద్యాసంస్థ నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశ పరీక్షలో బాలభాను పాఠశాలకు చెందిన కోరే అజయ్‌కుమార్ అర్హత సాధించి ప్రతిభను కనబరిచారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఖరీఫ్ సాగుకు రైతులను సన్నద్ధం చేయడంలో ప్రభుత్వం విఫలం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, జూన్25, ప్రభాతవార్త:**
ఖరీఫ్ సాగుకు రైతులను సన్నద్ధం చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. ఆదివారం తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంటల సాగపై ప్రభుత్వానికి కనీసం ప్రణాళిక కూడా లేదని ఎద్దేవా చేశారు. అన్నదాతలకు అవసరమైన అన్నిరకాల సేవలు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెపుతుందని, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే భిన్నంగా కనిపిస్తుందని అన్నారు. రైతులు అడిగే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులోలేక అలంకారప్రాయంగా మారాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రైతులకు అవసరమైన రకాలేవి ఆర్‌బికె ద్వారా ఇవ్వడంలేదని, ఇచ్చిన కాసిని కూడా అధికారపార్టీకి చెందిన వారికే అందుతున్నాయని విమర్శించారు. రైతులు నల్లబజారులో అధిక ధరలకు కొనుక్కోవలసిన పరిస్థితి నెలకొనిఉన్నదని ప్రత్తిపాటి అన్నారు. రైతు భరోసా కేంద్రాలలో అన్నదాతలకు అరకొరగా విత్తనాలు, ఎరువులు అందించడం మినహా రైతులకు ఉపయోగపడే సేవలు ఏమి అందడంలేదని తెలిపారు. సాగుసమయానికి విత్తనాలు ఎరువులు అందుబాటులో లేనప్పుడు రైతు భరోసా కేంద్రాలతొ ప్రయోజనం ఏమిటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణని ప్రభుత్వం గాలికి వదిలివేసిందని, రైతులకు వ్యవసాయ సలహాలు, సూచనలు, పధకాలపై అవగాహనకూడా కల్పించలేకపోయారని ఆరోపించారు. జూన్ నెలనుంచి ఆగస్ట్‌వరకు రైతులకు కావలసిన విత్తనాలకు డిమాండ్ ఉంటుందని, అవసరమైన వాటిని అందించలేకపోతున్నారని ప్రత్తిపాటి అన్నారు. డిమాండ్‌ని బట్టి వ్యాపారులు సీజన్‌లో విత్తనాలు, ఎరువుల ధరలు అమాంతం పెంచేస్తున్నారని వివరించారు. నకిలి విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలని, రైతులకు అవసరమయ్యే విత్తన రకాలను ఆర్‌బికెల ద్వారా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.



# గణపవరంలో టిడిపి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

**నాదెండ్ల, జూన్25, ప్రభాతవార్త:** గణపవరం గామంలో 3వ వార్డులో మాజీమంత్రి ప్రత్తిపాటి ఆదేశాలమేరకు మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో వివరాలను వివరించారు. ముఖ్యంగా నిరుద్యోగులకు రూ3వేలు భృతి, 18నుండి 59 సంవత్సరాల మహిళలకు నెలకు రూ 1500, ఆర్‌టిసి బస్‌లలో మహిళలకు ఉచిత ప్రయాణం , ప్రతి ఇంటికి నీటి కనెక్షన్, ప్రతి రైతుకు సంవత్సరానికి రూ20వేలు ఆర్థిక సహాయం, పరిశ్రమలు, కంపెనీలద్వారా 5 సంవత్సరాలలో 20లక్షల మంది యువతకు ఉద్యోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి కోటి, ఆర్ మధు, రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, మురళి, సుభానీమేస్త్రి, వెంకటేష్, యల్లయ్య, మునెయ్య, చంద్రం, కోటి, రమేష్, అచ్చయ్య, శివరాం, స్వాములు, చందు, చంద్రారావు, దేవదానం, రామారావు, నరేంద్ర, సాధిక్, జంపని అనీల్, దుర్గా, బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.





# ఓయాసిస్ ఆధ్వర్యంలో 18మంది విద్యార్థులకు ఆర్ధిక సహాయం

**చిలకలూరిపేట, జూన్25, ప్రభాతవార్త:**
ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పండరీపురంలో ఉన్న కెజె ఆసుపత్రి ఆవరణలో ఆదివారం జరిగిన సమావేశంలో 18మంది విద్యార్దులకు ఒక్కొక్కరికి రూ 7వేల వంతున రూ1.26లక్షలు ఆర్ధిక సహాయాన్ని సంస్థ అధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అందచేశారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన శారదా హైస్కూల్, మురికిపూడి హైస్కూల్, బొప్పూడి హైస్కూల్, పసుమర్రు హైస్కూల్, గణపవరం హైస్కూల్, సందెపూడి హైస్కూల్, ఆర్‌వియస్ హైస్కూల్, పురుషోత్తమపట్నం హైస్కూల్‌కు చెందిన విద్యార్దులకు ఈ సహాయాన్ని అందించారు. సంస్థ సభ్యులైన జాష్టి ప్రమీల, కారుమంచి శివరావు, బి సుబ్బారావు (బాపట్ల) గంజి చెంచుకుమారి, డాక్టర్ జయమ్మ, నారాయణమూర్తి, ఎన్ ఇందిర, కరణం విజయ, ఎండి కరీమా మరియు ఓయాసిస్ సభ్యుల సహకారంతో సేకరించిన సహయాన్ని విద్యార్దులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా లక్కీ రోడ్‌లైన్స్ అధినేత ఎండి యూసఫ్ ఆలీ పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ విద్యార్దులు జీవితంలో అభివృద్దిని సాదించాలంటే ఒక లక్ష్యం ఉండాలని, కృషి పట్టుదల ఉంటే అసాధ్యమైనది ఏమీలేదని తెలిపారు. ఇకముందు కూడా విద్యార్దులు ఏలాంటి సహయాన్ని అయినా ఓయాసిస్ చేస్తుందని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ సభ్యులు ఎండి కరీమ, కరణం విజయలక్ష్మి, కోలా విజయలక్ష్మి, పి లక్ష్మిరాజ్యం, మారెళ్ల ఇందిర, తూబాటి నాగమల్లేశ్వరి, దండా విజయశ్రీ, రాణెమ్మ, పి రమాదేవి, సంధ్య, కందిమళ్ల నారాయణమూర్తి, మానం శ్రీనివాసరావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో 20వ వార్డులో టిడిపి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

**చిలకలూరిపేట, జూన్25, ప్రభాతవార్త:**
పట్టణంలోని 20వ వార్డులో ఆదివారం మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీమేనిఫెస్టో అంశాలనుమాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటి నాయకులు, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకుడు షేక్ జమాల్‌భాష, 20వ వార్డు అధ్యక్షుడు ఎంఎస్ఎస్ శివశంకర్ గుప్తా, వార్డు ప్రధాన కార్యదర్శి మటన్‌సుభాని, మాజీ కౌన్సిలర్ షేక్ షఫీ, యూనిట్ ఇంచార్జి సయ్యద్, వహబ్, బూత్ కన్వీనర్ బాజీ భాష, బూత్ కమిటి మెంబర్లు సయ్యద్ అజీజ్, గోల్డ్ నాగూర్, బుజ్జి, బాజీ, అల్లావుద్దిన్, బికారి, రసూల్, సయ్యద్ రఫీ, రజాక్ పాల్గొన్నారు.



**దాసరి కాలనీలో**

పట్టణంలోని 14వ వార్డు పరిధిలో దాసరికాలనీలో ఆదివారం టిడిపి బీసి(దాసరి) సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు పార్టీ నాయకులతో కలసి కాలనీ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రకటించిన టిడిపి మినీమేనిఫెస్టో కరపత్రాలను అందచేసి, వాటి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు పార్టీ నాయకులు, యువత నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.



# లాలిపురం తండాలో ఏఐబిఎస్ఎస్ కమిటీ ఏర్పాటు

**బొల్లాపల్లి, జూన్25, ప్రభాతవార్త:**
మండలంలోని లాలిపురం తండాలో ఏఐబిఎస్ఎస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రెసిడెంట్‌గా రామవతు చక్రధర్‌నాయక్, వైస్ ప్రెసిడెంట్స్‌గా సూర్యనాయక్, భీమానాయక్, శ్రీనునాయక్, సుందనాయక్, బిల్లు నాయక్, సెక్రటరీగా జటావతు ఆంజనేయులునాయక్, జాయింట్ సెక్రటరీస్‌గా ఆంజనేయులునాయక్, బద్దునాయక్, బాధ్యనాయక్, సూక్యనాయక్, ట్రెజరర్‌గా వెంకటేవ్వర్లునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జటావతు మాన్‌సింగ్‌నాయక్, అడ్వైసర్‌గా చిన్న బాధ్యనాయక్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు రాష్ర యువజన విభాగ అధ్యక్షులు (ఏఐబిఎస్ఎస్) జటావతు రాంబాబునాయక్, సీఐడి ఐజీ సునీల్‌నాయక్ తదితర రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ఏఐబిఎస్ఎస్ నాయకులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. జటావతు రాంబాబునాయక్ జాతి ఉన్నతికి చేస్తున్న కృషిని, సేవలను కొనియాడారు.



# నెక్స్ట్ జనరేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నూజెండ్ల, జూన్25, ప్రభాతవార్త:**
మండలంలోని ములకలూరు గ్రామంలో నెక్స్ట్ జనరేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హోప్ ఇన్ హాస్పిటల్ గుంటూరు వారిచే సర్పంచ్ కంచర్ల బాబు సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. కంటి పరీక్షలు, హార్ట్‌కు సంబంధించి ఈసీజీ, ఆర్థో, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఛైర్మన్ నాగండ్ల శివరామకృష్ణ, ట్రెజరర్ కృష్ణవేణి, వైద్యులు నజరుద్దీన్, షమా సుల్తాన్, నాగేశ్వరరావు, సుధీర్, జగపతి, నవీన్, వలి, అనిల్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అధ్వాన్నంగా డ్రైనేజీలు

**రోడ్డుపై నిలిచిన మురుగునీరు- పట్టించుకోని అధికారులు**


**కారంపూడి, జూన్ 25 ప్రభాతవార్తః**
మండల కేంద్రమైన కారంపూడిలో డ్రైనేజీ సమస్య అధ్వాన్నంగా ఉంది. ఇళ్లల్లో నుంచి వస్తున్న మురుగునీరు మురుగు కాలువల్లో చేరడం, పారుదల లేకపోవడం వలన ఎక్కడికక్కడే ఉండడం జరుగుతోంది. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. కారంపూడిలో ఇటీవల కురిసిన వర్షానికి వర్షపు నీరు మురుగు కాలువల్లో చేరి నడిబొడ్డున ఉన్న బస్టాండ్ సెంటర్లో నిల్వ చేరింది. పట్టణంలోని వివిధ వీధుల్లో ఉన్న చెత్తాచెదారం మురుగు కాలువల ద్వారా బస్టాండ్ సెంటర్లో తిష్ట వేశాయి. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్లో దుర్వాసనతో ప్రజలు ముక్కులు మూసుకొని వెళ్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు మురుగు కాలువల్లో పూడిక తీస్తున్నా బస్టాండ్ సెంటర్లో ఉన్న డ్రైనేజీలో పూడిక తీయకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరింది. ఆర్అండ్‌బి అధికారులు మాత్రం గుంతలు పూడ్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మురుగునీరు రోడ్లపై చేరడంతో ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.



# ప్రజారోగంతో చెలగాటమా..!

**అనుమతులు లేని మందులు జోరుగా అమ్మకాలు- చోద్యం చూస్తున్న ఔషధ నియంత్రణ అధికారులు**

**కారంపూడి, జూన్ 25 ప్రభాతవార్తః**
మండలంలో అనుమతులు లేని ఇంగ్లీష్ మందుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కొందరు మందుల వ్యాపారులు ప్రజల ఆరోగ్యంపై చెలగాటం ఆడుతున్నారు. ఎలాంటి బిల్లులు లేకుండా నరసరావుపేట, వినుకొండ తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు కారంపూడికి వచ్చి జోరుగా విక్రయిస్తున్నారు. మండలంలో ఆర్ఎంపీ వైద్యులకు వాడకూడని మందులు విక్రయిస్తూ వ్యాపారమే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఆర్ఎంపీ వైద్యులు హైపవర్ యాంటిబయాటిక్స్, సియాడ్స్ టాబెట్లు, ఇంజక్షన్లు రోగులకు వాడుతున్నారు. హైపవర్ యాంటీబయాటిక్స్ మందులు వాడడం వలన షుగర్ తదితర రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. కార్పోరేట్ వైద్యానికి ధీటుగా ఆర్ఎంపీ వైద్యులు అందిస్తున్నారని మండలంలో వినిపిస్తున్నాయి. భవిష్యత్తులో హైపవర్ యాంటిబయాటిక్స్ మందులు వాడడం వలన ఇమ్యూనిటీ తగ్గిపోతుందని వైద్యులు చెబుతున్నారు. మందుల వ్యాపారులు మాత్రం ఎలాంటి బిల్లులు లేకుండా వాహనాల్లో వచ్చి ఆర్ఎంపీ వైద్యులకు, మందుల షాపుల వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారు. మండలంలో నకిలీ మందుల అమ్మకాలు జోరుగా సాగుతున్నా ఔషద నియంత్రణ అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఇటువైపు కూడా చూడని పరిస్థితి ఉంది. ఇటీవల కాలంలో కారంపూడి మందుల షాపు వ్యాపారి పెదకొదమగుండ్ల ఆర్ఎంపీ వైద్యులతో సన్నిహితంగా ఉండి ఆల్‌ప్రాక్స్ (మత్తుబిల్లలు) ట్యాబెట్లను పొడి చేసి వాటిని ప్రత్యేక ప్యాకెట్లు తయారు చేసి తెలంగాణ రాష్ట్రంలోని కొందరికి కొకైన్, డ్రగ్స్ లాగా అమ్మకాలు జరిపారు. పసిగట్టిన పోలీసులు మందుల షాపు వ్యాపారి, ఆర్ఎంపీ వైద్యుడిని అదుపులోకి తీసుకున్న సంఘటనలు ఉన్నా ఔషద నియంత్రణ అధికారులు ఏనాడూ తనిఖీలు చేయకపోవడంతో మందుల షాపుల వ్యాపారులు ఆర్ఎంపీ వైద్యుల పని మూడు పూలు, ఆరు కాయల్లా ఉంది. ఇప్పటికైనా ఔషద నియంత్రణ అధికారులు కళ్లు తెరిచి మండలంలో అనుమతులు లేని ఇంగ్లీష్ మందులపై తనిఖీలు చేపట్టి నిషేదించాలని పలువురు కోరుతున్నారు.






# స్కూల్ క్విజ్ పోటీల్లో ఒప్పిచర్ల జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ప్రతిభ

**కారంపూడి, జూన్ 25 ప్రభాతవార్తః**
రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన అఖిల భారత స్కూల్ క్విజ్ 2023 పోటీల్లో మండలంలోని ఒప్పిచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. కారంపూడి, దుర్గి మండలాల స్థాయిలో నిర్వహించిన పోటీలకు పదో తరగతి విద్యార్థినులు బొల్నేడి హరిప్రియ, బేతపూడి మనోజులు ప్రతిభను చూపి ప్రధమ స్థానంలో నిలిచారు. వీరికి రూ. 5 వేల నగదును పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సులక్షణ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న, ఆషా, నిర్మల, రమాదేవి, దుర్గాదేవి, వెంకాయమ్మ, ప్రీతి, హనుమంతురావు, అంజిరెడ్డి, కిరణకుమారి, చినరత్తయ్య, సంధ్యారాణి, రాజ్‌కుమార్ తదితరులు అభినందించారు.





# సూపర్‌స్టార్ ఖరీదైన కారు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు కెరీర్ పరంగా ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' చిత్రం చేస్తున్నారు. ఆదివారం తాజా షెడ్యూల్ ప్రారంభించిన ఈమూవీ వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది.. మరో విషయం ఏంటంటే తాజాగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు కొనుగోలు చేసిన సరికొత్త బంగారు వర్ణం రేంజ్ రోవర్ ఎస్వీ కారు ఫొటోలు ఆదివారం సాయంత్రం నుంచి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.. ఇటీవల ఈ క్లాసీ కారును ఆయన కొనుగోలు చేశారు. ఈ తాజా కారు కొనుగోలుతో హైదరాబాద్‌లో గోల్డ్ కలర్ రేంజ్ రోవర్‌ను సొంతం చేసుకున్న ఏకైక వ్యక్తిగా మహేష్ నిలిచారు. ఈ కారు ధర సుమారు రూ.5.40 కోట్లు ఉంటుందని తెలిసింది. కాగా ఇది మహేష్ కారు కలెక్షన్‌లో అత్యంత ఖరీదైన కారుగా నిలిచిందని అంటున్నారు.. ఇదిలా ఉంటే మహేష్‌బాబుతోపాటు మెగాస్టార్ చిరంజీవి, యంగ్ టైగర్‌ఎన్టీఆర్, మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ వంటి ప్రముఖులు కూడ రేంజ్ రోవర్ ఎస్వీని కలిగి ఉన్నారు.



# మాటల్లో చెప్పలేని ఆనందం....

సీనియర్ భామ ఇలియానా త్వరలోనే తల్లి కాబోతోంది.. ఇన్‌స్టా వేదికగా తన అభిమానులతో ముచ్చటించిన ఇలియా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన బేబీ హార్ట్ బీట్ తొలిసారి విన్నపుడు కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేనని, కన్నీళ్లు వచ్చేశాయని తెలిపారామె.. మన శారీరాకృతి గురించి ఎవరెన్ని మాట్లాడినా, ప్రెగ్నెన్సీ సమయంలో బరువు పెరగటం గురించి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని కామెంట్ చేసింది.. అలాగే తాను కూడ మనిషినేనని, కొన్నిసార్లు తాను కూడ బాధపడ్డానని చెప్పింది.. తన చుట్టూ ఉన్న వ్యక్తులు గొప్పవారని, తనలో ఒక జీవి ప్రాణం పోసుకుంటోందనే విషయాన్ని తరచూ గుర్తు చేసేవారని తెలిపింది..



# 'ప్రాజెక్టు-కె'లోకి కమల్‌హాసన్ జాయిన్

ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్టు -కె'.. అనౌన్స్ చేసినప్పటి నుంచి హెడ్ లైన్స్‌లో నిలుస్తోంది. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రంలో మెగాస్టార్ అమితాబ్ బచ్చన్. ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు సినిమా బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ వైజయంతి మూవీస్ నిర్మిస్తున్న ఈచిత్రంలో కమల్‌హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారని మేకర్స్ తెలిపారు. కమల్ ప్రాజెక్టు-కెలో చేరటంతో ఇండియన్ సినిమాలో గ్రేటెస్ట్ స్టార్ట్ కాస్ట్ ఉన్న చిత్రంగా 'ప్రాజెక్టు-కె' నిలిచింది. దీనిపై కమల్‌హాసన్ మాట్లాడుతూ, 50 సంవత్సరాల క్రితం నేను డ్యాన్స్ అసిస్టెంట్, అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నపుడు నిర్మాణ రంగంలో అశ్వినీదత్ అనే పేరు పెద్దగా విన్పించిందన్నారు. 50 ఏళ్ల తర్వాత మేమిద్దం కలిసి వస్తున్నామని అన్నారు. ఈచిత్రానికి నెక్ట్స్ జనరేషన్ బ్రిలియంట్ డైరెక్టర్ దర్శకత్వం వహిస్తున్నారని అన్నారు. నా సహనటులు, మిస్టర్ ప్రభాస్, దీపిక కూడ ఈ తరం వారే అన్నారు. నేను ఇంతకు ముందు అమిత్‌జీ తో కలిసి పనిచేశానని, అయినా ప్రతిసారి కొత్తగానే అన్పిస్తోందన్నారు. అమిత్ జీ తనకు తాను కొత్తగా ఆవిష్కరించుకుంటూనే ఉన్నారని అన్నారు.. నేను కూడ ఆ ప్రక్రియను అనుక



రిస్తున్నానని అన్నారు. నేను ప్రాజెక్టు -కె కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు ప్రేక్షకులు నన్ను ఏ స్థానంలో ఉంచినా, నా మొదట స్వభావం నేను సినిమా అభిమానిని అన్నారు. నా పరిశ్రమలో ఏ కొత్త ప్రయత్నమైనా ఆ స్వభావం మెచ్చుకుంటూనే ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు-కె కు నాదే మొదటి ప్రశంస అన్నారు.. మా దర్శకుడు నాగ్ అశ్విన్ విజన్‌తో మన దేశం, సినిమా ప్రపంచం అంతా ప్రశంసలు మార్మోగుతాయని నేను కచ్చితంగా చెబుతున్నానని అన్నారు. కాగా ప్రభాస్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ ' నా మనసులో ఎప్పటికీ నిలిచిపోయే క్షణం. ఈ ప్రాజెక్టుకెలో లెజండరీ కమల్‌హాసన్‌సార్‌తో కలిసి పనిచేయటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఇంత గొప్ప వ్యక్తితో కలిసి పనిచేయటం, నేర్చుకునే అవకాశం రావటం కల నెలవేరిన క్షణం' అన్నారు. కమల్‌హాసన్ ఈచిత్రంలో చేరటం గురించి నిర్మాత అశ్వనీదత్ మాట్లాడుతూ, నా కెరీర్ లో మిస్టర్ కమల్‌హాసన్‌తో కలిసి నిచేయట ఎప్పటి నుంచో ఉన్న కల అన్నారు. ప్రాజెక్టు-కెతో ఇపుడు కల సాకారమైందన్నారు. ఇద్దరు దిగ్గజ నటులు అమితాబ్, కమల్‌హాసన్‌తో కలిసి పనిచేయటం ఏ నిర్మాతకైనా గొప్ప క్షణం అన్నారు. నా కెరీర్‌లో 50వ సంవత్సరంలో ఈ అవకాశం రావటం నిజంగా నాకు వరం అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ ఈచిత్రంలో కమల్ చేరటం పట్ల ఆనందంగా వ్యక్తం చేశారు. ఎన్నో విలక్షణమైన పాత్రలు చేసిన కమల్‌హాసన్ సర్‌తో కలిసి పనిచేయటం గౌరవంగా ఉందన్నారు. ఆయన ఈచిత్రంలోకి వచ్చి మా ప్రపంచాన్ని పూర్తిచేయటానికి అంగీకరించినందుకు మేమంతా చాలా సంతోషిస్తున్నామని తెలిపారు. వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న 'ప్రాజెక్టు-కె' మల్టీఇ లింగ్వల్ సైన్స్‌ఫిక్షన్ గా రూపొందుతోంది.. 50 మెమరబుల్స్ ఇయర్స్ జరుపుకుంటున్న వైజయంతీ మూవీస్ ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

# మెగాస్టార్‌చే 'సామజవరగమన' టీజర్

హీరో శ్రీవిష్ణు, 'వివాహ భోజనంబు' ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వంలో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సామజవరగమన' తో రాబోతున్నారు. హాస్య మూవీస్ పతాకంపై ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఆదివారం ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.. మల్టీప్లెక్స్‌లోని ఫుడ్ కోర్టులో శ్రీవిష్ణు అకౌంట్‌లో రెబా మోనికా జాన్, ఆమె



కుటుంబం జంబో పాప్‌కార్న్ బకెట్లను తీసుకెళ్తున్న హిలేరియస్ సన్నివేశంతో ట్రైలర్ ప్రారంభం అవుతుంది.. ఇందులో శ్రీవిష్ణు పేరు బాలు.. అతను అక్కడ బాక్సాఫీసు వద్ద పనిచేస్తాడు. శ్రీవిష్ణు, రెబాల ఆలోచనా విధానం వేరు. శ్రీవిష్ణు ఒక సాధారణ మధ్యతరగతి కుర్రాడిగా ఆలోచిస్తూ చాలా సాధారణ జీవితాన్ని గడుపుతుండగా, రెబా అతనికి పూర్తిగా విరుద్ధంగా ఉంది.. అమ్మాయిల పట్ల విరక్తి పెంచుకునే ఈ కుర్రాడు రెబాతో ప్రయాణంలో తన అభిప్రాయాన్ని ఎలా మార్చుకుంటాడనేది కథ.. రామ్ అబ్బరాజు ఈచిత్రంలో మరోసారి హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లు చేయటంలో తన నైపుణ్యాన్ని చూపించారు. సినిమా ఆద్యంతం వినోదాత్మకంగా ఉండేలా చూసుకున్నారు.. శ్రీవిష్ణు నటన చాలా సహజంగా ఉంది.. రెబా మోనికా జాన్ అందంగా కన్పించింది.. నరేష్ అండ్ గ్యాంగ్ కావాల్సినంత వినోదాన్ని అందించారు. జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

**కార్తికేయ2, నేషనల్ వైడ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత హీరో నిఖిల్ మరో సెన్సేషనల్ థ్రిల్లర్ 'స్పై' తో రాబోతున్నారు. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖర్‌రెడ్డి భారీస్థాయిలో నిర్మించారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రం జూన్ 25న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ ఐశ్వర్యమీనన్ మీడియాతో మాట్లాడారు.**



# హీరోయిన్‌ని అవుతానని అనుకోలేదు

**'స్పై' ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఇది నా మొదటి తెలుగు సినిమా.. నిజంగా డ్రీమ్ డెబ్యూ దర్శకుడు గ్యారీ బిహెచ్ ఈసినిమా సైన్ చేసినపుడే నన్ను హీరోయిన్‌గా అనుకున్నారు.. నేరుగా వచ్చి కథ చెప్పారు. కథ విని చాలా థ్రిల్ అయ్యాను.. అందులో నాది చాలా ఇంటెన్స్ రోల్. మరో ఆలోచన లేకుండా సైన్ చేశాను.. ఎక్సయిటింగ్ యాక్షన్ థ్రిలర్. అందరికీ నచ్చుతుంది.

**మీ పాత్ర యాక్షన్ నేపథ్యంలో ఉంటుందా?**

ఇందులో నా పాత్రకు చాలా కోణాలు ఉంటాయి. యాక్షన్, స్టంట్స్ అన్నీ ఉంటాయి. రా ఏజెంట్ గా కన్పించటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం... యాక్షన్, గన్ షూటింగ్‌లో దాదాపు ఆరు నెలలు శిక్షణ తీసుకున్నాను. నిజంగా ఇది చాలా ఎక్సయిటింగ్ జర్నీ. ఈ పాత్ర చేసే క్రమంలో 'రా' గురించి చాలా నేర్చుకున్నారు. ఎలాంటి గుర్తింపును ఆశించకుండా దేశానికి సేవ చేస్తుంటారు. అలాగే ఈసినిమా యాక్షన్ విషయంలో నాకు చాలా నమ్మకాన్ని ఇచ్చింది. ఇకపై యాక్షన్ పాత్రలు వస్తే చాలా కాన్ఫిడెంట్‌గా చేస్తాననే నమ్మకం ఉంది. స్పైకి పార్ట్2 చేసే స్కోప్ ఉంది.. ఒకవేళ అది జరిగితే అందులోనూ నేనే హీరోయిన్‌గా ఉండాలనేది నా కోరిక (నవ్వుతూ)

**నిఖిల్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

నిఖిల్ బ్రిలియంట్ యాక్టర్. హ్యాపీ డేస్ నుంచి ఆయన వర్క్‌ని చూస్తున్నాను. ఆయన కథల ఎంపిక చాలా బాగుంటుంది.. తను బాగా పాజిటివ్ పర్సన్..చాలా ఎనర్జిటిక్‌గా ఉంటారు.

**స్పై మ్యూజిక్ గురించి చెప్పండి?**

శ్రీచరణ్ పాకాల గారు నేపథ్య సంగీతంతో పాటు తూ ముజే ఖూన్ ధో పాట చేశారు.. అలాగే విశాల్ చంద్రశేఖర్‌గారు రెండు పాటలు చేశారు. స్పై మ్యూజిక్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది.

**ఈచిత్రం షూటింగ్‌లో మీకు సవాల్‌గా అన్పించిన అంశం ఏంటి?**

నేను ఇది వరకు యాక్షన్ సినిమాలు చేయలేదు.. రా ఏజెంట్‌గా కన్పించటం అంటే దానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి.. మన కదలిక, యాక్షన్ ఫైట్ అన్నీ రా ఏజెంట్‌లా సహజంగా ఉండేలా చూసుకోవటం ఛాలెంజింగ్‌గా అన్పించింది. ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.

**మీ సినిమా ప్రయాణం ఎలా జరిగింది?**

ఇప్పటి వరకూ ప్రయాణం చాలా సంతృప్తినిఇచ్చింది.. ఇంజనీరింగ్ చేశాను.. నేను ఎపుడూ హీరోయిన్ అవుతానని అనుకోలేదు.. ఆరంభంలో చిన్నచిన్న యాడ్స్ చేశాను.. ఒకొక్క అడుగువేసి ఇక్కడి వరకూ వచ్చాను.. ఈ ప్రయాణం చాలా ఆనందాన్ని ఇస్తోంది.

**మీ డ్రీమ్ రోల్స్ ఏంటి? మీ ఫేవరేట్ హీరో ఎవరు?**

చాలా డ్రీమ్ రోల్స్ ఉన్నాయి.ఆలియాభట్ చేసిన హైవే తరహా పాత్రలు పోషించాలని ఉంది. నాకు అందిరి హీరోలతో వర్క్‌చేయాలని ఉంటుంది.

**ఫ్యూచర్ ప్రాజెక్టులు ఏంటి?**

యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో కార్తికేయ హీరోగా ఒక సినిమా చేస్తున్నా.

# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' అప్‌డేట్

కోలీవుడ్ హీరో ధనుష్, గ్లోబల్ స్టార్ దర్శకుడు అరుణ్ మాతేశ్వర్ కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న భారీ పాన్‌ఇండియా చిత్రం 'కెప్టెన్ మిల్లర్'.. ధనుష్ కెరీర్‌లో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా ఇది రాబోతోంది. ఈ చిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. కొన్నాళ్ల క్రితమే మేకర్ ఈచిత్రం ఫస్ట్‌లుక్ సహా మరో అప్‌డేట్‌ను జూన్, జూలై మాసాల్లో రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఇపుడు





ధనుష్ నుంచి లేటెస్ట్ ట్వీట్ వచ్చింది. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ అతి త్వరలోనే వస్తుందని ధనుష్ ట్వీట్ చేశారు. దీంతో ఇపుడు ఫ్యాన్స్ మరింతస్థాయిలో ఎగ్జయిట్ అవుతున్నారు. ఈభారీ చిత్రానికి జివి ప్రకాష్‌సంగీతం అందిస్తున్నారు. నటుడు శివ రాజ్‌కుమార్, సందీప్ కిషన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# 'సర్కిల్' మూవీ ఆకట్టుకుంటుంది:


**ప్రముఖ దర్శకుడు నీలకంఠ తెరకెక్కించిన కొత్త చిత్రం 'సర్కిల్'. ఈచిత్రంలో సాయిరోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనై, వైవా కీలకపాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంవి శరత్‌చంద్ర, టి.సుమలత, అన్నిత్ రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని జూలై 7న విడుదలకు సిద్ధమవుతోంది.. ఈనేపథ్యంలో చిత్రంలో నటించిన తమ అనుభవాలను నాయికలు అర్షిణ్ మెహతా, రిచా పనై ఇంటర్వ్యూలో వెల్లడించారు**

అర్షిణ్ మొహతా మాట్లాడుతూ, సల్మాన్ హీరోనగా నటించిన భజరంగీ భాయిజాన్ చిత్రంలో జర్నలిస్టు పాత్రలో నా కెరీర్‌ను మొదలుపెట్టానని అన్నారు. సర్కిల్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్నట్టు తెలిపారు. ఇప్పటిదాకా ఇక్కడి చిత్రాల్లో నటించిన అనుభవం లేదని, నీలకంఠగారు నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ అని అన్నారు. ఆయన చిత్రంలో అవకాశం రావటం సంతోషంగా ఉందన్నారు. నీలకఠం గారు క్యారెక్టర్, నటన విషయంలో చాలా పర్టిక్యూలర్‌గా ఉంటారన్నారు. ఈసినామతో నటిగా చాలా విషయాలను నేర్చుకునే అవకాశం దొరికిందన్నారు. ఈచిత్రంలో ప్రిన్సెస్ పాత్ర చేసినట్టు తెలిపారు. హీరో, ఫొటోగ్రాఫర్ వీరి మధ్య జరిగే ప్రేమ కథ ఆసక్తికరంగా ఉంటుందన్నారు. తెలుగు భాష రాదు కాబట్టి, సెట్‌లో ఇబ్బంది పడేదాన్ని అని, కానీ డైరెక్టర్‌తో సహా టీం మొత్తం చాలా సపోర్ట్ చేసి నేను బాగా నటించేలా చూసుకున్నారని తెలిపారు.



మన జీవితం అంటే మంచి చెడుల సర్కిల్ అని.. ఈచిత్రంలోనూ అదే విషయాన్ని చెప్పబోతున్నామని అన్నారు. సాయి రోనక్, మంచి కోస్టార్ అన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా అతనితో కలిసి నటించినట్టు తెలిపారు. తెలుగులో చాలా మంది స్టార్ హీరోలు ఉన్నారని, ఇక్కడ మంచి అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు

రిచా పనై మాట్లాడుతూ, కెరీర్‌లో గ్యాప్ కావాలని తీసుకున్నది కాదని, యముడికి మొగుడు, చందమామ కథలు, ఈడు గోల్డ్ ఎహె వంటి చిత్రాల్లో నటించానని అన్నారు. బృందావనమది అందరిది సినిమాలో నటించినా అది విడదల కాలేదన్నారు. యముడికి మొగుడు, చందమామ కథలు చిత్రాల్లో నటించాక, మంచి అవకాశాలు వస్తాయని ఆశించానని, కానీ అనుకున్నంతగా సినిమాలు దక్కలేదన్నారు. ఇండస్ట్రీకి దూరం కావటం ఇష్టంలేక వచ్చిన రెండు మూడు సినిమాల్లో నటించినట్టు తెలిపారు. ఇపుడు సర్కిల్ చిత్రంలో నటించానని అన్నారు. ఇది జూలై 7న రిలీజ్‌కు వస్తోందని. ఈచిత్రంలో దర్శకుడు నీలకంఠ నా క్యారెక్టర్‌ను కొత్తగా ప్రజెంట్ చేయబోతున్నారని తెలిపారు. బోల్డ్‌గా కన్పించే పాత్ర నాదని, అయితే డిఫరెంట్‌గా ఉంటుందన్నారు. నేను ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటిదాకా చేయలేదని అన్నారు. ఈసినిమా నటిగా నాకు మంచి తెస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఈచిత్రంలో ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. హీరో లైఫ్ చుట్టూ కథ తిరుగుతుందని, ఆయన వెంట మేముంటామని అన్నారు. నేను పెయింటర్ పాత్రలో కన్పిస్తానని అన్నారు. ఇవాళ అమ్మాయిలు ఎంత మోడరన్‌గా , ఫ్రీడమ్‌తో ఉన్నారో అలాగే తెరపై కన్పిస్తానని తెలిపారు. రొమాంటిక్, యాక్షన్, థ్రిల్లర్ ఎంటర్‌టైనింగ్ ఇలా కథలో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. మాంటేజ్ సాంగ్స్ ఆకర్షణగా ఉంటాయని, షూటింగ్ టైమ్‌లో నేను, అర్షిణ్, సాయి రోనక్ స్టూడెంట్స్‌గా నీలకంఠ గారి వద్ద చాలా విషయాలు నేర్చుకున్నామన్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులకు డిస్కషన్స్ జరుగుతున్నాయని తెలిపారు.



# 'హనుమాన్'పై ప్రశాంత్ వర్మ అప్‌డేట్

పాన్‌ఇండియా సినిమా వద్ద మన టాలీవుడ్ నుంచి క్రేజీ హైప్ రేపిన రీసెంట్ చిత్రాల్లో 'హను మాన్' ఒకటి.. టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ, యంగ్ హీరో తేజ సజ్జ కాంబినేషన్ లో రాబోతున్న సూపర్ హీరో సినిమా ఇది.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ టీజర్‌తో భారీ హైప్‌ను సొంతం చేసుకుంది.. ఈచిత్రం విజువల్స్ పరంగా ఇంకా వర్క్ పెండింగ్‌లో ఉండటంతోరిలీజ్ వాయిదా పడింది.. తాజాగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈచిత్రం విఎఫ్ఎక్స్ పనుల్లోనే బిజీగా ఉన్నట్టుగా ఓ పిక్‌ను షేర్ చేశారు. ఇందులో విజువల్‌గా రెడీ చేస్తున్న బాల హనుమాన్ కన్పిస్తున్నారు. దీంతో ఆడియెన్స్ మరింత ఎగ్జయిట్ అవుతూ ఈసినిమా రిలీజ్ డేట్ కోసం వెయిట్ చేస్తున్నారు.



## దేశంలో కరోనా తాజా కేసులు-80

**ప్రభవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్25:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 80 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,952కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,379 మంది కోలుకోగా 1670 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,756కి చేరగా,80,21,100 మంది వరకు కోలుకున్నారు.1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,942కి చేరింది.అందులో 68,33,921 మంది కోలుకున్నారు.71,940మంది మరణించారు.



## మణిపూర్ ముఖ్యమంత్రిని తక్షణమే తొలగించాలి

### అఖిలపక్ష సమావేశంలో విపక్ష నేతల డిమాండ్

**న్యూఢిల్లీ,జూన్ 25:** మణిపూర్ అల్లర్లకు సగం కారణం ముఖ్యమంత్రి బీరేన్ సింగేనని తక్షణమే ఆయన్ను మార్చాలని అఖిలపక్ష సమావేశంలో స్పష్టం కావడంతో కేంద్రం ఆదేశాలతో మణిపూర్ముఖ్యమంత్రి హోంమంత్రి అమిత్షాను కలిసారు. ముందురోజు జరిగిన అఖిలపక్ష సమావేశంలో మణిపూర్ విపక్ష పార్టీలు ముఖ్య మంత్రిని తొలగించాలని ఈ సమస్యకు సగం కారణం ఆయనేనని చెప్పారు. అలాగే సమయపాలనలో కూడిన ప్రణాళికను అమలుచేయాలని, శాంతిస్థాపనకు కేంద్రం బాధ్యతలు తీసుకోవాలనికోరారు. 36వేల మంది సెక్యూరిటీ సిబ్బంది నియమించారని 40మంది ఐపిఎస్ అధికారులు నిత్యం మణిపూర్ సమస్యను పర్యవేక్షిస్తున్నట్లు హోంమంత్రి ఈసందర్భంగా చెప్పారు. అయితే రాజకీయకోణం కూడా సంతరించుకోవడంతో అఖిలపక్ష సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, మంత్రులు ప్రహ్లాద్జోషి, మరో ఇద్దరు సహాయ మంత్రులు నిత్యానంద్రాయ్, అజయ్కుమార్ తేనిలు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇప్పటివరకూ 131 మందిచనిపోయారని, 419 మందికి గాయాలుకాగా 5036 సంఘటనలు చోటుచేసుకున్నాయి. 5889 ఎఫ్ఐఆర్లు దాఖలుచేసినా సమస్య చల్లారలేదని, ముందు మూలకారణం ముఖ్యమంత్రేనని, తక్షణమే ఆయన్ను మార్చాలని విపక్షాలు డిమాండ్చేసాయి. ఈ సందర్భంగానే సిఎం బీరేన్సింగ్కు పిలుపురావడంతో వెంటనేఆయన ఢిల్లీకివచ్చి హోంమంత్రిని కలిసి ప్రస్తుత పరిస్థితులను వివరించారు. కేంద్రప్రభుత్వం అవసరమైతే అన్నిరకాల సాయం అందిస్తుందని హోంమంత్రి హామీ ఇచ్చారని బీరేన్సింగ్చెప్పారు. హోంమంత్రి కార్యాలయం మరింతకఠినంగా అమలుచేయాలని శాంతిస్థాపనకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించినట్లు సమాచారం.అఖిలపక్ష సమావేశంలో మొత్తం 18రాజకీయ పార్టీలు,ఈశాన్యంలోని నలుగురుఎంపిలు, ఇద్దరుముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు.



## సైన్యాన్ని అడ్డుకున్న 1200 మంది మహిళలు

### మిలిటెంట్లను వదిలిపెట్టిన అధికారులు

**ఇంపాల్, జూన్ 25:** మణిపూర్లో జాతులమధ్య రగులుతున్న వైరం మరింత తీవ్ర స్థాయికి చేరుతోంది.కంగ్లీయావోల్ కన్నలుప్ మైతీ మిలిటెంట్గ్రూప్సభ్యులు దాక్కున్న ఇంపాల్ ఈస్ట్లోని ఇథమ్గ్రామాన్ని భద్రతా బలగాలుచుట్టుముట్టాయి. ఈసమయంలో మహిళల నేతృత్వంలోని అల్లరిమూక సైన్యానికి అడ్డుగా నిలిచింది. దీనితో పౌరుల ప్రాణాలను పణంగా పెట్టకుండా సైన్యం ఆయుధాలు స్వాధీనం చేసుకున్న మందుగుండు సామగ్రిని స్వాధీనంచేసుకున్న సైన్యం మిలిటెంట్లను వదిలిపెట్టింది. మైతీ మిలిటెంట్గ్రూప్ 2015లో ఆరు డోగ్రా యూనిట్పై దాడి సహా అనేక దాడుల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఇథమ్లోప్రతిష్టంభన రోజంతా కొనసాగింది. గ్రామంలో దాక్కున్నవారిలో డోగ్రా మెరుపుదాడికి ప్రధాని సూత్రదారి మోస్ట్వాంటెడ్ ఉగ్రవాది మెయిరంగ్థెం తంబ అలియాస్ ఉత్తమ్కూడా ఉన్నట్లు వారన్నారు. మొత్తం 1500మందికిపైగా గుంపు సైన్యాన్ని చుట్టుముట్టి ముందుకువెళ్లకుండా అడ్డుకుందని చట్టప్రకారం భద్రతాదలాలు ఆపరేషన్ కొనసాగించేందుకు వెళ్లనీయాలని పదేపదే విజ్ఞప్తిచేసినా వారు కదలిపోలేదని అందువల్లనే వెనక్కుతగ్గాల్సి వచ్చిందన్నారు. మణిపూర్ కల్లోల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరక్కూడదన్న నిర్ణయంతోనే సైన్యం వెనక్కితగ్గాలని నిర్ణయించిందని అధికారులు వెల్లడించారు. మైతీ,కుకీలమధ్య జరుగుతున్న తెగలపోరులో ఇప్పటి వరకూ 115 మందివరకూ చనిపోయారు. మూడువేలమం దికిపైగా గాయపడ్డారు. నాలుగువేల ఇళ్లు ధ్వంసం కాగా 40 వేలమందికిపైగా ఇళ్లను వదిలిపెట్టి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోయారు.

## ప్రజాస్వామ్యచరిత్రలో చీకటిరోజులు

### 48 యేళ్లనాటి ఎమర్జెన్సీ కాలంపై ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 25:** ప్రజాస్వామ్య భారత్లో 48 ఏళ్లనాటి అత్యవసరపరిస్థితి చీకటిరోజులను ఎన్నటికీ మరిచిపోలేమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఆనాటి చీకటిరోజులు ప్రతిఘటించి అమరులైన పౌరులకు నివాళి ఘటిస్తూ ప్రజాస్వామ్య చరిత్రలో జూన్ 25వ తేదీని దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే అత్యంత అంథకారమైన రోజు అని ఆయన వర్ణించారు. ఆదివారం 25వ తేదీ అత్యవసరపరిస్థితి విధించిన రోజు కావడంతో నేటికి సరిగ్గా 48 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాటిప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 1975 జూన్ 25వ తేదీ దేశంలో అత్యవసరపరిస్థితిని విధించిన సంగతి తెలిసిందే. ఎమర్జెన్సీడేను పురస్క రించుకుని ప్రధాని తన ట్విట్టర్లో వ్యాఖ్యలు చేసారు. ఇదొక మరిచిపోలేని దుర్ఘటన అని దేశ చరిత్రంలోనే అత్యంత దుర్దినమని, రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించిన రోజని అన్నారు. ఆనాటి పోరాటంలో ఈ అత్యవసరపరిస్థితులను ఎదుర్కొని ప్రతిఘటించిన వీరులందరికీ ఆయన నివాళి అర్పించారు. అలాగే ప్రజాస్వామ్య స్ఫూర్తితో పోరాడి అమరులైన వారిని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసారు. 1975 జూన్ 25నుంచి 1977 మార్చి 21వ తేదీవరకూ దేశంలో అత్యవసర పరిస్థితి కొనసాగింది. స్వతంత్ర భారత చరిత్రలో ఇదొక వివాదాస్పద సమయంగా మారిపోయింది. దేశంలో అంతర్గత అల జడి పెరిగిందన్న కారణంతో ఆనాడు ప్రధాని ఇందిరగాంధీ దేశంలో అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. సుమారు రెండేళ్లపాటుసాగిన ఈ కాలంలో అనేకమంది ప్రతిపక్ష నాయకులను అరెస్టులుచేసారు. పౌరహక్కులపై అణిచివేత, పత్రికలపై సెన్సార్షిప్ యధేచ్ఛగా కొనసాగింది.

# బెలారస్ రాయబారంతో తప్పిన తిరుగుబాటు ముప్పు

## ఫ్రిగోజిన్పై కేసుల ఎత్తివేత, ఆంక్షలు తొలగింపు, సరిహద్దు స్థావరాల్లోకి వాగ్నార్ ప్రైవేటు సైన్యం

**మాస్కో, జూన్ 25:** ఉక్రెయిన్పై దండయాత్ర కొనసాగించిన రష్యా అధినేతకు ఎదురయిన ఊహించని తిరుగుబాటు పరిణామం ఎట్టకేలకు బెలారస్ జోక్యంతో సద్దుమణిగింది. ముందురోజు రష్యాలోని రెండు కీలక నగరాలను స్వాధీనం చేసుకున్న వాగ్నార్ ప్రైవేటు సైన్యం రాత్రిపొద్దు పోయేంత వరకూ మాస్కో వైపునకు దూసుకువచ్చేవిధంగా మిలిటరీ కాన్వాయ్లు తరలివెళ్లాయి. భద్రతా పరంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్పుతిన్ రహస్య స్థావరంలోనికి విమానంలో వెళ్లిపోయినా రష్యా బలగాలు మాత్రం స్వదేశంలోని కీలక నగరాల్లో గస్తీతిరిగాయి. రోస్తోవ్,వోరెజెన్నగరాలను స్వాధీనం చేసుకున్న రష్యా ప్రైవేటు సైన్యం వాగ్నార్ మాస్కోవైపు కదులుతున్న సమయంలోనే బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో వాగ్నార్ చీఫ్తో చర్చలు జరిపారు. రష్యాలో రక్తపాతం నివారించాలని, రష్యాప్రజల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని విధించిన షరతులతోపాటు ప్రైవేటు సైన్యంపై విధించిన ఆంక్షలు అన్నీ ఎత్తివేయడం, కేసులతో సహా అన్నింటిని ఉపసంహరించుకోవడం వంటి షరతులతో కూడిన ఒప్పందంతో వాగ్నార్ చీఫ్ తిరుగుబాటుప్రక్రియ విరమిస్తున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా తిరిగి తమసేనలు ఉక్రెయిన్ భూభాగంలోకి వెళుతున్నట్లు కూడా ప్రకటించడంతో ప్రస్తుతానికి రష్యాకు పెనుముప్పు తప్పినట్లయింది. క్రెమ్లిన్తో ఒప్పందం కుదిరిందని, ప్రిగో జిన్పై ఉన్న అన్ని ఆరోపణలు ఎత్తివేయడానికి పుతిన్ అంగీకరించారని ధృవీకరించింది. బెలారస్ అధ్యక్షుడు తనకు అందుబాటులో ఉన్న మార్గాలతో పరిస్థితులు చక్క దిద్దారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ సమన్వయంతో వాగ్నార్గ్రూప్ చీఫ్ ప్రిగోజిన్తో చర్చలుజరిపారని బెలారస్ అధ్యక్షభవనం ప్రకటన విడుదలచేసింది. రోజంతా చర్చలు సాగడంతో రష్యా భూభాగంలో రక్తపాతం నివారించేందుకు ఒక ఒప్పందానికి వచ్చామని రష్యాపై వాగ్నార్ సాయుధ తిరుగుబాటును ఆపేందుకు ఉద్రిక్తతలు తగ్గించడానికి తదు పరి చర్యలుతీసుకోవాలన్న అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో చేసినప్రతిపాదనకు వాగ్నార్చీప్ అంగీకరిం చారని బెలారస్ అధ్యక్షభవనం పేర్కొంది. అంతకుముందే అవినీతిపరులు, అసమర్థులైన రష్యన్ కమాండర్లను తొలగించేందుకు తాము మాస్కోదిశగా మార్చ్చేపట్టామని ప్రిగోజిన్ప్రకటించిన సంగతి తెలిసిందే. బెలారస్ అధ్యక్షుడు జోక్యంతో ఇపుడు వాగ్నార్ఛీఫ్ మెత్తడినట్లు తెలుస్తోంది.

**బెలారస్కువెళ్లిన ప్రిగోజిన్:** మొత్తంగా బెలారస్ రాయబారంతో రోస్తోవన్నగరంలో ఉన్న వాగ్నార్చీఫ్ బెలారస్కు వెళ్లినట్లు వేగులు సమాచారం అందించారు. ఆతడి గ్రూపులోని కిరాయి సైన్యం మొత్తం ఆక్రమించుకున్న నగరాలను వీడి సరిహద్దుల్లోని స్థావరాలకు వెళ్లినట్లు ఆప్రాంత గవర్నర్ వెల్లడించారు. రోస్తోవ్ నగరం వీడే సమయంలో వాగ్నార్ దళాలు గాల్లోకి కాల్పులు జరిపి సంబరాలు చేసుకున్నాయి. బెలారస్ రాయబారంతోనే వాగ్నార్ చీఫ్ వెనక్కి తగ్గారు. రష్యాలోని కీలక రహదారులపై విధించిన ఆంక్షలు తొలగించారు. దక్షిణ రష్యానుంచి రాజధాని మాస్కోవైపు ఉన్న మార్గాలన్నింటినీ మూసివేసారు. రోస్తోవ్, వోరెనెజ్, లిప్స్టెక్ప్రాంతాల్లోని రోడ్లను ప్రభావితంచేసాయి. మాస్కోకు సమీపంలో ఉన్న రోడ్లపైనే ఈ ఆంక్షలు విధించారు.



**చెచెన్నేత కదిరోవ్ ఆగ్రహం:** వాగ్నార్ చీఫ్ ప్రిగోజిన్కు గర్వం పెరిగిపోయిందని ఇది ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్ స్పందించారు. వరుసగా వ్యాపారాల్లో నష్టాలను చవిచూడటంతో ఆగ్రహం అదుపు తప్పి ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. ప్రిగోజిన్తో తాను మాట్లాడానని, వ్యాపార లక్ష్యాలను వదిలి పెట్టాలనికోరానని, జాతీయ ప్రాముఖ్యం ఉన్న అంశాల్లో వాటిని కలపకూడదని సూచించినట్లు చెప్పారు. ఆతడు తన మాట విన్నాడని భావించానని, కానీ కోపం ఆతడిని అదుపు తప్పేలాచేసిందని, కిరాయి సైనికుల నిర్ణయాలు హుందాగా ఉండాలని, లేకుంటే వినాశనానికి దారితీస్తాయని కదిరోవ్ హెచ్చరించారు.

## బెంగాల్లో రెండురైళ్లు ఢీ: పట్టాలు తప్పిన 12 బోగీలు



**కోల్కత్తా, జూన్ 25:** పశ్చిమబెంగాల్లోని బంకురాలో రెండు గూడ్స్రైళ్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఆదివారం తెల్లవారుఝామున నాలుగు గంటలప్రాంతంలోజరిగిన ఈసంఘటనలో 12 బోగీలు ట్రాక్ తప్పాయి. వందా స్టేషన్లో ఓరైలును మరో రైలు వెనకనుంచి ఢీకొట్టడంతో ఈఘటన జరిగింది. ఈ ఘటనలో ఓ గూడ్సురైలు డ్రైవరుకు స్వల్పంగా గాయాలయ్యాయి. ప్రమాదసమయంలో గూడ్సు రైళ్లు ఖాళీగా ఉన్నాయి. అయితే రైళ్లు రెండూ ఒకే ట్రాక్పైకి ఎలా వచ్చాయన్న విషయంలో ఇప్పటికీ స్పష్టత రాలేదు. ప్రమాదంలో అడ్రా డివిజన్లోరైళ్లరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పట్టాలు తప్పిన బోగీలను తొలగించి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులుచేపట్టారు. కాగా ఈనెల 2న ఒడిశాలోమూడు రైళ్లు ఢీకొన్న ఘటనలో దాదాపు 292 మందిప్రాణాలుకోల్పోయారు. వందలాదిమందిప్రాణాలు కోల్పోయారు. దేశంలోని అతిపెద్ద రైలుప్రమాదాల్లో ఒకటిగా మిగిలిపోయింది.

## యెల్లోనదిపై వంతన కూలి నదిలోపడిన రైలు



**కొలంబస్, జూన్ 25:** మోంటానాలోని ఎల్లోస్టోన్ నదవిపై నిర్మించిన వంతెన కుప్పకూలడంతో రవాణా సామగ్రితో వెళుతున్న గూడ్సరైలు నదిలోకి పడిపోయింది. ఈ రైలులో ప్రమాదకర రసాయనాలు ఉండటంతో కొన్నిబోగీలు మొత్తం నదిలోపడిపోయాయి. మోల్టెన్ సల్ఫర్; ఆస్ఫాల్ట్వంటి రసాయనాలను ఈ గూడ్సు రైలులో రవాణాచేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఈనదినుంచి మంచినీటిని తీసుకెళ్లకుండా అధికారులు నిలిపివేసారు. ఉదయం ఆరు గంటలకు జరిగిన ఈప్రమాదం వల్ల ఎలాంటి హాని జరగలేదు. నదిలోకూలిపోయిన ట్రైన్ బోగీలనుంచి పసుపురంగులో ఉన్న ద్రవం లీక్ అవుతున్నట్లు గుర్తించారు. ఈప్రమాదం వల్ల రైలు సిబ్బందికి కూడా ఎలాంటి ప్రాణహాని లేదని కొంత ప్రమాదకర రసాయనం నదిలో కలిసిందని మొత్తం మూడు బోగీల్లో ఆల్ఫాల్ట్, మరో నాలుగింటిలో సల్ఫర్ రవాణా అవుతోంది. ఇవన్నీ కూడా నదిలో కూలిపోయాయి. ఈ వంతెన కూలిపోవడం వల్లఫైబర్ అప్టిక్ కేబుల్కూడా దెబ్బతిన్నది. ఈ కేబుల్ద్వారానే ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగింది. గ్లోబల్నెట్కు సంబంధించిన కేబుల్ దెబ్బతిన్నట్లు సంస్థ ప్రకటించింది. మోంటానామీదుగా ఇదే అత్యంత పొడవైన ఇంటర్నెట్కేబుల్ అని గ్లోబల్నెట్ కస్టమర్లు అందరికీ నెట్ అంతరాయం కలుగుతుందని వివరించారు. వంతెన కూలిపోవడానికి కలకారణాలను అన్వేషిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గత ఏడాది యెల్లోస్టోన్ నదికి వచ్చిన వరదలకారణంగా పరిసరాల్లోని ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. యెల్లోస్టోన్ నేషనల్పార్క్న పరిసరాల్లోని మోంటానా పట్టణాలన్నింటిపైనా వరద ప్రభావం పడింది.



## టేకాఫ్కుముందు విమానం టైరుకు మంటలు!

**హాంకాంగ్, జూన్ 25:** చైనా స్వయంప్రతిపత్తి ప్రాంతం హాంకాంగ్ ఎయిర్పోర్టులో పెనుప్రమాదం తప్పింది. లాస్ఏంజెల్స్కు బయలుదేరిన కాథే పసిఫిక్ విమానంలో సాంకేతిక లోపం గుర్తించిన వెంటనే పైలట్ టేకాఫ్ప్రక్రియను మధ్యలోనే ముగించాడు. తర్వాత విమానంనుంచి ప్రయాణీకులను అత్యవసరంగా కిందకు దించేసమయంలో 11మంది గాయపడ్డారు. స్లైడ్స్పై జారుతూ కిందకు దిగే ప్రయత్నంలో గాయపడ్డారు. వీరికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటి వరకూ తొమ్మిది మంది డిశ్చార్జి అయ్యారు. విమానం టైరు మంటల్లో చిక్కుకోవడం తాముచూసామని కొందరు వెల్లడించారు.ప్రమాదసమయంలో విమానంలో మొత్తం 17మంది సిబ్బంది, 293 మందిప్రయాణీకులున్నారు. మా అందరికీ భయం వేసిందని, విమానం దిగిపోవాలని పైలట్చెప్పడంతో విమానంలో ఒక్కసారిగా కలకలంరేగిందని, కొందరు భయంతో కేకలువేసారని, మేమంతా తీవ్ర ఆందోళనకు లోనయినట్లు ప్రయాణీకులు తెలిపారు. నాకు వెన్నులోంచి వణుకు ఉట్టిందని, ఎమర్జెనీ తలుపులు తెరుచుకున్నాక మేం స్లైడ్స్పై జారుతూ కిందకు దిగేశామని ఒక ప్రయాణీకురాలు వివరించింది. అయితే ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

## ధాన్యం కొనుగోలు వ్యవహారంపై
# కాంగ్రెస్ డిమాండ్ను తిరస్కరించిన ఎఫ్సిఐ

### ఇది కేంద్రం కక్షపూరిత చర్య: ఎంపి జైరామ్ రమేష్



**న్యూఢిల్లీ, జూన్ 25:** ఓపెన్ మార్కెట్ సేల్ స్కీం (ఓఎంఎస్ఎస్) ద్వారా బియ్యం కొనుగోలుపై విధించిన పరిమితి నిర్ణయంపై పునరాలోచన చేయాలన్న ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల డిమాండ్ను ఎఫ్సిఐ తిరస్కరించిందని ఆదివారం ఇక్కడ కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నది. ఈ చర్య ప్రధానమంత్రి నరేంద్రమోడీ కర్ణాటకకు కల్పించిన దుర్భాగ్యమని వ్యాఖ్యానించింది. కేంద్ర ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రం అమలు చేస్తున్న అన్నభాగ్య 2.0 పథకాన్ని నీరుగారుస్తున్నది. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకంలోని లబ్ధిదారులకే మళ్లీ రాష్ట్రాల పథకాలు లబ్ధి చేకూర్చాలనుకుంటున్నాయని ఎఫ్సిఐ పేర్కొన్నది. ఎఫ్సిఐలో అన్ని రాష్ట్రాల నుంచి సేకరించిన బియ్యంలో 95 శాతాన్ని క్వింటాల్కు రూ. 3,400 చొప్పున ఈ యేడాది జనవరి 1 నుంచి మే 24 వరకు కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వం ఎత్తేసిందని, దీని వెనక బహుశా ప్రధాని మోడీజీ ఆశ్వీరాదం ఉందేమోనని కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి, ఎంపి జైరామ్రమేశ్ అన్నారు. ఎప్పుడైతే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిందో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా బెదిరించినట్టే ఆశీర్వాద్ పథకాన్ని తక్షణమే ఉపసంహరించుకున్నారని ఆయన దుయ్యబట్టారు. అలాగే రాష్ట్రాలకు ఉద్దేశించిన ఓఎంఎస్ఎస్ను కొనసాగించరాదన్న నిర్ణయాన్ని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొనే తీసుకున్నట్లు ఉన్నదని జైరామ్రమేశ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు కర్ణాటకలో అన్న భాగ్య 2.0 పథకాన్ని అమలుచేస్తున్నదని, ఆ పథకానికి కేంద్రం అడ్డంకులు కల్పిస్తున్నదని ఆయన విమర్శించారు. కర్ణాటకలోని ఎఫ్సిఐ జనరల్ మేనేజర్ బియ్యం అమ్మకం ముందస్తు ఆర్డర్ను ఈ నెల 12న ఉపసంహరించుకున్నారని ఆ తర్వాత రెండు రోజులకే ఈ నెల 14 జైరాంరమేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఎఫ్సిఐ సిఎండి ఈ నెల 23న మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు వ్యాపారులు మరో రాష్ట్రంలో బియ్యం విక్రయించకూడదని షరతులు విధించారు. ఇదంతా గమనిస్తే బిజెపియేతర ప్రభుత్వాలను, ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు తమ పథకాలను అమలుచేయకుండా నిరోధించడానికేనని స్పష్టమవుతున్నదని జైరామ్రమేష్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అదనపు ఐదు కిలోల ఉచిత బియ్యం పథకాన్ని దెబ్బ కొట్టడానికే కేంద్ర ప్రభుత్వం ఇట్వుంటి దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు. నిజం చెప్పాలంటే ఎఫ్సిఐ వద్ద కర్ణాటక సర్కారు అవసరాలకు మించి బియ్యం నిల్వలు ఉన్నప్పటికీ. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఉన్న అన్ని మార్గాలను మూసేయడానికే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యత్నిస్తున్నదని ఎంపి జైరామ్ రమేష్ దుయ్యబట్టారు.

## తోడేళ్లు గుంపుగా వచ్చినా సింహం సింగిల్ ఫైటే!

### విపక్ష కూటమి సమావేశంపై కేంద్ర మంత్రి స్మృతి జోకులు

**ఇండోర్, జూన్ 25:** ప్రతిపక్షాల మహాకూటమి సమావేశంపై కేంద్ర మంత్రి స్మృతి ఇరాని జోకులు పేల్చారు. తోడేళ్లే గుంపుగా వస్తాయని ఎద్దేవాచేసారు. ప్రతిపక్షాల సమావేశం లక్ష్యం ప్రధాని నరేంద్రమోడీ కాదని దేశ ప్రజల ఖజానా అని ఆరోపించారు.మధ్యప్రదేశ్లోని ఇండోర్లోజరిగిన కార్యక్రమంలో స్మృతి ఇరాని మాట్లాడుతూ తోడేళ్లు వేటకు వెళ్లినపుడు గుంపులుగా బయటకు వెళతాయని, కానీ తోడేళ్లు సింహాన్ని వేటాడటం అసాధ్యం. తల్లులు, అక్కచెల్లెళ్ల ఆశీర్వాదం ఉన్న సింహాన్ని తోడేళ్లు ఎలా వేటాడతాయని అన్నారు. పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్పార్టీలమద్య పొత్తుకనిపించింద.ఇ కానీ కేరళలో మాత్రం కాంగ్రెస్ అధ్యక్షుడిని కమ్యూనిస్టు పార్టీ జైలులో పెట్టింది. అలాగే బెంగాల్ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లాలూప్రసాద్యాదవ్ పాదాలను తాకారు.



కానీ ఇదే మమత గతంలో పార్లమెంటు లోనలే లాలూ అవినీతిపరుడని అన్నారని మండిపడ్డారు. పాట్నాలోజరిగిన సమావేశంలో మొత్తం 17 ప్రతిపక్ష పార్టీలుపాల్గొన్నాయి. 2024 లోక్సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి ఐక్యంగా పోరాడాలని తమ విభేదాలను పక్కనపెట్టి పనిచేయాలని తీర్మానిం చాయి. ఈ కూటమికి పిడిఎగా పేరు పెట్టారు. జులైనెలలో సిమ్లాలో జరిగే సమావేశంలో అధికారికంగా ఈపేరుప్రకటిస్తామని ప్రతిపక్షాలు చెపుతున్నాయి.

## తన ఛాంబర్లో దక్షిణద్వారం తెరిపించిన సిఎం సిద్ధరామయ్య



**బెంగళూరు,జూన్ 25:** అసెంబ్లీఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత పాలనపగ్గాలుచేపట్టిన సిద్ధరామయ్య సాహసనిర్ణయం తీసుకున్నారు. సుదీర్ఘకాలంగా మూసివేసిన సిఎం ఛాంబర్ ద్వారాలను తెరిపించారు. వాస్తునిపుణులను సంప్రదించి వారిసూచనలమేరకు విధానసౌదలోని తన ఛాంబర్లో మార్పులుచేర్పులుచేయించారు. ఛాంబర్లో అడుగుపెట్టడానికి ఇప్పటివరకూ అందుబాటులో ఉన్న ద్వారాన్ని మూసివేసారు. దానికి బదులు దక్షిణద్వారాన్ని వినియోగంలోకి తెచ్చారు. ఐదేళ్లుగా మూతపడి ఉన్న ఈ ద్వారం వాస్తుపూజలునిర్వహించిన అనంతరం తెరిచారు. సిద్ధరామయ్యఈ ద్వారంనుంచే తన ఛాంబర్లోకి ప్రవేశించారు. ప్రజల సంక్షేమం పట్ల శ్రద్ధపరిపాలనలో నిజాయితీ కర్తవ్యం పట్ల విధేయత మనలో ఉంటే వాస్తుకూడా చిన్నబోతుందని సిఎం సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. వాస్తుదోషాలకారనంగా ఐదుసంవత్సరాలుమూతపడిన విధానసౌధలోని ముఖ్యమంత్రి కార్యాలయం దక్షిణద్వారాన్ని ఈరోజు తెరిచామని ఆయన తెలిపారు. గతంలోని ముఖ్యమంత్రులు పలు వాస్తుదోషాలుచూపించి ఈ ద్వారాన్ని మూసివేసారు. అలాగే పడమటివైపు ఉన్న ద్వారాన్ని కూడా పలు సంవత్సరాలుగా మూసి ఉంచారు. మాజీ సిఎం యెడియూరప్ప అయితే తన పేరులో అదనపు అక్షరం మార్చుకుని వాస్తుదోషం లేకుండాచేసుకున్నట్లుప్రకటించారు.

## కిడ్నాప్ అనుకుని ఉబెర్ డ్రైవర్పై కాల్పులు

**టెక్సాస్,జూన్ 25:** కిడ్నాప్ అయ్యాననుకుని అపోహపడిన ఒక మహిళ ఉబెర్ డ్రైవర్పై కాల్పులు జరిపింది. అమెరికాలోని టెక్సాస్కు చెందిన మహిళ ఫోబే కోపాస్ ఉబెర్ ట్యాక్సీలో ప్రయాణిస్తుండగా తాను కిడ్నాప్ అయ్యానేమోనన్న అను మానం కలిగింది. తనను మెక్సికో తీసుకెళ్లిపోతున్నాడని భ్రమపడింది. ఆ వెంటనే మరేం ఆలోచించకుండా తుపాకీతో కాల్పులు జరిపింది. పోలీసులు ఆమెపై నేరపూ రిత దాడికి పాల్పడిన అభియోగాలు నమోదుచేసారు. 1.5 మిలియన్ డాలర్ల బాం డ్పై విడుదల చేసారు. కాగా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న డ్రైవర్కు బుధవారం లైఫ్ సపోర్టు తొలగించినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. పోలీసుల వివ రాలప్రకారం కెంటకీకి చెందిన నిందితురాలు కోపాస్ టెక్సాస్లో తన బాయ్ ఫ్రెండ్ను కలిసేందుకు వచ్చింది. స్థానిక కేసినో వద్ద ఉన్న తన బాయ్ఫ్రెండ్ను కలిసేందుకు ఉబెర్ ట్యాక్సీ ఎక్కినట్లు దర్యాప్తులో తెలిపింది.



## విద్యుత్షాక్కు గురై రైల్వేస్టేషన్లో యువతి మృతి

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశరాజధాని రైల్వేస్టేషన్లో ఒక మహిళకు విద్యుత్షాక్ తగిలి మృతిచెందింది. అకాల భారీ వర్షాలతో రైల్వేస్టేషన్లో పేరుకున్న భారీ వర్షాలకు ఆమెకు విద్యాదాఘాతం తగిలింది. తూర్పుఢిల్లీలోని ప్రీత్విహార్కు చెందిన సాక్షి అహూజా ఉదయం 5.30 గంటలకు మరో ఇద్దరుమహిళలు, ముగ్గురుచిన్నారులతో కలిసి రైల్వేస్టేషన్కు వచ్చింది. నడిచేందుకు పక్కనే ఉన్న ఒక విద్యుత్ స్తంభాన్ని ఆసరాచేసుకోవడంతో ఆమకు వెంటనే షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలింది. అక్కడే ఉన్న పలువురు ప్రయాణీకులు ఆమెను వెంటనే ఒక ఆసుపత్రికి తీసుకునివెళ్లారు. చికిత్స పొందుతూ ఆమె మృతిచెందిందని వైద్యులు తెలిపారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ ఎగ్జిట్ నంబర్వన్ వద్ద ఈసంఘటన జరిగింది. తామక్కడికి చేరుకునేసరికి ఆమహిళ స్పృహతప్పి పడి ఉందని పోలీసులు తెలిపారు. సాక్షి అహూజా సోదరి మాధవి చోప్రా ఆమెను ఎల్హెచ్ఎంసి ఆసుపత్రికి తీసుకెళ్లిందని అక్కడకు వెళ్లేసరికే ఆమె చనిపోయిందని వైద్యులు తెలిపినట్లు తెలిపారు. అదికారుల నిర్లక్ష్యంపై సాక్షి సోదరి ఫిర్యాదులుచేసింది. దీనిపై కూడా కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. సాక్షి తండ్రి లోకేష్ కుమార్ చోప్రా కూడా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. మేం చండీఘర్కువెళుతున్నామని, తాను పార్కింగ్



ప్రాంతంలో ఉన్నానని, ఆసమయం లోనే తన కుమార్తె సాక్షి అహూజా విద్యుత్షాక్కు దురయి మృతిచెందిందన్న సమాచారం అందిందని ఇదంతా కేవలం రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్స్తంభం దిగువభాగంలో పడి ఉన్న విద్యుత్ వైర్లనుంచే ఆ ప్రమాదం సంభవించిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# 'గూడెం'లో సంఘటిత శక్తిగా ఆర్యవైశ్యులు

## మా అందరిదీ ఒకే మాట..ఒకే బాట.: గమిని సుబ్బారావు

**తాడేపల్లిగూడెం,జూన్25,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఆర్యవైశ్యులు సంఘటిత శక్తిగా ఐక్యతను చాటుతున్నారు.మా అందరిదీ ఒకే మాట...ఒకే బాట..అంటూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గమిని సుబ్బారావు చాటి చెప్పారు. స్థానిక గమిని ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిగూడెంలో 1952 లో ఆర్యవైశ్య సంఘం స్థాపించబడిందన్నారు. తనతో పాటు అనేకమంది ప్రముఖులు అధ్యక్షులుగా చేయడం జరిగిందన్నారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో రోజురోజుకీ ఆర్యవైశ్యులు విలువ పెరిగేలా చేసామన్నారు. తాడేపల్లిగూడెంలో నేడు ఆర్యవైశ్యులు ఒక సంఘటిత శక్తిగా, నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారన్నారు. మారం వెంకటేశ్వరరావు గౌరవ అధ్యక్షులుగా ఎన్నో సేవా,అభివృద్ధి కార్యక్రమాలతో తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవ,ప్రతిష్టలు మరింత పెరిగాయన్నారు. వాసవి మాత ఆలయం అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని కూడా ప్రతిష్టించారన్నారు. ఇటీవల జరిగిన శ్రీనివాసుని కళ్యాణం, ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనాలు ఐక్యతను చాటేలా నిర్వహించామన్నారు. ఆర్యవైశ్యులందరినీ ఏకత్రాటిపైకి తీసుకువచ్చి ఒకే మాట...ఒకే బాట....లా చేయడంలో మారం వెంకటేశ్వరరావు కృషి ఎనలేనిదన్నారు. కొన్ని అవాంఛనీయ పరిణామాలతో 2022 నవంబర్ 9వ తేదీన సంఘం తీసుకున్న ఒక నిర్ణయం విషయంలో తిరిగి ఈ ఏడాది 2023 జూన్ 2వ తేదీన దానిని పున:సమీక్షించి ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటూ సంఘం తీర్మానం చేసిందని గమిని సుబ్బారావు తెలియజేసారు. దానికి సంబంధించిన తీర్మానం కాపీ ప్రతిని కూడా ఆయన మీడియాకు అందజేసారు.. సంఘంలో అనేక పార్టీలకు చెందినవారు ఉన్నప్పటికీ సంఘ పరంగా వచ్చేసరికి తామంతా ఏకత్రాటిపై ఉంటామన్నారు. మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.

**బిజెపిని వీడుతున్నా : గమిని:** ప్రస్తుతం బిజెపి లో ఉన్న తాను త్వరలోనే ఆపార్టీని వీడుతున్నానని గమిని సుబ్బారావు వెల్లడించారు.తనకు బిజెపిలో మంచి గౌరవమే లభించిందన్నారు. అయినప్పటికీ ఆపార్టీనివీడాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. కొద్ది రోజుల్లోనే ఏపార్టీలోకి వెళ్లేది నిర్ణయించుకుని తన రాజకీయ భవిష్యత్తును ప్రకటిస్తానని గమిని తెలియజేసారు.



ఆశీర్వచన మండపంలో భీమవరం కలెక్టర్ పి.ప్రశాంతి మరియు కె.హైమవతి ఐఏఎస్ లతో ఆలయ ఇఒ డి.భ్రమరాంభ

# భక్తకోటితో ఇంద్రకీలాద్రి: లోక సంరక్షణకు సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, జూన్ 25, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ప్రతి ఆదివారం లోక సంరక్షణార్ధం నిర్వహించే సూర్యోపాసనలో వేద పండితులు అరుణం, సౌరం, ఆదిత్య హృదయం తదితర మంత్రపూర్వక అర్చనలతో ఆదిత్య మండల పూజ క్రతువులు నిర్వహించి, స్వామివారికి నివేదించిన గోదుమ పాయసం భక్తులకు ప్రసాదముగా పంపిణీ చేశారు.

**ఆషాడం సారె :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు ఆదివారం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అనుమోలు ఉదయలక్ష్మి, సత్తెనపల్లి నుండి త్రిశక్తి దుర్గాపీఠం నుండి వి.హనుమత్ స్వామి వారి బృందం, కృష్ణలంక నుండి గంగానమ్మ మహిళా భక్త బృందం 250 మంది, విజయవాడ నుండి ఎస్ వరలక్ష్మి బృందం 250 మంది, ఎస్ ప్రసాద్, విజయవాడ వారి బృందం 100 మంది, నాగలక్ష్మి, కృష్ణలంక బృందం 50 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలు కలిపి మొత్తం 1400 మందికి పైగా భక్తులు ఆషాడం ఆడపడచు అమ్మవారికి సారె సమర్పణకు రాగా, ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్థులో అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్ధం భీమవరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఐఎఎస్ మరియు కె.హైమవతి ఐఎఎస్'లు రాగా వారిని ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంభ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వీరికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీకృష్ణ పాల్గొన్నారు.

### ముగిసిన 12వ జాతీయ మార్షల్ ఆర్ట్స్ 2కే 23 ఛాంపియన్‌షిప్ పోటీలు

# ఓవరాల్ ఛాంపియన్‌గా ఆంధ్రప్రదేశ్ జట్టు



**తిరుపతి (క్రీడ), జూన్ 25, ప్రభాతవార్త:** తిరుపతి వేదికగా ఈ నెల 24 నుండి 25 వ తేది వరకు ఘనంగా 12వ జాతీయ స్థాయి తోంగ్ ఇల్ మూడో మార్షల్ ఆర్ట్స్ 2కే 23 ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విజేతలుగా ఆంధ్రప్రదేశ్ జట్టు నిలిచింది. ద్వితీయ, తృతియ స్థానాలను పాండిచ్చేరి, మహారాష్ట్ర రాష్ట్రాలు కైవసం చేసుకొన్నాయి. ఈ పోటీలు వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులతో ఎంతో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా స్కి అండ్ స్నోబోర్డ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అర్షద్, కర్లింగ్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మహమద్ ద్యానిష్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్. విశ్వనాధ్ రెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ సయద్ సాహెబ్, రాష్ట్ర రోలర్ స్కీ అసోసియేషన్ చైర్మన్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, రాష్ట్ర గ్రప్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సురేంద్ర రెడ్డి, తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు నాయుడు, తోంగ్ ఇల్ మూడో ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ఇందు, ప్రధాన కార్యదర్శి మణికంఠన్, కర్ణాటక రాష్ట్ర సెక్రెటరీ రజాక్ తదితరులు పాల్గొని వివిధ విభాగాల్లో గెలిచిన వారికి మెడల్స్ ప్రశంసా పత్రాలను, బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రతి ఆటలో గెలుపోటములు సర్వసాధారణమని క్రీడాకారులు సమయస్ఫూర్తితో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. ఈ పోటీల అనంతరం క్రీడాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# నాలుగేండ్లుగా మోత మోగుతున్న విద్యుత్ ఛార్జీలు

## మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగేండ్లుగా ఎన్నడూ, ఎక్కడా లేని విధంగా ఏడు సార్లు విద్యుత్ ఛార్జీల పెంపుతో సామాన్యుల జీవనం దుర్భరంగా మారిందని, విద్యుత్ ఛార్జీల మోతను భరించలేని ప్రజలు ఈప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని మాజీమంత్రి/ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి నాలుగేండ్ల పాలనలో ఇష్టారాజ్యంగా విద్యుత్ ఛార్జీలు పెంచారని, వినియోగదారులు బెంబేలెత్తుతున్నా పట్టించుకోని ఈప్రభుత్వ పాలకులను గద్దెదించే సమయం ఆసన్నమైందని అన్నారు. మోసపూరిత విధానాలతో, అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని వైఎస్‌ఆర్‌సిపి నాయకులు చేస్తున్న కుటిల ప్రయత్నాలు ఇక సాగవన్నారు. ప్రజలు చైతన్యవంతులై తమ తీర్పుద్వారా బుద్ధి చెప్పేందుకు ఉవ్విళ్ళూరుతున్నార న్నారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించి కుట్ర పూరిత పనులను మానుకోవాలన్నారు. సామాన్యుడికి అండగా నిలిచే తెలుగుదేశం పార్టీ విద్యుత్ ఛార్జీలను తగ్గించా లని డిమాండ్ చేస్తుందన్నారు. కాగా సమావేశంలో టిడిపి వాణిజ్య విభాగం నాయకులు సంకా వెంకట్రావు కూడా పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీమంత్రి నెట్టెం రఘురామ్

# పోలీసులపై ఫిర్యాదులకు కంప్లైంట్స్ అథారిటీ ఏర్పాటు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసులపై వచ్చే ఫిర్యాదులను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీసు కంప్లైంట్స్ అథారిటీని ఏర్పాటు చేసింది. పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులుగా ముగ్గురు రిటైర్డు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను నియమిస్త ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అథారిటీ సభ్యులుగా రిటైర్డు ఐఎఎస్ అధికారి ఉదయ లక్ష్మి, రిటైర్ట్ ఐపిఎస్ అధికారి కెవివి గోపాలరావు,బత్తిన శ్రీనివాసులును ప్రభుత్వం నియమించింది. వీరు పోలీసులపై వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని విచారణఫ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు విశాఖపట్టణం, కృష్ణా,పశ్చిమగోదావరి జిల్లాలకు ,రాజమండ్రి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరుజిల్లాలకు గుంటూరు, రాయలసీమ జిల్లాలకు కర్నూలు కేంద్రంగా కమిటీలను ఏర్పాటు చేసారు. ప్రతి కేంద్రంలో ముగ్గురు రిటైర్డు డిఎస్పీ, అడిషినల్ ఎస్పీ స్థాయి అధికారులను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# శ్రీవాణిలో రూ.100కోట్లు దోపిడి

## టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చి రాంప్రసాద్

**నెల్లూరు జూన్ 25, ప్రభాతవార్త-వైద్యం:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రత్యేక దర్శనమైన శ్రీవాణిలో ప్రభుత్వం రూ.100కోట్లను దోచుకుందని తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చి.రాంప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చి మాట్లాడుతూ ప్రత్యేక దర్శనాల పేరుతో స్వామి వారి కోట్లాది రూపాయలను దారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు. దీనిపై టీటీడీ విడుదల చేసిన శ్వేతపత్రంలో దేవాదాయ శాఖ ద్వారా ధనాన్ని ఖర్చు చేశామని అందులో తెలపడం జరిగిందన్నారు. టీటీడీ స్వయంపాలక సంస్థని దానిపై విచారణ చేసే అధికారం లేదన్నారు. రాష్ట్ర ప్రభు త్వంతోపాటు టీటీడీ కూడా టెండర్ల ద్వారా పిలుస్తారన్నారు. వైసీపీ ఏర్పడిన తరువాత శ్వేతపత్రంలో లబ్దిదారుల పేర్లను ఎందుకు విడుదల చేయకుండా టీటీడీ ఎందుకు గోప్యంగా ఉంచిందో తెలపాలని రాంప్రసాద్ కోరారు. మాకు విచారణలో సుమారు నూరు కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని, ఈ అవినీతిపై వెంటనే సంబంధిత అధికారులు విచారణ చేసి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి శ్రీకాకుళం, అంతర్వేది, అన్నవరం, కనకదుర్గమ్మ గుడి లో వెండి సింహాలు దొంగతనానికి గురి కావడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేవాలయాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. దేవాలయాలపై వస్తున్న ఆదాయాలు ఎక్కడికి పోతున్నాయో అర్ధం కాని పరిస్థితిల్లో ప్రజలున్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు బ్రాహ్మణ సంక్షేమ శాఖ, బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేసి రూ.280 కోట్లను వారి అభ్యున్నతికి ఖర్చు చేయడం జరిగిందని వెల్లడించారు. రూ.50కోట్లతో క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేశామన్నారు.తద్వారా వేలాదిమందికి ఉపాధి అవకాశాలను కల్పించిన ఘనత టీడీపీదేనన్నారు. గతంలో 54వేల సభ్యత్వ నమోదులు చేశామని, వైసీపీ ఏర్పడిన నంతరం కనీసం 8వేల సభ్యత్వాలను పూర్తి చేయలేక పోయిందని విమర్శించారు. నాలుగున్నరేళ్ళలో ఆసొసైటీ ఎక్కడ ఉందో కూడా తెలియదని, బడ్జెట్‌లో మాత్రం రూ.800కోట్లు బ్రాహ్మణ కార్పొరేషన్‌కి విడుదల చేశామని ప్రభుత్వం లెక్కలను చూపుతోందన్నారు. ఖర్చు చేసింది శూన్యమని, ఆ నిధులను నవరత్నాలకి మళ్లించారని ఆయన వివరించారు.

గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ల లోనే అమ్మఒడి పెట్టిన ఘనత చంద్రబాబుదన్నారు. వేదపఠనం చేసే పిల్లలకు స్టైఫండ్‌లు అందించామని అన్నారు. కార్పొరేషన్లో నిధులు లేవు, జీతాలు మాత్రం ఆన్‌లైన్‌లో వేస్తు న్నారని, బ్రాహ్మణ కార్పొరేషన్‌ని జగన్ నిర్వీర్యం చేశాడన్నారు. రాష్ట్రంలో బ్రాహ్మణుల ఆస్తులను కూడా కాపాడుకోలేని పరిస్థి తుల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏది ఏమైనా ఇలాంటి సమస్యల నుండి బయటపడాలంటే బ్రాహ్మణు లందరూ కలిసికట్టుగా ఉండి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించుకుంటేనే మన హక్కులను మనం కాపాడుకోగలమన్నారు. మనకు రక్షణ కలగడమే కాకుండా మనకు సంక్షేమాన్ని చంద్రబాబు నాయుడు అందించగలద న్నారు. రాష్ట్రంలో సిక్సీ దేవాలయాలు ఉన్నాయని అందులో పూజారులకి దేవాదాయ శాఖ వేతనాలు చెల్లించదని దేవాలయాలకు ఉన్న భూముల పంటలు చేతికొస్తే మాకు జీతాలు ఇస్తారని పూజాలు తెలపడం జరిగిందన్నారు. ఇలాంటి అనేక సమస్యలు ఎన్నో ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి ఒకటే మార్గమని అది టీడీపీని అధికారంలోకి తీసుకురా వడమే నన్నారు.

ఈ సమావేశంలో ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తడకపల్లి.సుధారాణి, సాయిరాం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న బుచ్చి రాంప్రసాద్

# విద్యార్థులు ఈత నేర్చుకొని ప్రమాదాల నుండి సురక్షితులు కావాలి

## ఉచిత శిక్షణలు పొందిన స్విమ్మర్లకు సర్టిఫికెట్లు బహూకరణ

**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఈత నేర్చు కుని ఆరోగ్యాన్ని కాపాడుకోవటంతోపాటు నీటి ప్రమాదాల్లో తనతోపాటు ఇతరులను కూడా కాపాడే ఉద్దేశ్యంతో వేసవి ఉచిత ఈత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించిన జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ స ప్రతినిధులు ఆదివారం వారికి సర్టిఫికెట్లు పంపిణీచేశారు. ఇలా ఇంతకు ముందు శిక్షణ పొందిన స్విమ్మర్లు ఇటీవల దేశ రాజధాని న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు ఖ్యాతిని సమపార్జిస్తూ 22 మంది పాల్గొని మొత్తం 59 పతకాలు సాధించిన విషయం పాఠకులకు విదితమే. ఆదివారం కౌతావారి అగ్రహారం శ్రీఓంకారేశ్వరస్వామి ఆలయంవద్ద శిక్షణ పొందిన పాలేటి ఒడ్డున శిక్షణ పూర్తిచేసుకున్న స్విమ్మర్లను ప్రోత్సహిస్తూ వారికి అసోసియేషన్ ప్రతిభ సర్టిఫికెట్లు బహూకరించారు.

కార్యక్రమంలో రాంకో సిమెంట్ వైద్యులు రాజా కేశవ్‌ప్రసాద్, జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు- లక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, కార్యనిర్వాహక సభ్యులు కుర్రా శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు తమ్ముళ్ల మధ్య వార్

## పార్థసారథి, సవిత వర్గాల ఘర్షణ

## బస్సుయాత్రలో ఉద్రిక్త వాతావరణం

**పెనుకొండ జూన్25 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర పెనుకొండలో అభాసు పాలైంది. బి.కె.పార్థసారథి, సవితమ్మ వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుంది. నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గపోరు బస్సుయాత్రలో భగ్గుమంది. నువ్వానేనా అనే రీతిలో ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా ముష్టియుద్ధానికి దిగారు. ఇరువర్గాలు తన్నులాటలో ఒక వ్యక్తికి స్వల్పగాయా లైయ్యాయి. తిమ్మాపురం నుంచి పట్టణంలోకి ప్రవేశించిన బస్సుయాత్రను స్వాగతం పలకడానికి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సవితమ్మ వర్గం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. యాత్రలో పాల్గొన్న నాయకుందరికీ పూలమాలు వేసేందుకు సవిత వర్గం నాయకులు, కార్యకర్తలు వేచి ఉన్నారు. ఈనేపథ్యంలో నాయకులు ఎన్టీఆర్ ఇప్పటికే ఆలస్యమైందని ఇలాంటివి అవసరం లేదని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసి జెండా కర్రను విసిరి వేశారు. జెండా కర్ర నేరుగా వెళ్లి శివ అనే వ్యక్తి తలకు తగిలి గాయమైంది. ఈ సంఘటనతో బి.కె వర్గం తరగబడి జెండా కర్ర విసిరిన వ్యక్తిపైకి దాడికి దిగారు. ఇరువర్గాలు ఒక్కరిమీద ఒకరూ పడి ముష్టియుద్ధంకు పాల్పడ్డారు. అక్కడే ఉన్న నాయకులు వారిని వారించే ప్రయత్నం చేసినప్పటికీ ఘర్షణ ఆపలేకపోయారు.జ జై బి.కె, జై సవితమ్మ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి కర్ర విసిన వ్యక్తి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఒకే పార్టీకి చెందిన ఇరువర్గాలు ఇలా ముష్టి యుద్దానికి పాల్పడం ప్రజల్లోచర్చనీయాంశమైంది. పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. ?ఇలాంటి నియోజకవర్గంలో వర్గాపోరుతో నాయకులు, కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇరువర్గాలనాయకులపై అధిష్టానం దృష్టి సారించి ఆదిలోనే వర్గపోరు తుంచివేసి ఉంటే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకునే పరిస్థితులుండవు. ఒక పక్కనాయకులు, మరోపక్క కార్యకర్తలు ఎటుపో వాలో తెల్చుకోలేక సతమతమౌతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం దృష్టి సారించి వర్గాపోరుకు ఫుల్‌స్టాప్ పెట్టకపోతే భవిష్యత్తులో ఇలాంటి సంఘటలు మరిన్ని చోటుచేసుకుని పార్టీ నియోజకవర్గంలో పట్టుకోల్పోయో ప్రమాదంఉందనివిశ్లేషకులు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు.



తన్నుకుంటున్న టిడిపి కార్యకర్తలు



పోలీసులు లాక్కెళ్లుతున్న ఘర్షణకు కారకుడైన వ్యక్తి

# టీస్టాల్‌లో చోరీకి బాలుడు యత్నం.. విద్యుత్‌షాక్‌తో మృతి



**గుంటూరు, జూన్ 25 ప్రభాతవార్త :** విద్యుత్‌షాక్‌తో బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం స్థానికంగా పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాలకు సమీపంలో ఈ సంఘటన జరిగింది. లింగంగుంట్ల ప్రభుత్వసుపత్రి సమీపంలో టీస్టాల్ నిర్వహకులు యధావిధిగా షాపు మూసి వేసి శనివారం రాత్రి ఇంటికి వెళ్లారు. కాగా టీస్టాల్‌లో చోరీ చేసేందుకు మణికంఠ అనే 13సంవత్సరాల బాలుడు ప్రయత్నించాడు. చోరీ చేసే క్రమంలో బాలునికి కరెంట్‌షాక్ తగిలింది. దీంతో అక్కడకక్కడే మణికంఠ మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు మృతదేహాన్ని పోలీస్‌లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# బస్సు యాత్రకు అనూహ్యస్పందన

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో :** చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం రొద్దంలో చైతన్య యాత్రకు అడుగడుగునా జనాలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా మండలంలో రొద్దం తురకలపట్నం చినమంతూరు చెరుకూరు పెదమంతూరు కలిపి గ్రామాల్లో బస్సు యాత్ర పర్యటన కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎంపి నిమ్మలకిష్టప్ప, గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎక్కడ చూసినా హత్యలు హత్యాచారాలు దుర్మార్గాలు దొంగతనాలు బెదిరింపులు తప్ప రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి సంక్షేమం లేదని ఐదు సంవత్సరాల పాప నుంచి 60 సంవత్సరాల వృద్ధులను అత్యాచారాలు చేస్తున్నారని రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండాపోయిందని మహిళ్యా సాధికారత అంటే జగన్ ప్రభుత్వంలో ఇదే నేమోనని తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బస్సు యాత్ర మొదలు పెట్టినప్పుడు నుంచి వైఎస్ఆర్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతుందన్నారు. మండలంలో ఎక్కడ చూసినా తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు కనపడుతున్నాయని భవనాలు స్కూల్ కాలేజీ సిమెంట్ రోడ్లు అంగన్‌వాడీ సెంటర్లు ఒకటేమిటి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే ఈ రోజు ప్రజల్లోకి వస్తున్నామన్నారు. అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకి రెండు కలలాంటివని జనాలు ఈ రోజున మార్పు కోసం ఆరాట పడుతున్నారని అందు కోసం మహిళలకు పెద్దపీట వేస్తూ మినీ మేనిఫెస్టో విడుదల చేసేమన్నారు. ఈ రోజు ఎక్కడ చూసినా రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు మద్యపానం అక్రమంగా ఏరులై పారుతుంది అన్నారు. ఆ రోజున చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంపద సృష్టించి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశాడు. ఈ రోజున జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో భవనాలను భూములను ఖజానాలను అమ్మకానికి పెట్టి రాష్ట్రాన్ని దివాలా తీశారు. కేసుల భయంతో కేంద్రం వద్ద మోకరిల్లితో రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురాలేని దద్దమ్మని నెల నెల ఒకటో తారీఖున అధికారులకు వేల్చిన జీవితాలను 15వ తారీఖున వరి ఖాతాలోకి వేస్తున్నారని నెల వచ్చిందంటే అప్పుడు ఎక్కడ దొరుకుతుందని వారి దగ్గరికి వెళ్లి అడ్డుక్కుతినే పరిస్థితి రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చాడు అన్నారు. అన్ని వర్గాల వారు ఈ రోజున వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని చీదరించే పరిస్థితి ఏర్పడిందని ఇలాగే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగితే కడపలో ఉన్న చంటి బిడ్డకు కూడా అప్పు మోపే పరిస్థితి వస్తుందని ఎద్దేవా చేశారు. మండలంలో అడుగుపెట్టిన తేదేపా శ్రేణులకు మండల ప్రజలు అడుగడుగునా నీరాజుల పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ డబ్బులు వాయిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిటి నాయుడు అంబిక లక్ష్మినారాయణ సవితమ్మ, సుబ్బరత్నమ్మ, నరసింహులు, చిన్నపయ్య, జివిపి నాయుడు మాధవ నాయుడు, చంద్రమౌళి నరహరి, వెంకటరామిరెడ్డి, రామకృష్ణ మురళి, నాగేంద్ర, పవన్ కార్యకర్తలు, నందమూరి అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎక్కడ సమస్యలు తలెత్తకుండా పోలీసులలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



బహిరంగ సభ సమావేశంలో మాట్లాడుతున్న బికె.పార్థసారధి, భారీగా తరలివచ్చిన టిడిపి అభిమానులు



కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

# వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో శాంతిభద్రతలు మృగ్యం

## వ్యూహం సినిమాలో కాంగ్రెస్ నేతలను కించపరిస్తే రాంగోపాల్ వర్మను బట్టలు ఊడ దీసి కొడతాం: గిడుగు రుద్రరాజు

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని, రాష్ట్రంలో శాంతి భద్రతలు అడుగంటాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ధ్వజమెత్తారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు జంగా గౌతమ్‌తో కలిసి పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు విలేకరులతో మాట్లాడారు. వైసీపీ పాలనలో దళితులపై పేదలపై దాడులు పెరిగిపోయాయని, ఈ దాడులపై అధికారులు తమ చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. వ్యూహం పేరుతో సినిమా ట్రైలర్‌ను సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ విడుదల చేయడానికి కాంగ్రెస్ చీఫ్ గిడుగు రుద్రరాజు సీరియస్ అయ్యారు. వ్యూహం సినిమాలో కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీకాని ఇతర కాంగ్రెస్ నేతలను కించపరిచే విధంగా చూస్తే దర్శకుడు రాంగోపాల్ వర్మ గుడ్డలు ఊడదీసి కొడతామని కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నట్లు ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, ముఖ్య నాయకులు దాదా గాంధీ, సాఓప శంకర్; వాసు, రవి కృప రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో రైలు మార్గం పనులు

# అనేక రైళ్లు రద్దు, మరికొన్ని పాక్షిక రద్దు, ఇంకొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 25 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఈ నెల 26 సోమవారం నుంచి జులై 02 వరకు యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్న రైలు మార్గం పనుల నేపథ్యంలో ఆయా మార్గాల్లో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంలో పాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేయగా, ఇంకొన్ని రైళ్లను దారిమ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** లింగంపల్లి-హైదరాబాద్-లింగంపల్లి మధ్య తిరిగే యంయంటిఎస్ రైలు సర్వీసులతోపాటు, చందానగర్-లింగంపల్లి-చందానగర్, లింగంపల్లి-ఫలక్‌నుమా-లింగంపల్లి, రామచంద్రాపురం-ఫలక్‌నుమాల మధ్య తిరిగే ఎంఎంటిఎస్ రైలుసర్వీసులను రద్దుచేశారు. వీటితోపాటు విజయవాడ-బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 07978 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జులై ఒకటి వరకు, బిట్రగుంట-విజయవాడల మధ్యతిరిగే నెంబర్ 07977 రైలును, రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/57 రైళ్లను ఈ నెల 26 సోమవారం నుంచి జూలై 02 వరకు రద్దు చేశారు. బిట్రగుంట-చెన్నై సెంట్రల్ బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 17237/ 38 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 26 సోమవారం నుంచి ఈ నెల 30 వరకు రద్దు చేశారు.

# సీనియర్ జర్నలిస్టు, ఐజెయు పూర్వ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు మృతి



అంబటి ఆంజనేయులు(ఫైల్)

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ జర్నలిస్టు ఉద్యమాల్లోను., నూస పేపర్ప్ వర్కర్స్ యూనియన్‌ల్లోను క్రియాశీల కంగా పాల్గొన్న అంబటి ఆంజనేయులు(80) ఆదివారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో హృద్రోగంతో చికిత్స పొందుతూ మరణించారు. ఎపీయుడబ్ల్యుజె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాఖలో అధ్యక్షునిగా,ఉపాధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పని చేసారు.ఐజెయూలో జాతీయ ఉపాధ్యక్షునిగా, ప్రస్తుతం స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు.ఆయన మరణం పట్ల సమాచార శాఖా మంత్రి వేణుగోపాలకృష్ణ, ఆ శాఖ పూర్వ మంత్రి పేర్ని వెంకట్రామయ్య తీవ్ర విచారం వ్యక్తం చేసారు ఎపీడబ్యుయుజె విజయవాడ అర్బన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావా రవి,కొండా రాజేశ్వరరావు,యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐవి సుబ్బారావు,చందు జనార్దన్, యూనియన్ జిల్లా వ్యవస్థాపకుడు ఘంటా విజయకుమార్,ప్రెస్‌క్ల బ్బు అధ్యక్షుడు నిమ్మరాజు చలపతిరావు, ఎపీడబ్ల్యుజెఫ్ నగర కార్యదర్శి కలిమికొండ సాంబశివరావు, ఎపీడబ్ల్యుయుజె ఎలక్ట్రానిక్ విభాగం నాయకుడు కె.జయరాజు,విజయవాడ ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణువర్ధన్,వెల్లంపల్లి శ్రీనివా సరావు,గద్దెరామ్మోహనరావు,మాజీ మంత్రి దేవినేని ఉమా,వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు బడే ప్రభాకరరావు,శ్రీరాం యాదవ్, కలిమికొండ సాంబశి వరావు(కలిమిశ్రీ),దారా గోపి.ఢిల్లీబాబురెడ్డి, ఎంఎల్‌సీలు పంచుమర్తి అనురాధ, మొండితోక అరుణ్‌కుమార్, సీపీఐ నాయకులు కె.రామకృష్ణ.సీపీఎం నాయకులు సిహెచ్ బాబురావు తీవ్ర సంతాపంతెలిపారు. ఆంజనేయులు సుదీర్ఘకాలం ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌ల్లో పనిచేసారు.

# దగాపడిన మున్నూరుకాపులకు న్యాయం చేయాలి

## రాష్ట్ర బలహీన వర్గాల సమితి అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్‌పటేల్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దశాబ్దాలుగా దగాపడ్డ మున్నూరుకాపు కులానికి ఇప్పటికైనా న్యాయం చేయాలని తెలంగాణ బలహీన వర్గాల సమితి అధ్యక్షులు ఉగ్గే శ్రీనివాస్‌పటేల్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ బలహీన వర్గాల సమితి ఆధ్వర్యంలో మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి శ్రీనివాస్‌పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎందరో మున్నూరుకాపు సోదరులు ప్రాణాలకు తెగించి పోరాడారని గుర్తు చేశారు. బీసీలలో సగం శాతం ఉన్న మున్నూరుకాపు ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో పేరు చివర రెడ్డి అని పెట్టుకోవటం వల్ల సమగ్రకుటుంబసర్వేలో ఓసీ అని రాయటం జరిగిందని, దీనివల్ల ఇతర బీసీ కులాలకు అందుతున్న సంక్షేమ పథకాలు మున్నూరుకాపుకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 9 మంది ఎంఎల్‌ఏలు, నలుగురు ఎంపీలు, ఒక మంత్రి ఉన్నప్పటికీ మున్నూరుకాపు కార్పోరేషన్ గురించి ఎక్కడా ప్రస్తావించటం లేదని వాపోయారు. మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని, మున్నూరుకాపు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, భీమా చేయాలని, తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ డీలో ఉన్న మున్నూరుకాపును బీసీ ఏ లోకి మార్చాలని, లేదా మున్నూరుకాపుల కోసం ప్రత్యేకంగా పదిశాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. మహాధర్నా కార్యక్రమంలో కార్పోరేటర్‌లు రాజ్యలక్ష్మి, లక్ష్మీనారాయణ, నాయకులు వేల్పూరి శ్రీనివాసరావు, మామిళ్ల శ్రీనివాస్, కంటె సాయన్న, కటికం మహేష్, బిళ్లకంటి శ్రీనివాస్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భవనాలకు ఎంతో విలువైన భూములు

## స్వరాష్ట్రంలో గౌడ్ల సంక్షేమానికి పెద్దపీట: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 25, ప్రభాతవార్త :** బడుగుల ఆత్మీయ భవన నిర్మాణాల కోసం సిఎం కెసిఆర్ రూ.10.వేల కోట్ల విలువచేసే భూములను కేటాయించి ఆదుకుంటున్నారని క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గండి పేట మండలం కోకాపేట్‌లో గౌడ్ల ఆత్మీయ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గౌడ్లపై సవతితల్లి ప్రేమను ఒలకబోశాయని, కల్లును హైదరా బాద్‌లో నిషేధించాయన్నారు. స్వరాష్ట్రంలో కల్లు దుకాణాలపై ఎక్సైజ్ వేధింపులు ఆపా మని, వైన్‌షాపులలో 15 శాతం రిజర్వేషన్‌ను కల్పించామన్నారు. నీరా పాల సీని తీసుకువచ్చి గౌడ్ల ఆదాయాన్ని పెంచేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వ హిస్తున్నామని, ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతు న్నామన్నారు. తాటిచెట్టుపై గీత కార్మికులు చనిపోతే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే పొట్టి తాటిచెట్లను నాటబోతున్నామని, చెట్ల పైకి సులువుగా ఎక్కే మిషన్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కల్లును గౌడ్లు కల్తీ చేయబోరని, కల్లుబార్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు తెలంగాణలో రూ.1200 కోట్లను పెన్షన్‌గా గౌడ్లకు ఇచ్చామని గుర్తు చేశారు. మన కోసం



ఆదివారం కోకాపేట్‌లో గౌడ్ల ఆత్మీయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్ తదితరులు

ఇంతచేస్తున్న బిఆర్‌ఎస్ సర్కారుకు మనమంతా అండగా నిలువాల్సిన అవసరం ఉందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

# బొగ్గుగని కార్మికుల వేతనాల పెంపు

**బేసిక్‌లో కనీసం 10 శాతం, అలవెన్సుల్లో 25 శాతం పెరుగుదల**

**కార్మిక సంఘాలతో కుదిరిన ఒప్పందానికి కేంద్రం ఆమోదం**

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** బొగ్గు గని కార్మికులకు వేతనాలు భారీగా పెరగనున్నాయి. కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ సంస్థల పరిధిలోని నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల జీతాల సవరణపై కార్మిక సంఘాలతో కుదిరిన ఒప్పందానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదాన్ని తెలిపింది. ఈ పెరిగిన వేతనాలు 2021 జూలై నెల నుండి వర్తించేలా వేతన సవరణ అమలు కానుంది. ఈ మేరకు ఈ విషయాన్ని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. పెంచిన వేతనాల నిమిత్తం 21 నెలల కాలానికి అంటే 2021 జూలై 1 నుండి 2023 మార్చి 31 వ తేదీ వరకూ మొత్తం 9,252.24 కోట్ల రూపాయలను ఇప్పటికే కోల్ ఇండియా ప్రత్యేకంగా కేటాయించింది. బేసిక్, వేరియబుల్ డియర్‌నెస్ అవెన్స్ (వీడీఏ), స్పెషల్ డియర్‌నెస్ అలవెన్స్ (ఎస్‌డీఏ)లో కనీసం 19 శాతం పెరుగుదల ఉండేలా కనీస గ్యారెంటెడ్ బెనిఫిట్ సౌకర్యాన్ని కల్పించారు. ఇతర అలవెన్సుల్లో 25 శాతం పెరుగుదల ఉండనుంది. ఈ మేరకు మే నెలలో కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ యజమాన్యాలు, ఐదు కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య ఒప్పందం జరిగింది. ఈ కారణంగా దేశ వ్యాప్తంగా మొత్తం 2.81 లక్షల మంది బొగ్గు గని కార్మికులకు లబ్ది చేకూరనుంది.

# అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాధనం దుర్వినియోగం

**● టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం**

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పాలనలో ప్రజాప్రతినిధులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారని ..అమర వీరుల త్యాగాలతో ఏర్పాడిన తెలంగాణలో కెసిఆర్ కుటుంబం భోగం అనుభవిస్తుందని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ సమాఖ్య అధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ కోదండరాంతోపాటు రిటైర్డ్ ఐపిఎస్ అకునూరి మురళి, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భం గా కోదండరాం మాట్లాడుతూ దేశంలో కెసిఆర్ లాంటి అరాచక పాలన ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. ప్రజల భూమిని 50లక్షలకు కొనుగోలు చేసిన బిఆర్‌ఎస్ నేతలు అధికారాన్ని అడ్డు పెట్టుకుని 8కోట్లకు అమ్ముకుం టున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అడ్డగోలుగా దోచుకున్నారని విమర్శిం చారు. మిషన్‌భగీరథ పథకంలో ..పాలను పిండినట్లు పేద ప్రజల పైసలు పిండుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐపిఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ కెసిఆర్ సిఎం కుర్చీలో కూర్చున్న 7నెలల్లోనే ప్రగతిభవన్‌ను కట్టించారని .. అలాంటిది ఎందరో మహనీయులు మేధావులు కొట్లాడి ఉద్యమంలో పాల్గొని వారి ప్రాణాలను త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణలో వారికి అమరవీరుల స్థూపం కట్టడానికి తొమ్మిది సంవత్సరాలు పట్టిందన్నారు. శిలాఫలకంలో కనీసం అమరులైన వారి పేర్లు పెట్టకపోవడం విచారకరమన్నారు. మాజీ హైకోర్టు న్యామూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందని కానీ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులపై పెట్టిన కేసులకు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని వారిపై ఉన్న కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సుప్రీంకోర్టు న్యాయవాది నిరుప్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు విఠల్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం, అకునూరి మురళి తదితరులు

# అలనాటి చరిత్రకు అనవాలు కొండవీడు కోట

## : గుంటూరు కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి

**యడ్లపాడు, జూన్ 25, ప్రభాతవార్త :** చరిత్ర కలిగిన కొండవీడు అలనాటి చరిత్రకి అనవాలు నేటికి పదిలంగా ఉండటం నేటి తరానికి అవి కనువిందు చేయనున్నాయని గుంటూరు జిల్లా కలెక్టరు ఎం



వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని చరిత్ర కలిగిన కొండవీడు కోట ప్రాంతాన్ని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి కొండవీటి అందాలను తిలకించారు. వారితోపాటు కొండవీడు అభివృద్ధి కమిటి కన్వీనర్ కల్లి శివారెడ్డి కొండవీడు కోట జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు అలనాటి పురాతన చారిత్రక కట్టడాల విశిష్టత చెరువులు, బావులు, నేటికి ఉన్న కొండవీడు కోటపై ప్రాకారాలు వాటి మధ్య బురుజులు, నిర్మాణంలో ఉన్న దేవాలయాలు, పార్కులకు సంబంధించిన వివరాలను వారికి తెలిపారు. కొండవీడు ప్రాంతములో అనే ఔషద మొక్కల వివరాలు వాటి వల్ల కలిగే ప్రయోనాలు తదితర అంశాలను వివరించారు. అనంతరం సమీపంలో రెడ్డి రాజుల మ్యూజియాన్ని సందర్శించారు.

# మాగాణీ భూములలో వ్యవసాయపనులు ప్రారంభించిన రైతులు

**కొల్లిపర,జూన్ 25 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో గత రెండు రోజుల నుంచి భారీ వర్షాలు పడటంతో ముమ్మరంగా వ్యవసాయపనులు ప్రారంభమయ్యాయి.ముందుగా కౌలురైతులు భూముల కౌలు ధరలు కాయపరచుకుని సాగు సిద్ధం అవుతున్నారు.రైతులు పొలాలలో మొక్కజొన్న మోడు ఏరివేయటం,సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువులు



చిమ్మించటం,దుక్కులు చేయించటం వంటి పనులతో రైతులు బిజీబిజీగా ఉన్నారు.నాణ్యమైన వరి విత్తనాలు ఎంపిక చేసుకుంటున్నారు.ముందుగా ఈ ప్రాంతంలో భూములకు సూటు అయ్యే మంచి దిగుబడులు సాధించి పెట్టే విత్తనాలను ఎంపిక చేసుకుని కొనుగోలు చేస్తున్నారు.కొందరు రైతులు దూర ప్రాంతాల నుంచి కొత్త వెరైటీలను తెచ్చుకుంటున్నారు. మండలంలోని అత్తోట,కుంచవరం, దంతలూరు, మున్నంగి,వల్లభాపురం,



అత్తలూరువారిపాలెం, పిడపర్రు,కొల్లిపర,తూములూరు,దావులూరు, జెముడుబాడు గ్రామాల పరిధిలో రైతులు ఎక్కువుగా వరిసాగు చేస్తుంటారు.ఇప్పటికే ఎక్కువ మంది రైతులు మెట్ట,మాగాణీ భూములలో బోర్లు ఉన్న నారుమళ్ళు పోసేందుకు సిద్ధం అవుతున్నారు.కొద్ది మంది రైతులు మాత్రమే కాలవల ద్వారా వచ్చే నీరు కోసం ఎదురు చూస్తున్నారు.ఇదేవిధంగా కొల్లూరు మండలంలోని ఎక్కువ గ్రామాలలో మెట్టపంటలు సాగుబడిలో ఉన్నప్పటికీ చిలుమూరు. ఈపూరు,దోనేపూడి,క్రాప,రావికంపాడు, ముసలిపాడు,అనంతవరం గ్రామాలలోని మాగాణీ భూములలో నారుమడులు పోసేందుకు రైతులు సిద్దమయ్యారు.

# డిస్కంల బకాయిలు రూ.1,19,510 కోట్లు

**రుణం తీసుకునే వెసులుబాటు కల్పించిన విద్యుత్ శాఖ**

**ఆర్థిక క్రమశిక్షణకై కేంద్రం కార్యాచరణ అమలు**

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి దేశ వ్యాప్తంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో సహా వివిధ రాష్ట్రాల పంపిణీ సంస్థల నుండి విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు మొత్తం 1,19,510 కోట్ల రూపాయల మేర బకాయిలు రావాల్సి ఉంది. ఇందులో ఇప్పటికే 28,449 కోట్ల రూపాయల మేర వాయిదా మీరిన బకాయిలు ఉన్నాయి. గత నెల మొదటి వారానికి ఉన్న ఈ మొత్తం బకాయిల్లో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు 5,855 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, వీటిలో 1,325 కోట్ల రూపాయలు వాయిదా మీరినవి ఉన్నాయి. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) నుండి 1,703 కోట్ల రూపాయల బకాయిల్లో 249 కోట్ల రూపాయలు, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) నుండి 4,152 కోట్ల రూపాయలకు గాను 1,076 కోట్ల రూపాయల మేర వాయిదా మీరిన బాకాయిలు ఉన్నాయి.

అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, పవర్ పర్చేజ్ కో ఆర్డినేషన్ కమిటీ నుండి మొత్తం 5,868 కోట్ల రూపాయలు బకాయిలు పడగా, ఇందులో 1,484 కోట్ల రూపాయలు వాయిదా మీరినవి ఉన్నాయి. వీటితో పాటు, చత్తీస్‌ఘడ్ విద్యుత్ పంపిణీ సంస్థల నుండి 3,330 కోట్ల రూపాయలు, జమ్మూ కశ్మీర్ నుండి 8,721 కోట్ల రూపాయలు, జార్ఖండ్ నుండి 3,894 కోట్ల రూపాయలు, కర్నాటక నుండి 11,094 కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్ నుండి 6,800 కోట్ల రూపాయలు, మహారాష్ట్ర నుండి 14,174 కోట్ల రూపాయలు, రాజస్థాన్ నుండి 11,513 రూపయలు, తమిళనాడు 14,024 కోట్ల రూపాయలు, ఉత్తరప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు 5,410 రూపాయలు విద్యుత్ కొనుగోళ్లకు సంబధించిన బకాయిలను చెల్లించాల్సి ఉంది.

నెలవారీ సర్ చార్జ్‌కు లోబడి ప్రస్తుత వాయిదా మీరిన బకాయిలను ఆయా రాష్ట్రాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ బకాయిలను తీర్చడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ నుండి రుణాలు పొందే వెసులు బాటును కేంద్రం కల్పించింది. కాగా విద్యుత్ పంపిణీ సంస్థల్లో ఆర్థిక క్రమశిక్షణు తీసుకువచ్చేందుకు కేంద్రం కార్యాచరణను రూపొందించి వాటిని అమలు చేస్తోంది. ఇదే సమయంలో పంపిణీలో జరుగుతున్న నష్టాలను తగ్గించడం, ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాలను పొందడానికి, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను మిషన్ మోడ్‌లో ఏర్పాటు, ఇంధన ప్రవాహాల ఆటోమేటిక్ కొలత, శక్తి అకౌంటింగ్, మానవ ప్రమేయం లేకుండా ఆడిటింగ్ చేయడం వంటి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటరింగ్, అనుబంధ అడ్వాన్స్‌డ్ మీటరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుతో పాటు, ఫీడర్, పంపినీ ట్రాన్స్ ఫార్మర్ స్థాయి వద్ద ఏర్పాటు చేసే వ్యవస్థ, అధిక నష్టాన్ని గుర్తించే కార్యక్రమాలను అమలు చేస్తోంది.

అదేవిధంగా ఆర్థికభద్రత, సుస్థితర విద్యుత్ రంగం కలిగి ఉండాలనే లక్ష్యంతో పంపిణీ సంస్థల పనితీరు ఆధారంగా, ఫలితాల ఆధారిత పథకాలను అమలు చేస్తోంది. విద్యుత్ మంత్రిత్వ శాఖ చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో నవీకరించిన పంపిణీ రంగ పథకం, విద్యుత్ (లేట్ పేమెంట్ సర్ చార్జ్, సంబంధిత వ్యవహారాలు) నిబంధనలు, విద్యుత్ సంస్కరణలు, కార్పొరేట్ గవర్నెన్స్ మార్గదర్శకాలు, విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్, గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ, ప్రధానమంత్రి కుసుమ్ ఆధారిత రుణ సదుపాయాలను కల్పించింది.

# చైతన్య రథయాత్రను జయప్రదం చేయాలి

**దుర్గి, జూన్ 25, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్యరథయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశంపార్టీ మాచర్ల నియోజకర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ నెల 27న కారంపూడి నుంచి నిర్వహిస్తున్న చైతన్యరథయాత్ర దుర్గిలో నిర్వహిస్తున్న సందర్భంగా దుర్గిలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ప్రదేశాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం టిడిపి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రస్తుతం వైసిపి పార్టీ తుంగలో తొక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇటీవల ప్రకటించిన పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ చైతన్యరథయాత్రలో, బహిరంగ సభకు ముఖ్యనేతలు రానున్నారని పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్ర, బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కుర్రి శివనాగిరెడ్డి, మేకలదాసు, మాగులూరి నాగయ్య, సింగు నాగేశ్వరరావు, దుగ్గెంపూడి జానకిరామయ్య, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చెన్నయ్య, పసుమర్తి బుజ్జి పాల్గొన్నారు.



# ఐటిసి చేతికి కమలాపురం బిల్ట్

**● కార్మికులకు సెటిల్‌మెంట్ పూర్తి**

**మంగపేట, జూన్ 25, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో ఉన్న బిల్ట్‌ను ఐటీసీ కంపెనీ కొనుగోలు చేసినట్లు సమాచారం. గత 10రోజుల క్రితం బిల్ట్ కార్మికులకు సెటిల్‌మెంట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఫిన్ క్విస్ట్ ఫైనాన్స్ సంస్థ బిల్ట్‌ను టేకోవర్ చేసుకుంది. ఎన్‌సీఎల్‌టీ కోర్టు ధ్వారా సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేశారు. సుమారు 50మంది కార్మికులకు సెటిల్‌మెంట్ చేయలేదని సమాచారం. ఈ పరిణామాలతో కమలాపురం గ్రామానికి పూర్వ వైభవం రానుంది. గత 7 సంవత్సరాల కార్మికుల నిరీక్షణకు ఎట్టకేలకు తెర పడినట్లైంది. అసలు బిల్ట్‌ను తెరుస్తారా లేక మూస్తారా అన్నదానికి తెర పడింది. ఎన్‌సీఎల్‌టీ కోర్టు కార్మికులకు తీరని అన్యాయం చేసింది. ఒక్కో కార్మికునికి సుమారు 10 లక్షలకు పైగా జీతాలు రావాల్సి ఉండగా కేవలం రూపాయలు 50వేల నుండి 3లక్షల లోపు కార్మికులకు ఇచ్చారు. అసలు కార్మికులకు ఏవింగా సెటిల్‌మెంట్ చేశారు అన్నది ప్రశ్నార్థకం. 50 మంది పైగా కార్మికులకు సెటిల్‌మెంట కాకపో వడం తో వారు ఎవరిని అడగాలి ఏమి చేయా లో తెలియని పరిస్థితి నెలకొందని. బిల్ట్ కనుక ఐటీసీ చేతికి వెళ్ళితే కమలాపురం గ్రామానికి మహర్ధశ పట్టనుంది. త్వరలోనే కమలాపురం బిల్ట్‌కు ఫిన్ క్విస్ట్, ఐటీసీకి సంబంధించిన మేనేజర్లు త్వరలో రానున్నారు. ప్రభుత్వం, యాజమాన్యం, కోర్టు కార్మికులకు తీరనిఅన్యాయం చేసిందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కమలాపురం బిల్ట్

## సూపర్ హ్యాట్రిక్ సాధించిన శ్రీలంక

### 133 పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి

**బులవాయో:** ఐసిసి నిర్వహిస్తున్న ప్రపంచ కప్ క్వాలిఫయర్‌లో శ్రీలంక హ్యాట్రిక్ విజయం సాధించింది. వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్‌మ్యాచ్‌లో శ్రీలంక ఐర్లాండ్‌తో జరిగినపోరులో 133 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.
సూపర్‌సిక్స్‌కు అర్హత సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 49.5 ఓవర్లలో 325 పరుగులకు ఆలౌట్ అయింది. దిముత్‌కరుణరత్నే 103 బంతుల్లో 103 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లుసెంచరీలతో చెలరేగాడు. సమరవిక్రమ 86 బంతుల్లో 82




పరుగులుచేసాడు. చనాలుగుఫోర్లుసాధించి అర్ధశతకంతో చెలరేగాడు. చివరిలో ధనంజయ డిసిల్వా 35 బంతుల్లో 42 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాంతో శ్రీలంక భారీ స్కోరుసాధించింది. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ నాలుగు వికెట్లు, మెకార్థి మూడు వికెట్లు తీసాడు. గ్యారెట్ డెలానికి రెండువికెట్లు దక్కాయి. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ 31 ఓవర్లలో 192 పరుగులకు ఆలౌట్ అయింది. హసరంగ మరోసారి ఐదు వికెట్లతో చెలరేగాడు.
తీక్షణ రెండు వికెట్లుసాధించాడు. ఐర్లాండ్ బ్యాటింగ్‌లోకర్టీస్ కిక్యాంఫర్ 39, హ్యారీ టెక్టార్ 33 మినహా మిగిలిన అందరూ విఫలం అయ్యారు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లోను ఓడిన ఐర్లాండ్ సూపర్‌సిక్స్ రేసునుంచి తప్పుకుంది. అంతేకాకుండా భారత్ వేదికగా జరిగే వన్డేప్రపంచకప్‌నుంచి వైదొలిగింది. గ్రూప్‌బినుంచి శ్రీలంక స్కాట్లాండ్ ఒమన్‌లు సూపర్‌సిక్స్ చేరుకున్నాయి.



## బిసిసిఐకి సర్ఫరాజ్‌ఖాన్ కౌంటర్

**ముంబయి:** వెస్టిండీస్‌పర్యటనకు భారత్‌జట్టు ఎంపికపై దుమారం రేగుతోంది. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోఅద్భుతంగా రాణించిన సర్ఫరాజ్‌ఖాన్‌ను టీమిండియా టెస్టుజట్టులోకి ఎంపికచేయకపోవడంపై మాజీలు క్రికెట్ విశ్లేషకులు బహిరంగవిమర్శలుచేసారు. 20 ఓవర్ల టోర్నీ ఐపిఎల్ ఆధారంగా టెస్ట్‌టీమ్‌ను ఎలా ఎంపికచేస్తారంటూ బిసిసిఐ సెలక్షన్‌కమిటీని తీవ్రంగా విమర్శించారు.
మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్; వసీం జాఫర్‌లతో సహా పలువురుమాజీలు టెస్టు జట్టు ఎంపికపై బహిరంగ విమర్శలు గుప్పిస్తున్నారు. జట్టుకు ఎంపిక కాకపోవడంపై సర్ఫరాజ్ కూడా స్పందించాడు. బిసిసిఐ కౌంటర్‌ఇచ్చేలా తన ఇన్‌స్టాగ్రామ్‌లో విడియో పంచుకున్నాడు.
రంజీలో తన గణాంకాలు సహా తన బ్యాటింగ్ వివరాలు, పరుగులున్నాయి. ఈపోస్టుకు సర్ఫరాజ్‌ఖాన్ క్యాప్షన్ ఇవ్వలేదు. కానీ క్రికెట్ అభిమానులు తన బ్యాటింగ్‌చూడండయ్యాబాబూ అనే విధంగా కౌంటర్ ఇచ్చాడని చెపుతున్నారు. బోర్డర్‌గవాస్కర్, బంగ్లాదేశ్ సిరీస్‌కు కూడా ఎంపికచేయాలేదు. వెస్టిండీస్ సిరీస్‌కు ఎంపికచేస్తాని భావించారు.
ఇపుడు ఆతడిని కాదని ఐపిఎల్‌లో బాగా ఆడారని యశస్విజైస్వాల్, రుతురాజ్‌గైక్వాడ్‌లకు ఛాన్స్ ఇవ్వడంపై భారీస్థాయిలో వమిర్శలు వచ్చాయి. 25 ఏళ్ల సర్ఫరాజ్‌ఖాన్ దేశవాళీ టోర్నీల్లో పరుగులు ర్యాలీతీసాడు. 37 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌ల్లో సుమారు 80 సగటుతో 3505 పరుగులుచేసాడు. 13 సెంచరీలు, తొమ్మిది ఫిఫ్టీలున్నాయి.

## టీమిండియాకు చుక్కలు చూపిస్తా

### విండీస్ స్టార్ బ్యాటర్ బ్లాక్‌వుడ్

**డొమెనికా:** వెస్టిండీస్ పర్యటనకువెళుతున్న టీమిండియాకు తన సత్తాచూపించి చుక్కలు చూపిస్తానని వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ జెర్మెన్ బ్లాక్‌వుడ్ పేర్కొన్నాడు. భారత్‌తో టెస్టుసిరీస్‌లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నానని బ్లాక్‌వుడ్ అన్నాడు. 31 ఏళ్ల బ్లాక్‌వుడ్‌ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. బ్లాక్‌వుడ్ దేశవాళీ క్రికెట్‌లోపరుగులు వరద పారిస్తున్నాడు. ఇదే జోరును టీమిండియాపైకూడా కొనసాగించాలని ఆతడు ఆశిస్తున్నాడు. టీమిండియాతో టెస్టుసిరీస్ ఆడేందుకు




ఆతృతగా ఉన్నానన్నాడు. నేను చివరిసారి భారత్‌తో ఆడినపుడు అంతగా రాణించలేకపోయాను. కానీ ఈసారి మాత్రం చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నట్లు తెలిపాడు. తాను ఈసిరీస్‌కోసం చాలా కష్టపడినట్లు చెపుతూ భారీ స్కోర్లు సాధిస్తానని, రెండేళ్లుగా మేం టెస్టుల్లో మంచిగా రాణిస్తున్నట్లు తెలిపాడు. ఈసారిభారత్‌పైగెలిచి మా సత్తా చాటాలి అనుకుంటున్నట్లు చెప్పాడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లలో భారత్ ఒకటని మేం అద్భుతప్రదర్శనతో మా సొంతగడ్డపై టీమిండియాను ఓడిస్తామని బ్లాక్‌వుడ్‌ధీమా వ్యక్తంచేసాడు.



## ఓటమి చెందిన విండీస్‌కు ఐసిసి మరో ఝలక్

**ట్రినిడాడ్:** వన్డేప్రంచకప్ క్వాలిఫయర్స్‌లో వెస్టిండీస్‌కు జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్‌చేసినందుకుగాను ఆజట్టు మ్యాచ్‌ఫీజులో 60శాతం కోత పడింది. నిర్ణీత సమయంలోపు మూడు ఓవర్లు తక్కువ వేసినందుకు ఓవర్‌కు 20శాతం చొప్పున ఆటగాల్ల మ్యాచ్‌ఫీజులో 60శాతంకోవిధించారు. కెప్టెన్ షైయ్‌హోప్ తప్పును జరిమానాలను అంగీకరించడంతో ఇక అధికారిక విచారణ ఉండదు. జింబాబ్వేచేతిలో వెస్టిండీస్ 35 పరుగులతో అనూహ్య ఓటమి చవిచూసింది. సికిందర్‌రజా 58, ర్యాన్‌బర్ల్ 50, క్రెయిగ్ ఎర్విన్ 47పరుగులతో రాణించడంతో జింబాబ్వే 268 పరుగులుచేసి ఆలౌట్ అయింది. అనంతరం చటార 3/52, సికిందర్‌రజా 2/36, ఎంగరవ 2/25, ముజరబాని 2/33ల ధాటికి విడీస్ 44.4 ఓవర్లలో 233 పరుగులకే ఆలౌట్ అయింది. కైల్‌మేయర్స్ 56, చేజ్44, పూరన్ 34 మినహా బ్యాటర్లు విఫలం అయ్యారు. ఈ మ్యాచ్‌ఓడినప్పటికీ తొలతిరెండు మ్యాచ్‌ల్లో నెగ్గడంతో విండీస్ సూపర్‌సిక్స్‌కు అర్హత సాధించింది. జింబాబ్వే, నెదర్లాండ్స్ కూడా గ్రూప్‌యే నుంచి ముందంజవేసాయి. నేపాల్ అమెరికా, సూపర్‌సిక్స్ రేసుకు దూరం అయ్యాయి.



## విండీస్‌కు ఎంపికపై ఆనందంతో ఏడ్చేసిన జైస్వాల్‌తండ్రి

**జైపూర్:** ఐపిఎల్‌లో పరుగులు ర్యాలీతీసిన యువస ంచలనం యశస్విజైస్వాల్‌కు టీమిండియా పిలిచి వెస్టిండీస్‌కు ఎంపికచేయడంతో ఆతని తండ్రి పట్టలేనంత సంతోషంతో ఉన్నాడు .యశస్వి ఎంపికైన సంగతి తెలియగానే ఆతడి తండ్రి భూపేంద్ర జైస్వాల్ ఆనందంతో ఏడ్చేశాడట. ఆ సమాచారం స్వయంగా జైస్వాల్ చెప్పాడు. టీమిండియాకు ఎంపికకావడంపట్ల యువ బ్యాటర్ సంతోషించాడు. వెస్టిండీస్ పర్యటనలో నా సత్తామేరకు చూపిస్తానని, తొలిసారి టీమిండియాకు ఎంపికకావడం, ఆడుతుండటంపట్ల కొంత కంగారుగా ఉందని, క్రీజులోకి వెళ్లేవరకే వెళ్లినవెంటనే నా తరహా గేమ్ ఆడతానని యశస్వి చెప్పాడు. టెస్టుజట్టులోకి చోటు దక్కిందని తెలిసి ఒక్కసారిగా నాన్న ఏడ్చేశాడని ఆనందంతో ఆయనకు కన్నీళ్లు అసలు ఆగలేదని, ఇంకా మా అమ్మను కలవలేదని, వాళ్లిద్దరినీ కూడా కలుస్తానని అన్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున పరుగులుచేసిన యశస్వి జైస్వాల్ 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. ఒకసెంచరీ, ఐదు అర్ధశతకాలున్నాయి. 13 బంతుల్లోనే అర్ధసెంచరీ చేసాడు. మధ్యప్రదేశ్‌తోజరిగిన ఇరానీకప్‌లో రెస్టాఫ్ ఇండియా తరపున ఆడిన యశస్వి రెండు ఇన్నింగ్స్‌లోనూ రాణించాడు. ఈ సామర్థ్యంతోనే ఇంగ్లండ్ వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కోసం స్టాండ్‌బైగా ఎంపికయ్యాడు. ఈసారి మరో అడుగు ముందుకేసి టెస్టుజట్టులో చోటుసాధించాడు.

## మ్యాచ్‌గెలిచినా గ్రౌండ్‌లో మళ్లీ ఫుట్‌బాలర్ల గొడవ



**బెంగళూరు:** ఫుట్‌బాల్‌కప్‌పోటీల్లో భారత్ ఫుట్‌బాలర్లు నేపాల్ టీమ్‌సభ్యులతో గొడవపడ్డారు. అంతకుముందు పాకిస్థాన్ జట్టుతో గొడవపడిన భారత ఫుట్‌బాలర్లకు ఈసారి నేపాల్ జట్టుతో ఘర్షణ ఎదురయింది. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలోజరిగిన ఈమ్యాచ్‌లో నేపాల్ భారత్ జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 64వ నిమిషంలో గొడవజరిగింద.ఇ భారత ప్లేయర్ రాహుల్ భేకె నేపాల్ ఆటగాడు బిమల్‌ఘర్తీ ఇద్దరూ హేడర్‌కోసం ప్రయత్నించారు. ఈక్రమంలోభేకే కిందపడిపోయాడు. దీనితో కోపం వచ్చిన భేకే ఘర్తీవైపు దూసుకెళ్లాడు. దీనితో రెండుజట్ల ప్లేయర్లు గొడవకు దిగారు. అంతకుముదు కొన్ని క్షణాలముందే మహేష్‌సింగ్ అందించిన బంతిని టీమిండియా కెప్టెన్ సునీల్‌ఛెత్రీ అద్భుతమైన సాట్‌తో గోల్‌గా మలిచాడు. దీనితో భారత్‌కు 1:0 ఆధిక్యం వచ్చింది. అనంతరం 70వ నిమిషంలో ఛెత్రీ అందించిన ఆసిస్ట్‌ను అందుకున్న మహేష్ సూపర్‌గోల్‌తో భారత్ 2-0కు ఆధిక్యం వచ్చింది. భారత జట్టు సెమీఫైనల్‌లో తమస్థానం పదిలంచేసుకుంది. అంతకుముందు పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లోభారత మేనేజర్ ఇగోర్ స్టిమాక్‌వల్ల గొడవజరిగింది. త్రోఇన్ తీసుకుంటున్న పాక్‌ప్లేయర్‌ను అడ్డుకున్న స్టిమాక్ ఆతని చేతుల్లోనుంచి బంతిని కిందపడేసాడు. దీనితో భారత్‌పాక్ రెండుజట్ల ఆటగాళ్లు మైదానంలోనే కొట్టుకున్నారు. స్టిమాక్‌కు రెడ్‌కార్డుఇచ్చి మైదానంనుంచి బయటకు పంపేసారు.

## ఐటి రిటర్న్‌లతో మరిన్ని ప్రయోజనాలు

**న్యూఢిల్లీ, జూన్ 25:** ఆర్థిక సంవత్సరం ముగియడంతో ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో పన్ను పరిధిలోకి వచ్చేంత ఆదాయం కలిగి ఉన్న వారు మాత్రమే




రిటర్న్లు ఫైల్ చేస్తుంటారు. అయితే మీ ఆదాయం పన్ను పరిధిలోకి రానప్పటికీ ఐటిఆర్ ఫైల్‌చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఐటిఆర్ ఫైల్ చేయడం మీ ఆదాయం, ఆర్థిక చరిత్రకు కీలకమైన రుజువుగా ఉపయోగపడుతుంది. జీవితంలో వివిధ అంశా ల్లో కీలక పాత్ర పోషిస్తుంది. మీరు ఎప్పుడై నా రుణం కోసం ఫైనాన్స్ సంస్థలను లేదా బ్యాంకుల వద్దకు వెళ్లినప్పుడు వారు తరచుగా ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్లు డాక్యు మెంట్లను అడుగుతుంటారు. ఇవి ఫైనాన్స్ హిస్టరీకి రుజువుగా నిలుస్తూ సరసమైన వడ్డీ రేట్లను లోన్స్ పొందేందుకు దోహదపడుతుంది. హోమ్ లోన్, కార్ లోన్, పర్సనల్ లోన్ వంటి వాటి కోసం ప్రయత్నిస్తున్నప్పుడు ముందుగా రుణ సంస్థలు అడిగేది గత మూడు సంవత్సరాలుగా దాఖలు చేసిన పన్ను రిటర్న్లు గురించే. ఇది మీ మీ ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి అనుమ తిస్తుంది. రుణాన్ని తిరిగి చెల్లించే మీ సామర్థ్యా న్ని నిర్ణయిస్తుంది. అలాగే మీరు వ్యాపా ర నష్టాలు లేదా పెట్టుబడుల మూలధన నష్టాలు వంటి నష్టాలను ఎదుర్కొన్నప్పుడు ఐటిఆర్ ఫైల్ చేయడం చాలా ముఖ్యం. నష్టాలు చెల్లించాల్సి న పన్ను బాధ్యతను తగ్గిస్తాయి. అలాగే వాటిని భవిష్యత్తు సంవత్సరాలకు క్యారీ ఫార్వర్డ్ చేసు కునేందుకు దోహదపడ తాయి. ఈ ప్రయోజనాన్ని పొందేందుకు ఐటిఆర్‌ను ఫైల్ చేయడం, ఈ నష్టాలను నిర్దేశిత గడువు లోపు నివేదించడం అవసరం. టిడిఎస్ రిఫండ్స్ పొందడానికి కూడా ఐటిఆర్ ఫైల్ చేయడం తప్పనిసరి. మీరు పన్ను చెల్లించా ల్సి న పరిధిలోకి రానప్పటికీ, మూలం వద్ద పన్ను మినహాయింపులను ఎదుర్కోవచ్చు. వాటి రీఫండ్ లను క్లెయిమ్ చేయాలన్నా టాక్స్ రిటర్న్లు తప్ప నిసరి. ఐటిఆర్ ఫైల్ చేయడంలో నిర్లక్ష్యం చేసే అది మీ విదేశాలకు వెళ్ల ప్రణాళికలకు ఆటంకం కలిగిస్తుంది. ఇది వీసా ఆమోదం పొందే అవకాశాన్ని పెంచుతుంది. విదేశీ పెట్టుబడులు, అక్కడి బ్యాంకుల్లో ఖాతాలు లేదా ఆస్తులు ఉన్నట్లయితే అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీల వివరాలతో రిటర్న్లు ఫైల్ చేయాలి. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్న్‌ను జులై 31, 2023లోపు దాఖలు చేయాలి. లేకుండా లేటు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

## యేడాదిలోపే మేడిన్ ఇండియా ఇ-చిప్


**న్యూఢిల్లీ, జూన్ 25:** భారత్‌లో తయారైన మేడ్ ఇన్ ఇండియా తొలి ఇ-చిప్‌లు 2024 డిసెంబరు నాటికి మార్కెట్లోకి వస్తాయని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ ప్రకటించారు. యేడాదిలోపు నాలుగు నుంచి ఐదు వరకు సెమీకండక్టర్ ప్లాంట్‌లు దేశంలో ఏర్పాటు కావొచ్చని చెప్పారు. అమెరికాకు చెందిన కంప్యూటర్ మెమెరీ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ టెక్నాలజీస్ 2.75 బిలియన్ డాలర్ల వ్యయంతో గుజరాత్‌లో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు చేసిన ప్రకటనను మంత్రి గుర్తు చేశారు. ఈ ప్లాంట్‌కు అనుసంధానంగా 200 చిన్న యూనిట్లు కూడా ఏర్పాటు అవుతాయని మంత్రి చెప్పారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, భారత ప్రధాని మోడీ సంయుక్త ప్రకటన అనంతరం అశ్వని వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మైక్రాన్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి పన్ను నిబంధనలు, ఫ్యాక్టరీ డిజైన్, భూ కేటాయింపులపై ఒప్పందం కూడా పూర్తయినట్లు తెలిపారు.




మైక్రాన్ టెక్నాలజీస్ నుంచి మొదటి చిప్ ఆరు త్రైమాసికాల తర్వాత మార్కెట్లోకి వస్తుందన్నారు. మైక్రాన్ ఏర్పాటు చేసే 2.75 బిలియన్ డాలర్ల ప్రాజెక్టుకు సంబంధించి సంస్థ సొంతంగా రూ.825 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుండగా, మిగిలిన మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చనుండడం విశేషం. ఈ ప్లాంట్‌తో మొత్తం 20వేల ఉద్యోగాలు రానున్నాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం విలువ బిలియన్ డాలర్ల మేర ఉంటుందని అశ్వని వైష్ణవ్ తెలిపారు. సెమీకండక్టర్ పథకాన్ని సవరించామని, గతంలో దరఖాస్తు చేసిన సంస్థలను మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరినట్లు మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు.

## క్రెడిట్ కార్డు విదేశీ చెల్లింపులపై 20% పన్ను

**న్యూఢిల్లీ, జూన్ 25:** క్రెడిట్ కార్డుల ద్వారా విదేశీ పేమెంట్స్ చేస్తున్న వినియోగదారులపై ఇటీవల బడ్జెట్‌లో ప్రభుత్వం బాంబ్ పేల్చిన విషయం విదితమే. వీటి ద్వారా చేసే విదేశీ ఖర్చులపై భారీ మొత్తంలో పన్ను విధించడానికి ఆదాయపు పన్ను శాఖ సిద్ధమైంది. కొత్త నిబంధనలు కూడా ప్రవేశపెట్టే అవకాశమూ ఉంది. ఇందుకోసంరిజర్వ్ బ్యాంకు, ఇతర వాటాదారులతో ఐటి విభాగం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కార్డు జారీచేసే సంస్థ వద్ద క్రెడిట్ కార్డు వినియోగదారులు నిర్ణీత వ్యవధిలోగా డిక్లరేషన్‌ను ఫైల్ చేయాల్సి న విధంగా ఆదాయపు పన్ను శాఖ కొత్త నిబంధనను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. టిసిఎస్ విధింపు కోసం విదేశీ కరెన్సీలో చేసే ఖర్చులను కార్డు హోల్డర్ ఈ డిక్లరేషన్‌లో వెల్లడించాల్సి ఉంటుంది. ఇందుకోసం ఓ ప్రత్యేక మెకానిజంను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర బ్యాంకుతో ఆదాయపు పన్ను శాఖ సమాలోచనలు చేస్తోంది. విద్య, వైద్యంపై చేసే ఖర్చులపై 5శాతం, ఇతరత్రా వాటిపై 20శాతం వరకు టిసిఎస్ విధించేలా కొత్త నిబంధనలు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. కొత్త టిసిఎస్ నిబంధనలు జులై 1, 2023 నుంచి అమల్లోకి రానున్నాయి. కాగా కార్డు జారీచేసే బ్యాంకుకు వినియోగదారులు డిక్లరేషన్ దాఖలు చేయడానికి కొంత అదనపు సమయం ఇవ్వాలన్న విషయంపైనా ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఇందుకోసం టిసిఎస్‌పై ఐటి శాఖ వివరణాత్మక ఎఫ్ఎక్యూలను కూడా జారీచేసే అవకాశం ఉంది. యూనియన్ బడ్జెట్ 2023-24లో, విదేశీ టూర్ ప్యాకేజీలు, సరళీకృత రెమిటెన్స్ స్కీమ్ కింద పంపే నిధులపై టిసిఎస్ రేట్లు 5శాతం నుంచి 20శాతానికి పెంచారు. అంటే కొత్త నిబంధనల ప్రకారం, 7 లక్షలకు మించిన క్రెడిట్ కార్డులపై చేసే విదేశీ ఖర్చుల మీద 20 శాతం టిసిఎస్ విధించబడుతుంది.




## పాదరక్షలకు బిఐఎస్ ప్రమాణాలు తప్పనిసరి

**చైనా, జూన్ 25:** చైనా తదితర దేశాల నుంచి నాణ్యత లేని పాదరక్షల దిగుమతులను అడ్డుకునేందుకు కేంద్రం కీలక నిర్ణ యం తీసుకుంది. జులై 1 నుంచి పాదరక్షలు, దాని ఉత్పత్తులకు తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలని కేంద్రం తయారీ దారులను ఆదేశించింది. 24 పాదరక్షలు, సంబంధిత ఉత్పత్తులకు ఈ నిబంధనలు వర్తించ నున్నాయి. స్మూక్ష, చిన్న తరహా తయారీదారులకు మాత్రం గడువు ఇచ్చారు. చిన్న తరహా తయారీదారులకు జనవరి 1, 2024 వరకు గడువు ఇవ్వగా, సూక్ష్మ పరిశ్రమకు జులై 1, 2024 నుంచి తప్పనిసరి నాణ్యతా ప్రమాణాలు వర్తిస్తాయని బిఐఎస్ డైరెక్టర్ జన˜రల్ ప్రమోద్ కుమార్ తివారీ అన్నారు. 24 పాదరక్షలు, సంబంధిత ఉత్పత్తులను 2020లో క్యూసిఒ (క్వాలిటీ ఆఫ్ కంట్రోల్ ఆర్డర్) కిందకు తీసుకొచ్చారు. కానీ ఈ గడువు వాయిదా పడుతూ వచ్చింది. పాదరక్షల తయారీలో తోలు, పివిసి, రబ్బరు వంటి ముడిపదార్థాలు ఏ రకమైనవి ఉపయోగించాలో బిఐఎస్ ప్రమాణాలు నిర్దేశిస్తా యి. ఈ ప్రమాణాలకు అనుగుణంగా పాదరక్షలను తయారు చేయాల్సి ఉంటుంది. నాణ్యతా ప్రమాణాలు వర్తించే 24 పాదరక్షల ఉత్పత్తులతో రబ్బరు గమ్ బూట్లు, పివిసి చెప్పులు, రబ్బరు హవాయి చెప్పల్స్, స్లిప్పర్స్, మున్సిపల్ స్కావెంజింగ్ పనికోసం ఉపయోగించే పాదరక్షలు, స్పోర్ట్స్ ఫుట్‌వేర్, హీల్స్ వంటివి ఉన్నాయి.

## వాణిజ్యం

## ఈ వారం మార్కెట్లోకి రెండు ఐపిఓలు..

**ముంబై, జూన్ 25:** ఈ వారం కూడా మరిన్ని ఐపిఒలు మార్కెట్లోకి అడుగుపెట్టనున్నాయి. రెండు ప్రధాన కంపెనీలు బోర్డు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌తో ముందుకు వస్తున్నాయి. ఇవి ఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో లిస్టింగ్ కానున్నాయి. ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ 26 జూన్ 2023న అంటే సోమవారం ప్రారంభం కానుంది. అలాగే 29 జూన్ 2023న ముగుస్తుంది. డ్రోన్ మేకింగ్ కంపెనీ ఐపిఒకు తన షేర్ ధర ప్రైస్ బ్యాండ్‌ను రూ.638-672గా నిర్ణయించింది. డ్రోన్ మేరక్ కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.255 కోట్లు సమీకరించింది. గ్రే మార్కెట్లో మంచి స్పందన కారణంగా ఇది పబ్లిక్ ఇష్యూ ధర కంటే దాదాపు 75శాతం అధిక రేటుకు లిస్ట్ అవ్వొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాట్మెంట్‌లో షేర్లు పొందే రిటైల్ ఇన్వెస్టర్లు మంచి లాభాలను పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక సైయంట్ డిఎల్ఎం లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ విషయానికి వస్తే మంగళవారం అంటే 27 జూన్ 2023న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడే ఐపిఒ జూన్ 30, 2023న ముగియనుంది. ఈ కంపెనీ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. ఆటో, ఏవియేషన్, ఇండస్ట్రియల్, డిఫెన్స్ వంటి రంగాలకు తన ఉత్పత్తులను విక్రయిస్తోంది. 30యేళ్లకుపైగా వ్యాపరాంలో ఉన్న కంపెనీ తన షేర్ ధర ప్రైస్ బ్యాండ్‌ను రూ.250-265గా నిర్ణయించింది. గ్రేమార్కెట్లో ఇప్పటికే మంచి స్పందన ఉన్నందున లిస్టింగ్ సమయంలో దాదాపు 40శాతం అధిక ధరకు లిస్టింగ్ అవ్వొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్, సైయంట్ డిఎల్ఎం ఐపిఒలకు రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో ఐడియాఫోర్జ్ గ్రే మార్కెట్ ప్రీమియం రూ.500గా కొనసాగుతోంది. ఇదే సమయంలో సైయంట్ డిఎల్ఎం షేర్ గ్రే మార్కెట్ ప్రీమియం రూ.110గా ఉంది.




## వారెన్ బఫెట్ బిలియన్ డాలర్ల విరాళం

**వాషింగ్టన్, జూన్ 25:** అమెరికా ఫేమస్ ఇన్వెస్టర్, బిలియనీర్ వారెన్ బఫెట్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తాజాగా మరోసారి 4.64 బిలియన్ డాలర్ల విలువైన బెర్క్‌షైర్ హాత్వే స్టాక్‌ను ఐదు స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా అందించారు. 2006 నుంచి ఇప్పటి వరకు సామాజిక కార్యక్రమాల కోసం తన సంపదలో మొత్తం 51 బిలియన్ డాలర్లను విరాళంగా అందించారు. 92యేళ్ల వయసులో వారెన్ బఫెట్ అతిపెద్ద వార్షిక విరాళాన్ని అందించారు. వీటిలో బెర్క్‌షైర్‌కి చెందిన క్లాస్ బి షేర్లలో దాదాపు 13.7 మిలియన్లను కలిగి ఉంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు చెందిన బఫెట్ బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు 10.45 మిలియన్ షేర్లను విరాళంగా ఇస్తున్నారు. ఈ ఫౌండేషన్ ఇప్పటి వరకు మొత్తంగా 39 బిలియన్ డాలర్లు విలువైన బెర్క్‌షైర్ స్టాక్‌ను పొందింది. అలాగే దివంగత భార్య పేరు మీద ఉన్న సుసాన్ థాంప్సన్ బఫెట్ ఫౌండేషన్‌కు 1.05 మిలియన్ షేర్లను, పిల్లలుహోవార్డ్, సుసాన్ పేర్లపై ఉన్న స్వచ్ఛంద సంస్థలకు 2.2 మిలియన్ షేర్ల చొప్పున విరాళంగా ఇచ్చారు. ప్రస్తుతం 90యేళ్లు పైబడిన బఫెట్ తన వయస్సు పెరుగుతున్నా కొద్దీ తాను జీవితకాలంలో సంపాదించిన సంపదను ఛారిటీకి అందిస్తున్నారు. ఆయన సంపద మొత్తాన్ని 1965 నుంచి నిర్వహిస్తున్న బర్క్ షైర్ నుంచే ఆర్జించారు. ఇది ప్రధానంగా స్టాక్‌మార్కెట్లలోని కంపెనీల్లో వాటాలను కొంటూ పెట్టుబడి పెడుతుంటుంది. ప్రఖ్యాత ఇన్వెస్టర్లు వారెన్ బఫెట్‌తో పాటు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ కూడా గివింగ్ ప్లెడ్జ్‌కు మార్గదర్శకత్వం వహించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14